ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 12 వెల: 6.50



2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్ 2లో



## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ
### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**చండీఘర్, అక్టోబరు 17:** హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనచేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో >>2



## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!
### సిఫార్సు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పద >>2

# భారీ పరిశ్రమల హబ్ ఎపి



గురువారం హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులతో సిఎం చంద్రబాబు

### పెట్టుబడులతో రావాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం
### దేశంలోనే అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం
### హర్యానా సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్వర్గధామం అని,భవిష్యత్తు భారీపరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందని, ఇండస్ట్రీస్‌పెట్టడానికి ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తోందన్నారు.పెట్టుబడులకు ముందుకు రావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపును ఇచ్చారు. హరియాణా సిఎం నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ ఆయన స్వాగతించారు. ఎపి ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతొందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్ వర్కును పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు.దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధికి ఎపి ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది.దేశంలో, ఎపిలో .పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి, వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిదన్నారు. ఎపిలో నూతన పెట్టుబడులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.

తాము పాలసీ ప్రకటించిన వెంటనే కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాణిజ్య ఉత్పత్తిలోకి వచ్చే తేదీని ప్రకటించిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నామన్నారు.దీనివల్ల పారిశ్రామికవేత్తలకు జాప్యం లేకుండా ప్రోత్సాహకాలు అందుతాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలకంగా >>2



## ముందుకు వచ్చి ముంచెత్తిన సముద్రం
### 15 అడుగుల మేర ఎగసిపడిన రాకాసి అలలు
### రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు
### తీరప్రాంత ఇళ్లలో చేరిన సముద్రపునీరు

**న్యూస్‌నెట్‌వర్క్ / అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూడు రోజుల పాటు తీవ్రప్రభావం చూపి ఎట్టకేలకు గురువారం తీరందాటింది. చెన్నయ్ - నెల్లూరు మధ్య తడ సమీపంలో సుమారు 22 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తుఫాను తీరం దాటింది. దీని ప్రభావం వల్ల రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వాన తీర ప్రాంతాలను ముంచెత్తింది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. నెల్లూరు నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు ఉన్న తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో సుమారు కిలోమీటరు దూరం వరకు సముద్రం ముందుకు వచ్చింది. దీనితో సునామీ వచ్చిందన్న రీతిలో ప్రజలు భయాం >>2

# తీరం దాటిన తుఫాను
### రాయలసీమ, దక్షిణ కోస్తాలో ఇంకా భారీ వర్షాలకు అవకాశం
### జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయమే సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుత వర్షం పరిస్థితిని సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల కలెక్టర్లు. అధికారులు వివరించారు. ఉమ్మడి నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లా అధికారులు తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగులు పరిసితిపై అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, వీటి నిర్వహణ చర్యలను సిఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు వివరించారు.ఈ రోజు కుడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరికలతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు సూచనలు జారీ చేసారు.బంగాళా ఖాతంలో ఎర్పడిన తుఫాను ఈ రోజు నెల్లూరు జిల్లాలోని తడ వద్ద 22 కిలో మీటర్ల వేగంతో తీరం దాటింది. ఇది అల్పపీడనంగా మారి బలహీనపడుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.ఈ అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కృష్ణ పట్టణం, మచిలీపట్టణం ఓడరేవుల్లో ఒకటో నెంబరు హెచ్చరికలు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారీ వర్షాల ప్రభావం ఉన్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలన్నారు. భారీ వర్షాల వలన ఇబ్బందులు పడే బాధితులకు అన్ని సహాయక చర్యలు అందించాలన్నారు. రేషన్, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,పాలపోడి ఇతరత్రా అందించాలన్నారు. విద్యుత్తు సరఫరా విషయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో పక్క వాయిగుండం ఈ రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు తీరం దాటిందని విపత్తుల నిర్వహణ శాఖ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.చెన్నయికి దగ్గరగా పుదుచ్చేరి -నెల్లూరు మధ్య తీరం దాటిందన్నారు.ఇది క్రమంగా బలహీనపడునున్నదన్నారు. రాబోయే 12గంటల్లో రాయలసీమ,దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు పడతాయని వివరించారు.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు 2లో



## హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ హతం!
### ధ్రువీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతం చేసామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సిన్వర్ తమకు మోస్ట్‌వాంటెడ్ శత్రువు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీవెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో >>2

## 7 జాతీయ రహదారుల పనులకు కేంద్రం అనుమతి
### ముద్దనూరు-బి.కొత్తపల్లి, పెందుర్తి-ఎస్.కోట, కొండమోడు- పేరేచర్ల, సంగమేశ్వర - నల్లకాలువ, వెలిగొండ-నంద్యాల, వేంపల్లి-చాగలమర్రి, ముద్దనూరు - హిందూపురం సెక్షన్‌లో విస్తరణ పనులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక జాతీయరహదారుల ఏర్పాటుకు కేంద్రం అనుమతి తెలిపింది. భారతమాల పరియోజన మొదటి దశ కింద రాష్ట్రానికి మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి కేంద్ర రహదారులు రవాణాశాఖ అనుమతినిచ్చింది, ఎన్‌హెచ్ 716 జిలో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ.1019.97 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 516 బిలో పెందుర్తి నుంచి ఎస్.కోట మార్గంలో ఉన్న 40.5 కిలోమీటర్ల రోడ్డును రూ.956.21 కోట్లతో 2,4 వరుసలుగా విస్తరిస్తారు. ఈ ఏడు ప్రాజెక్టుల్లో తొలి రెండు ప్రాజెక్టులకు ఇదివరకే టెండర్లు పిలవగా ఇద్దరు ఎల్-1గా నిలిచారు. దాంతో ఆ రెండు సంస్థలు కోట్ చేసిన మొత్తానికే తాజా ధరలను నిర్ణయించి అంచనాలను సవరించారు. కొండమోడు పేరేచెర్ల రహదారివిస్తరణలో భాగంగా దానికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టులు గత ఏడాది మంజూరైనప్పటికీ వాటి టెండరింగ్ ప్రక్రియను ఇదివరకు స్తంభింపజేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకకాలంలో అన్నింటినీ ప్రారంభించడానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. మొత్తం 384 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారుల నిర్మాణానికి తొలుత రూ.6646 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం ఆ వ్యయాన్ని రూ. 6280 కోట్లకు తగ్గించింది.

ఈ ప్రాజెక్టుల్లో కొండమోడు - పేరేచర్ల సెక్షన్ విస్తరణ కూడా ఉంది. జాతీయ రహదారి నం.167 ఏజీలో 49.917 కిలోమీటర్ల మార్గాన్ని రూ.881.61కోట్లతో నాలుగు వరుసలుగా >>2





గురువారం న్యూఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ అభిదమ్మ దివసన్‌లో బుద్ధవిగ్రహంవద్ద ప్రమాణం చేస్తున్న ప్రధాని మోడీ

# యాహ్యాసిన్వర్ హతం!

>> మరింత ఎక్కువ మంది ఉన్నారని చెప్పలేమన్నారు. అయితే హమాస్‌నుంచి కూడా ఇజ్రాయెల్‌ప్రకటనపై తక్షణ స్పందన ఏదీ రాలేదు. పాలస్తీనా వాసులుకూడా హమాస్‌నుంచి వార్త వచ్చేంతవరకూ ఈ ఇజ్రాయెల్ పుకార్లను నమ్మలేమని చెపుతోంది. దక్షిణ గాజాస్ట్రిప్‌లోని రఫా నగరంలో జరిగిన క్షేత్రస్థాయి దాడుల్లో యాహ్యాసిన్వర్ హతమయ్యాడని ఇజ్రాయెల్ చెపుతోంది. ఇందుకు సంబంధించి డిఎన్‌ఎ పరీక్షలుకూడా చేసామని, సిన్వర్ డిఎన్‌ఎను ఆతడు ఇజ్రాయెల్ జైలులో ఉన్నపుడే సేకరించినట్లు నెతన్యాహు సర్కారుప్రకటించింది. ఇజ్రాయెల్ వాంటెడ్ జాబితాలో మొట్టమొదటి శత్రువుపేరుగా యాహ్యాసిన్వర్‌పేరు ఉంది. ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గ్యాలంట్ సోషల్‌మీడియాలో కూడా ఇందుకు సంబంధించి ఆసక్తికర కోట్‌చేసారు. మీరు మీ శత్రువుల వేటలో ఉంటారు. మీ శత్రువులు మీరు విసిరిన కత్తితో మీముందు పడి ఉంటారు అని పోస్టుచేసారు. శత్రువులు ఎంతోకాలం నక్కి ఉండలేరని, వారిని నిర్మూలించేందుకు నీవు తప్పక కృషిచేస్తావు అని కొటేషన్‌లో ఉంది. ఈపోస్టుతోపాటు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా, హమాస్ మిలిటరీ చీఫ్ మహెమద్ డెయిఫ్‌లతోపాటు ఒక ఖాళీ చిత్రాన్ని పోస్టుచేసారు. ఈ ముగ్గురినీ కూడా ఎరుపురంగు వలయంతో రక్షణమంత్రి పోస్టుచేసారు. ఈ ఆపరేషన్ జరిగినప్రాంతంలో ఇజ్రాయిల్ బందీలకు సంబంధించిన ఆనవాళ్లులేవు. కాగా ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటివరకూ 40వేలకుపైగా పాలస్తీని యన్లుమరణించారు. అక్టోబరు ఏడునాటి దాడుల సూత్రధారి యాహ్యా సిన్వర్ అని తేలింది. దాడికి రెండేళ్లముందునుంచే ప్లాన్‌చేస్తున్నట్లు తేలింది. ఇజ్రాయెల్ హిట్ లిస్ట్‌లో సిన్వర్‌పేరు మొదటిదిగా వెల్లడించింది. ఇస్మాయిల్ హనియే హత్యా నంతరం ఆ స్థానంలోకి వచ్చిన సిన్వార్ నెలరోజు లకే హతమయినట్లు తెలుస్తోంది. గాజాలోని భూగర్భ సొరంగాల్లోనే తనభార్య పిల్లలతో ఎక్కువ ఉంటాడు. ఆతడికోసం బాడీగార్డులు ఉంటారు. ఇజ్రాయెల్ జైలులో సుమారు 22 ఏళ్లు గడిపిన సిన్వర్ 2011లో ఇజ్రాయెల్ సైనికులను కిడ్నాప్‌చేసిన సమయంలో హమాస్ ఇజ్రాయెల్ మార్పిడి ఒప్పందంలో గాజాలోకి వెళ్లాడు. గాజా యుద్ధం తీవ్రతరం కావడంతో సిన్వార్ ఎలక్ట్రానిక్ పరికరాలు వాడటంమానేసాడు. కేవలం కొరియర్లద్వారానే సమాచారం తీసుకుంటున్నాడు. ఒకదశలో స్థావరాలు మార్చేందుకు బుర్ఖాలు ధరించి ఆడవేషధారణలో కూడా వస్తున్నట్లు ఇజ్రాయెల్ గుర్తించింది.

## 2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినికి చెందిన నిఖిత పోర్వాల్ ఈ యేడాది ఫెమినా మిస్ ఇండియా కిరీటాన్ని దక్కించుకు న్నారు. ముంబయిలోని ఫేమస్ స్టూడియోస్‌లో జరిగిన ఈవెంట్‌లో నిఖిత విజయం సాధిం చారు. గతేడాది మిస్ ఇండియాగా నిలిచిన నందినిగుప్తా విజేత నిఖిత పోర్వాల్‌కు కిరీటాన్ని అలంకరించారు. నిఖిత మిస్ వరల్డ్ పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఇక తాజాగా జరిగిన ఈవెంట్‌లో రేఖా పాండే, ఆయుశీ దోలకియా మొదటి, రెండవ రన్నరప్ లుగా నిలిచారు. ఈ 60వ ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో 29 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన అందాలభామలు పోటీ పడ్డారు. తుదిపోరులో అదరగొట్టిన నిఖిత కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. విజేతగా నిలిచిన నిఖిత పోర్వాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ ఆనందం మాటల్లో చెప్పలేను. నా తల్లిదండ్రుల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉంది. నా ప్రయాణం ఇప్పుడే మొదలైంది. నేను సాధించాల్సింది ఇంకా చాలా ఉంది అని ఆమె హర్షం వ్యక్తం చేశారు.

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

>> మారుతుంది అని అభిప్రాయపడ్డారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకాకం టాపప్ మెకా నిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది. పెట్టుబడులు పెట్టేందుకు నేను పారిశ్రామిక వేత్తలకు రెడ్ కార్పెట్ స్వాగతం పలుకుతున్నా.

ఎపిలో వ్యాపార అనుకూల ప్రభుత్వం, ప్రతిభా వంతులైన యువత, ఉత్తమ మౌలిక సదుపాయాలు పెట్టుబడులకు అనుకూలం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మా ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలతో చర్చించి కొత్త పాలసీలు తెచ్చింది. కొత్త పాలసీలు వేగవంతమైన వ్యాపార నిర్వహణకు దోహదంచేస్తాయి. రాష్ట్రంలో మీ వ్యాపారానికి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని నేను వ్యక్తిగతంగా మీకు హామీ ఇస్తున్నాను. భారత దేశంలో పెట్టుబడులు పెట్టడానికి ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ లేదు.

అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడి పెట్టడానికి కూడా ఇంతకంటే మంచి సమయం ఎప్పుడూ రాదు . రాష్ట్రంలో పెట్టుబడులతో మీ వ్యాపారం పెరుగు తుంది. రాష్ట్ర సామర్థ్యం పెరుగుతుంది. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర మంత్రులు అమిత్‌షా,జెపీ నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ తదితరులతో ఒకే వరుసలో కూర్చున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయంశాలపై సిఎం చంద్ర బాబుతో మాట్లాడినట్లు సమాచారం.ఆంధ్రప్రదేశ్‌లో మీ పెట్టుబడుల కోసం మేం ఎదురుచూస్తున్నా మంటూ ఇందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు 'ఎక్స్' వేదికగాను వివరించారు. హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి వచ్చిన చంద్రబాబుకు చండీగఢ్ ఎయిర్‌పోర్టులోనే ప్రభుత్వం పక్షాన ఘన స్వాగతం లభించింది.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** డిఒపిటి ఆదేశాల మేరకు నలుగురు ఐఎఎస్ అధికారులు ఎపిలో రిపోర్టు చేశారు. సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్‌ను ఆమ్రపాలి, రోనాల్డ్ రోస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ కలిశారు. బుధవారం సాయంత్రం తెలంగాణ నుంచి ఈ నలుగురు అధికారులూ రిలీవ్ అయ్యారు. ఇప్పుడు డిఒపిటి ఆదేశాలపై జోక్యం చేసుకునేం దుకు తెలంగాణ హైకోర్టు నిరాకరించడంతో వీరు ఎపికి వచ్చి రిపోర్టు చేశారు.

వీరు ఎపిలో పోస్టింగ్‌ను తప్పించుకోవడానికి క్యాట్, న్యాయస్థానాలను ఆశ్రయించినా ప్రయోజనం లేకపోవడంతో ఇక్కడ సర్వీసుల్లో చేరారు.

# రాష్ట్రాల నడుమ వ్యాపార పరిధులు విస్తరించాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో రాష్ట్రాల నడుమ వ్యాపార పరధులు విస్తరించడం వలన అత్యంత సులభతరంగా అభ్యున్నతిని సాధించవచ్చునని ఏపీ సీఎం చంద్రబాబునాయుడు పునరుద్ఘాటించారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన చండీగడ్‌లో జరిగిన ఎన్డీఏ ముఖ్యమంత్రుల కౌన్సిల్ సమావేశంలో ఆయన కీలకంగా మాట్లాడారు. రాష్ట్రాలను పారిశ్రామికంగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళితే మంచి ప్రయోజనకర ఫలితాలు సాధించవచ్చునన్నారు.తమ రాష్ట్రం జౌత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎర్ర తీవాచి పరిచి ఆహ్వానిస్తుందన్నారు. మాది పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం కొత్త పాలసీ ఫ్రేమ్ వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తిని కల్పించడం కోసం పారిశ్రామిక దిగ్గజాలతో తమ పాలసీ రూపొందించామని తెలిపారు. నూతన ఆలోచన విధానంతో ఇంటికో పారిశ్రామిక వేత్త ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచనన్నారు. పూర్తి పారదర్శకత్తో తమ పాలసీలు ఉంటాయన్నారు.

మహారాష్ట్ర,.గుజరాత్,మధ్యప్రదేశ్, గోవా,.ఒడిశా. మణిపూర్, ఛతీస్‌గఢ్ సీఎంలు, కేంద్రమంత్రులు జెపీ నడ్డా, అమిత్‌షా., రాజనాథ్‌సింగ్.ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో ప్రధాని కీలకోపన్యాసం చేసారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 879328
2nd Prize Rs.7000/- 60043
3rd Prize Rs.3500/-
02683 02885 07484 15739 36364
48692 64023 68443 76131 77637
4th Prize Rs.200/-
1208 4182 4854 5898 6512
6776 7004 8356 8706 9778
5th Prize Rs.100/-
0493 0631 2194 3393 4563
6449 7590 7728 8323 9042
6th Prize Rs.50/-
0139 1284 3332 4941 6213 8051
0171 1398 3430 4954 6327 8264
0229 1458 3556 5070 6587 8297
0253 1561 3765 5181 6620 8548
0261 1735 3879 5191 6690 8659
0309 1750 3950 5197 6693 8680
0445 1872 3987 5354 6722 8728
0455 2002 4071 5414 6745 8957
0471 2160 4131 5476 6839 9267
0627 2409 4260 5482 6931 9289
0756 2677 4472 5584 7031 9553
0870 2756 4697 5955 7237 9589
0964 3008 4728 5984 7255 9640
1025 3035 4736 6046 7351 9659
1033 3089 4845 6107 7490 9973
1090 3154 4864 6134 7805
1111 3329 4897 6147 8033

**SINGAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 509061
2nd Prize Rs.7000/- 37829
3rd Prize Rs.3500/-
29467 32732 35750 50505 52607
54376 67379 74528 84748 95709
4th Prize Rs.200/-
0737 2124 2449 2996 3309
4348 5305 7091 8082 8399
5th Prize Rs.100/-
1273 4058 4872 5282 5559
7127 7369 7647 8501 9236
6th Prize Rs.50/-
0133 2901 4882 6366 7645 8867
0250 3088 4951 6501 7751 8949
0356 3141 4964 6667 7762 9012
0507 3283 4969 6919 7764 9074
0649 3336 5145 6955 7980 9234
0738 3345 5319 6995 8042 9252
0775 3448 5377 7005 8064 9343
1163 3497 5509 7056 8086 9469
1530 3504 5549 7071 8111 9547
1714 3701 5575 7293 8162 9718
1852 4186 5840 7373 8167 9861
1874 4243 5988 7408 8241 9883
2053 4602 6020 7452 8283 9905
2110 4636 6022 7460 8306 9908
2248 4697 6066 7491 8466 9992
2501 4725 6076 7533 8599
2876 4726 6190 7640 8781

**KUIL SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 389242
2nd Prize Rs.7000/- 21343
3rd Prize Rs.3500/-
26395 27458 42656 47393 48863
56322 77935 81762 84877 89224
4th Prize Rs.200/-
0668 0973 1583 2806 3215
4483 6932 7837 8398 8848
5th Prize Rs.100/-
1398 1423 4120 5045 5966
6467 7599 8249 8251 9604
6th Prize Rs.50/-
0073 2117 3596 4961 6266 8244
0665 2127 3606 5021 6431 8270
0666 2176 3746 5069 6459 8326
0697 2252 3827 5106 6577 8641
0835 2278 3929 5150 6610 8751
0992 2575 3940 5154 6717 8902
1195 2674 3983 5213 6806 8965
1439 2762 4026 5285 6842 9056
1497 2823 4109 5544 6939 9259
1568 2906 4178 5728 7153 9569
1598 2907 4350 5729 7261 9586
1715 3268 4383 5813 7373 9659
1716 3319 4389 5904 7509 9808
1833 3372 4416 6016 7605 9896
1905 3491 4612 6103 7638 9942
1959 3560 4891 6251 7753
1992 3585 4901 6265 7909

**ROSA SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 865376
2nd Prize Rs.7000/- 36299
3rd Prize Rs.3500/-
00379 09294 09684 24563 56744
66994 70091 76331 86398 93080
4th Prize Rs.200/-
0296 0442 0470 0856 1536
4182 5635 6735 7119 9220
5th Prize Rs.100/-
2496 3231 6271 6423 8021
8326 8332 8953 9269 9473
6th Prize Rs.50/-
0082 1375 2760 5154 6356 8041
0090 1494 2798 5183 6506 8080
0258 1666 2902 5257 6703 8094
0354 1692 3025 5286 6711 8372
0381 1738 3047 5379 7068 8433
0384 1933 3306 5457 7310 8740
0420 2048 3359 5517 7430 8773
0530 2074 3545 5524 7435 9157
0543 2222 3737 5648 7515 9225
0621 2309 4361 5712 7666 9292
0660 2502 4452 5781 7730 9428
0736 2539 4467 5860 7750 9494
0829 2558 4635 5899 7754 9716
0894 2614 4646 5976 7861 9936
0951 2641 4888 6128 7951 9974
0976 2671 5008 6234 7986
1328 2700 5088 6324 8038

**DEAR SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 447423
2nd Prize Rs.7000/- 94776
3rd Prize Rs.3500/-
10632 18305 28046 30125 33636
38389 47368 63215 78261 87234
4th Prize Rs.200/-
0041 0074 0531 1197 2024
2197 7326 7381 9109 9399
5th Prize Rs.100/-
0077 2149 2455 3622 4528
5424 7355 7953 8767 9644
6th Prize Rs.50/-
0474 2006 3856 5473 7106 8545
0520 2085 3861 5602 7270 8614
0621 2257 3879 5672 7271 8837
0717 2354 4248 5919 7313 8844
0876 2421 4288 6049 7382 8858
0929 2751 4418 6101 7480 8904
0998 2844 4587 6116 7527 9257
1248 2848 4617 6261 7624 9496
1433 2933 4623 6326 7741 9558
1501 3021 4733 6489 7783 9630
1563 3169 4804 6653 8232 9649
1580 3276 4838 6661 8391 9651
1772 3339 4877 6772 8439 9713
1824 3480 4928 6795 8496 9822
1845 3539 4990 6854 8519 9950
1859 3708 5279 7005 8528
1995 3718 5468 7066 8541

**THANGAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 639537
2nd Prize Rs.7000/- 91855
3rd Prize Rs.3500/-
02969 35313 47256 57563 61480
69468 79806 80502 87701 93438
4th Prize Rs.200/-
2104 2192 2832 3274 3817
5474 5911 6110 7353 7396
5th Prize Rs.100/-
1246 2068 2216 2934 3122
3260 5689 6589 6802 6899
6th Prize Rs.50/-
0032 1588 3521 4788 5996 8235
0206 1784 3717 4818 6071 8603
0303 1956 3893 4861 6116 8631
0323 1962 3923 4863 6133 8648
0344 1982 3932 4959 6204 8744
0348 2064 4038 5009 6351 9077
0411 2318 4049 5217 6490 9102
0579 2784 4133 5270 6557 9179
0890 2883 4243 5351 6849 9354
0917 2895 4276 5369 6975 9535
1019 2915 4285 5489 7114 9571
1066 3190 4467 5508 7115 9729
1106 3202 4476 5767 7188 9857
1394 3276 4637 5768 7299 9930
1411 3413 4660 5869 7371 9979
1436 3455 4742 5930 7932
1457 3463 4770 5960 8023

THE GOVERNMENT OF BODOLAND
Results of 17/10/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 126648
2nd Prize Rs.7000/- 83488
3rd Prize Rs.3500/-
08953 14367 19325 37576 43966
52383 78133 83915 94465 96433
4th Prize Rs.200/-
0772 1436 1611 2262 2802
5098 5158 6393 9597 9654
5th Prize Rs.100/-
1133 1634 1721 2367 4080
5275 5991 7703 8198 9565
6th Prize Rs.50/-
0109 1412 2729 4672 6958 8941
0231 1418 2876 4989 7083 8951
0307 1567 3089 5293 7242 8952
0390 1692 3092 5299 7496 9078
0500 1903 3125 5489 7724 9100
0533 1939 3227 5496 7759 9151
0605 1982 3509 5522 8005 9284
0622 2019 3628 5716 8023 9340
0720 2037 3738 5843 8329 9442
0783 2144 3951 5851 8356 9465
0961 2304 4038 5933 8446 9529
1031 2405 4106 6153 8599 9608
1066 2450 4107 6200 8617 9714
1138 2598 4204 6243 8637 9721
1202 2638 4403 6263 8652 9914
1287 2668 4655 6309 8729
1380 2692 4661 6550 8841

**NALLANERAM SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 375259
2nd Prize Rs.7000/- 62037
3rd Prize Rs.3500/-
05520 13630 14679 19072 22254
28137 49160 55576 62913 82858
4th Prize Rs.200/-
0140 0259 1879 2328 6176
6473 7646 8084 8435 9163
5th Prize Rs.100/-
0387 1171 1851 1988 2234
3163 3667 6985 8442 8633
6th Prize Rs.50/-
0009 1805 3660 5436 7290 8400
0266 2026 3709 5450 7291 8595
0269 2079 3801 5492 7308 8684
0347 2212 3842 5496 7405 8754
0533 2232 3873 5523 7420 8783
0630 2392 4091 5738 7440 8886
1033 2433 4146 5858 7461 8987
1143 2580 4186 6043 7547 9052
1268 2793 4455 6057 7645 9274
1286 2834 4502 6196 7647 9450
1292 2837 4612 6249 7681 9642
1305 3002 4711 6349 7726 9806
1375 3371 4840 6534 8051 9907
1391 3401 4890 6566 8178 9938
1564 3434 4994 6588 8182 9960
1706 3529 5195 7192 8330
1802 3534 5433 7211 8347

**KUMARAN SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 926305
2nd Prize Rs.7000/- 13913
3rd Prize Rs.3500/-
07862 09288 09949 12086 34916
50477 77220 81291 87812 99060
4th Prize Rs.200/-
1612 1978 2310 3077 3583
4934 6095 7404 7565 9823
5th Prize Rs.100/-
0119 0243 1425 2593 2854
4634 5081 5538 9785 9848
6th Prize Rs.50/-
0173 2158 3846 5142 6531 7995
0816 2206 3864 5188 6679 8019
0940 2214 4068 5259 6692 8073
1026 2416 4108 5362 6733 8187
1162 2430 4258 5388 6952 8688
1264 2498 4333 5393 6972 8725
1294 2953 4388 5397 6983 8945
1389 3039 4594 5711 7008 9038
1441 3065 4638 5751 7009 9040
1460 3233 4676 5852 7177 9043
1464 3249 4779 5946 7351 9054
1670 3398 4843 5987 7366 9382
1713 3420 4868 6091 7604 9400
1731 3510 4979 6203 7648 9587
1818 3577 5012 6216 7735 9948
1873 3596 5020 6237 7789
1980 3770 5075 6276 7991

**VISHNU SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 768422
2nd Prize Rs.7000/- 00514
3rd Prize Rs.3500/-
17216 33048 37647 41738 43403
47318 48384 80290 90118 99102
4th Prize Rs.200/-
0488 1001 2401 3458 3965
4412 5564 8674 8714 9083
5th Prize Rs.100/-
0754 0763 1223 1589 1790
3550 3831 8429 8787 9116
6th Prize Rs.50/-
0159 1503 3062 4714 6613 8557
0273 1653 3263 4746 6718 8733
0325 1743 3358 4773 6918 8740
0328 1815 3360 5105 6999 8772
0573 1974 3608 5303 7075 9023
0688 1990 3819 5456 7282 9163
0690 2029 3828 5570 7417 9246
0870 2116 3938 5742 7446 9350
0929 2183 4035 5772 7489 9389
0974 2247 4060 5779 7700 9414
0975 2370 4107 5812 7740 9434
1073 2469 4268 5954 8265 9763
1100 2634 4313 5995 8283 9951
1105 2683 4411 6265 8405 9988
1201 2685 4449 6350 8414 9992
1347 2736 4551 6458 8471
1478 2992 4632 6548 8551

**SWARNALAXMI SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 173243
2nd Prize Rs.7000/- 95534
3rd Prize Rs.3500/-
16999 27191 27749 38343 49326
51130 62335 73681 84815 95293
4th Prize Rs.200/-
0477 0551 2613 3811 5357
7137 8195 8592 8995 9276
5th Prize Rs.100/-
0904 3781 4961 5147 6624
6721 6907 7171 8374 9349
6th Prize Rs.50/-
0145 1824 3942 6297 7232 8368
0318 1893 4465 6352 7268 8388
0474 2029 4550 6449 7270 8425
0487 2053 4570 6519 7290 9013
0594 2113 4684 6582 7541 9027
0763 2578 4765 6597 7640 9145
0771 2593 5317 6629 7695 9236
0826 2625 5358 6645 7703 9328
0970 2682 5497 6656 7779 9336
1135 2792 5613 6659 7820 9508
1233 3006 5761 6700 7971 9510
1280 3051 5792 6719 8102 9545
1305 3335 5873 6722 8114 9612
1411 3461 5977 6891 8146 9775
1417 3470 6020 6926 8147 9796
1714 3474 6030 6971 8238
1764 3616 6274 7200 8311

**LION SERIES Dr No:16**
1st Prize Rs.100000/- 859321
2nd Prize Rs.7000/- 83785
3rd Prize Rs.3500/-
15122 15771 26396 37542 48600
48904 59745 61506 72241 72886
4th Prize Rs.200/-
2127 2463 3975 5484 6688
7484 7815 8339 8790 9001
5th Prize Rs.100/-
0830 1580 2059 3750 3775
3985 4664 6277 6285 6449
6th Prize Rs.50/-
0034 1881 3520 5107 7108 8400
0203 2103 3782 5123 7145 8405
0355 2193 3784 5379 7168 8679
0450 2325 3871 5477 7194 8873
0576 2397 3877 5597 7255 9071
0730 2441 3885 5707 7329 9156
0774 2481 3896 5750 7753 9176
0805 2593 3952 5917 7809 9178
0883 2707 4212 5970 7908 9444
0948 2905 4242 6040 8011 9535
1053 2907 4392 6094 8092 9578
1177 2968 4582 6119 8168 9611
1248 3072 4612 6139 8172 9703
1475 3100 4677 6169 8248 9786
1637 3309 4763 6264 8312 9875
1668 3387 4962 6350 8322
1820 3466 4995 7044 8369

## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి

### డి.సిఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకో వాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్లకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మీకి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి. వేటగాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మీకిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడు వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ డి.సిఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముంచెత్తిన సముద్రం

>> దోళనలకు గురయ్యారు. ఉప్పాడ, సూరాడపేట, మాయాపట్నం, జగ్గరాజుపేట, కోనపలపపేట గ్రామాల్లోకి సముద్రం ముంచుకుని వచ్చింది. వందలాది ఇళ్లలో సముద్రం నీరు చేరడంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.

అర్ధరాత్రి నుంచి తీరప్రాంతాల్లో నివసించే ప్రజలు ప్రాణాలు అరచేతిలో పట్టుకుని భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా కోనసీమ జిల్లాలో సముద్రం కిలోమీటరు నుంచి అరకిలోమీటరు వరకు ముందుకు వచ్చింది. మలికిపురం, కేశవదాసుపాలెం, చింతలమమోరి, కేసనపల్లి, తూర్పుప్రాంతం, గొల్లపాలెం. పడమటిపాలెం ప్రాంతాల్లో సముద్రపునీరు మోకాలి లోతు ప్రవహించింది. పౌర్ణమి నాడు సహజంగానే సముద్రం కొంతముందుకువస్తుంది. అయితే దీనికి అల్పపీడనం తోడుకావడంతో సముద్రం మరింత అల్లకల్లోలంగా మారింది.

ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో అల్పపీడన ప్రభావం ఎక్కువగా కనిపించింది. వెలిగండ్ల, చంద్రశేఖరపురం మండలాల్లో వేలాది ఎకరాల పంట దెబ్బతినింది. సముద్రపునీరు పంటపొలాల్లోకి దూసుకురావడంతో ఇసుక మేటలు వేశాయి. కడప జిల్లాలో కుందూనది గతంలో ఎన్నడూ లేనంతగా ఉధృతంగా ప్రవహించింది. దీనితో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. అనేక ప్రాంతాల్లోల ఇళ్లు శిథిలమయ్యాయి. కొన్ని చోట్ల మిద్దెలు కూలి ప్రజలు నిరాశ్రయులయ్యారు. కడప జిల్లాలో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి. తిరుపతి జిల్లా నాయుడుపేటలో వరినారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెన్నానదికి భారీగా వర్షం నీరు చేరడంతో పొంగి ప్రవహించింది. సిద్దవటం వద్ద పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తోంది. కావలి డివిజన్‌లో భారీవర్షాలు నమోదు అయ్యాయి. జలదంకిలో ఏకంగా 38 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. జిల్లాలోని ఆత్మకూరు. నెల్లూరు పట్టణంలో భారీ వర్షాలు కురిసాయి. ప్రకాశం జిల్లాలో బుధవారం మధ్యాహ్నం ప్రారంభమైన వర్షం ఎడతెరిపిలేకుండా గురువారం మధ్యాహ్నం వరకు కురిసింది. కుండపోత వర్షంతో అనేక ప్రాంతాలు జలమయం అయ్యాయి.

తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి. ప్రకాశం, నెల్లూరు, తిరుపతి, కడప, అనంతపురం జిల్లాల్లో కుండపోతగా వర్షం కురిసింది. స్థానికంగా పాఠశాలలను సెలవు ప్రకటించారు. జిల్లా రెవెన్యూ అధికారులు ప్రజలను అప్రమత్తం చేసి సహాయక చర్యలు చేపట్టారు. అయిదు జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటుచేసి జిల్లా కలెక్టర్లు ఎప్పటి కప్పుడు సమీక్షించారు.

ముఖ్యంగా తీరప్రాంత గ్రామాల్లో నష్టం ఎక్కువగా జరిగింది. ప్రకాశం జిల్లాలో సముద్రతీర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా ఆంక్షలు విధించారు. కాకినాడలో ఉప్పాడ, వాకలపూడి, వాకలతిప్ప, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అనంతపురం జిల్లాలో ఎడతెరిపిలేకుండా పడిన వర్షాలకు ఉరవకొండ, వివపనకల్లు మండలాల్లో మిరవ, కంది, జొన్న, వరి పంటలు దెబ్బతిన్నాయి. చిత్రావతి నది పరవళ్లు తొక్కుతూ ప్రవహించింది. నదీపరివాహక ప్రాంతాల ప్రజలను రెవెన్యూ అధికారులు అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్ని జిల్లాల కలెక్టర్లలతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు కావలసిన ఆహారపదార్థాలను, మంచినీటి అందించాలని ఆదేశించారు.



గురువారం పవన్ కల్యాణ్‌కు హర్యానా ప్రభుత్వం తరపున జ్ఞాపికలు అందిస్తున్న దృశ్యం

## హర్యానా సిఎం ప్రమాణానికి డి.సిఎం పవన్

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హరియాణా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా హర్యానా ప్రభుత్వం అందజేసిన వేలాది సంవత్సరాల పురాతనమైన సింధు నాగరికతకు సంబంధించి ఆకృకుతుల, ఉమామహేవ్వర విగ్రహం, ఇతర ప్రాచీన జ్ఞాపికలను వారి సత్కారాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వీకరించడం జరిగింది. పవన్ ఈ జ్ఞాపికలను స్వీకరిస్తూ హరియాణా ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించాలన్నారు.

**ఎంజీఆర్ నాకెప్పుడూ స్ఫూర్తి: పవన్ కల్యాణ్..** అన్నాడీఎంకే పార్టీకి ఎపి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు.

ఎంజీ రామచంద్రన్ ఈ పార్టీని స్థాపించి తమిళనాడులోని తిరుగులేని రాజకీయశక్తిగా ఎదిగారన్నారు. పేదలు, అన్నార్థులకు సాయం చేశారని వారికి హుందాగా జీవించే హక్కును కల్పించారని కొనియాడారు. ఆయన పాలనలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపట్టారని తమిళనాడును దేశంలో సుసంపన్న రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు.

## జస్టిస్ సంజీవ్ ఖన్నా!

>> విని చేపట్టేందుకు సుప్రీంకోర్టులోని అత్యంత సీనియర్ న్యాయమూర్తి పేరును సిఫార్సు చేస్తారు. ఆ లెక్కన జస్టిస్ డివై చంద్రచూడ్ తర్వాత జస్టిస్ ఖన్నా అత్యంత సీనియర్‌గా ఉన్నారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివైచంద్రచూడ్ పదవీకాలం ఈ యేడాది నవంబర్ 11తో ముగియనుంది.

ఆ మరుసటిరోజున అంటే నవంబరు 12న జస్టిస్ ఖన్నా సిజెఐగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఆరు నెలల పాటు ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. వచ్చే ఏడాది మే 13న ఆయన పదవీ విరమణ చేస్తారు.

## నాయబ్‌సింగ్ సైనీ

>> ఎగ్జిట్‌పోల్స్ అంచనాలను తారుమారు చేస్తూ.. బిజెపి అనూహ్య గెలుపును నమోదు చేసింది. 90 మంది సభ్యులు ఉన్న అసెంబ్లీకి బిజెపి నుంచి 48 మంది ఎన్నికయ్యారు. అనంతరం సిఎం ఎంపికపై జరిగిన చర్చల్లో.. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకువచ్చిన నాయబ్‌సింగ్ సైనీవైపే అంతా మొగ్గు చూపారు. బుధవారం జరిగిన బిజెపి శాసనసభా పక్ష భేటీలో ఈ మేరకు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాజీ సిఎం మనోహర్‌లాల్ ఖట్టర్, సీనియర్ నేత అనిల్‌విజ్ ఆయన పేరును ప్రతిపాదించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ నేపథ్యంలో గురువారం ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

## కేంద్రం అనుమతి

>> విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 167కెలో సంగమేశ్వరం- నల్లకాలువ, వెలిగొండ - నంద్యాల మధ్య 62.571 కోట్ల మార్గాన్ని రూ.601 కోట్ల వ్యయంతో రెండు వరుసలుగా విస్తరిస్తారు. కొత్తగా జాతీయ రహదారిగా ప్రకటించిన ఎన్‌హెచ్ 167కెలో నంద్యాల-కర్నూలు/కడప బోర్డర్ సెక్షన్‌ను 62 కిలో మీటర్ల మేర ఆధునికీకరిస్తారు. ఇందుకోసం రూ.691 కోట్లు వెచ్చిస్తారు. ఎన్‌హెచ్ 440లో వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు ఉన్న 78.95 కిలోమీటర్ల రహదారిని రూ. 1321 కోట్లతో రెండు, నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 716 జి లోని ముద్దనూరు-హిందూపురం సెక్షన్‌లో 33.58 కిలోమీటర్ల మార్గాన్ని రూ. 808 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.

## వారం - వర్జ్యం

తేది : 18-10-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
పాడ్యమి మ.1.16
అశ్విని మ.1.26
వర్జ్యం:ఉ.9.55-11.19 (2)రా.9.58-11.23
దు.ఉ.8.30-9.17, (2) మ.12.24-1.11
శుభసమయం:ఉ.9.00-9.30,సా.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** రాజకీయ, కళారంగాల వారికి ప్రభుత్వరంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృషభం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. శ్రమకు తగిన ఫలితం అందుతుంది.

**మిథునం:** భూముల విషయాలలో నెలకొన్న వివాదాలు కొంతవరకు పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలకువ పాటించండి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది.

**సింహం:** పనులు సాఫీగా సాగుతాయి. ఇంటా బయటా అనుకూలంగా వుండును.

**కన్య :** పరిశోధనలు, సాంకేతిక విషయాలపై ఆసక్తి చూపుతారు. కొత్త కార్యక్రమాలు అప్రయత్నంగా పూర్తికాగలవు.

**తుల :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి నుండి ఆస్తి లాభం పొందుతారు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధి సాధిస్తారు.

**ధనుస్సు:** దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి. రాజకీయ, పారి శ్రామిక రంగాలలోని వారికి అన్ని విధాలా అనుకూలం.

**మకరం:** వివాదాలకు చాలా దూరంగా వుండటం అన్నివిధాలా మంచిది. సంతానం నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో నిదానం అవసరం. ఆర్థిక పరిస్థితి గందరగోళంగా ఉంటుంది.

**మీనం :**బంధువులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. ఇంటా బయటా సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

18-10Pg3exHMNWJQEKRP.qxd:18-10Pg3exHMNWJQEKRP.qxd 01/01/01 9:19 AM Page 1



# ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాత వార్తప్రతి నిధి:** అమరావతిలోని సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఈ ఎస్ఎల్బీసీ భేటీ కొనసాగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, నాబార్డు అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా సంఘాలకు సహ వివిధ వర్గాలకు బ్యాంకర్లు అందించాల్సిన రుణాలపై సమీక్షించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరమని మంత్రి చెప్పుకొచ్చారు. ముద్ర పిఎంజిపి వ్యవసాయం పారిశ్రామిక రుణాలపై ప్రధానంగా చర్చించారు. ఇక కౌలు రైతులకు రుణాల మంజూరులో కృషి చేయాలనే కోణంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీ రుణాల మంజూరుపై చర్చించారు. కౌలు రైతుల రుణాలపై ప్రత్యేకంగా డిస్కషన్ చేశారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెప్పుకొచ్చారు. సిబిల్ స్కోరును ప్రత్యేకంగా చర్చించకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల్లో రుణాల మంజూరుపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్ఎల్బిసి లీడ్ బ్యాంక్ గా ఉన్న యూనియన్ బ్యాంక్ జీఎం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 228 వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి ఆర్థిక వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఆగిపోయిన సంక్షేమం ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టడమే మా ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం కష్టపడి పని చేసే యువత ఏపీకి ఉన్న అదృష్టం ప్రధాని అత్యంత అద్భుతమైన స్కీంలు పెట్టి బ్యాంకులకు టార్గెట్లు ఇస్తున్నారు. బ్యాంకులు టార్గెట్లు పూర్తి చేకుండా ఇలా సమావేశాలు పెట్టుకోవడమే సరిపోతుంది. ఒక కో ఆర్డినేషన్ కమిటీ వేసి కనుక్కుంటున్నా ఇంకా ఏదీ ముందుకు వెళ్ళడం లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖా కార్యదర్శి నాగరాజు మద్దిరాల, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ రాష్ట్ర శ్థాయి బ్యాంకర్ల

కన్వీనర్ సివియన్ భాస్కరరావు నబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ , జి ఎస్ రావత్, సిడ్బి సిఎండి మనోజ్ మిక్తల్, ఎస్ఎల్బిసి కోఆర్డినేటర్ రాజబాబు, చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఆర్థిక శాఖా కార్యదర్శి జానకి, అదనపు కార్యదర్శి నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరై చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మికి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరై తెలుసుకోవాలి. వేట గాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మికిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడ వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

## ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఈ విధానాన్ని అనుసరించి, ఆహార శుద్ధి రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా మూడు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. స్థానిక ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు ఉత్పత్తి–మార్కెట్ అనుసంధానంపై దృష్టి సారించే విధంగా సమగ్ర విధానాన్ని విడుదల చేసింది పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ సర్టిఫికేషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు విలువ జోడింపు శీతల గడ్డిం గులు, ల్యాబ్‌లకు ప్రోత్సాహకాలు అందించ నున్నట్లు పేర్కొంది. ఈ దిశగా రూ.250 కోట్ల కార్పస్ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

# భారీ వర్షాలతో కూలిన గుడిసెలు: పారుతున్న కలుజులు

## శ్రీకాళహస్తిలో డివిజన్‌లో రోడ్లన్ని అస్తవ్యస్తం- పరిశీలించిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ప్రజా జీవనం స్థంభించింది. గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించి జనజీవనంలో ఏర్పడ్డ అవాంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. తొండమనాడు చెరువు కలుజు పారుతుండటంతో పరిస్థితిని పరిశీలించారు. ఏడు గ్రామాలకు ఈ చెరువు ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు 238 మి.మీల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులోనే 152 మి.మీల వర్షపాతం నమోదైంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తిలో సాధారణ సగటు వర్షపాతం కన్నా 9 మి.మిలు అధికంగా నమోదైంది. అలాగే ఏర్పేడులో సాధారణ సగటు వర్షపాతం 212.4 మీ.మిలు కాగా 252 మి.మీలు, తొట్టంబేడు మండలంలో సాధారణ సగటు వర్షపాతం 223.9 మి.మీలు కాగా 208 మి.మీలు రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 167.3 మి.మీలు కాగా 183 మి.మీలు నమోదైంది. అంటే అక్టోబర్ సాధరణ సగటు వర్షపాతం కన్నా అధికంగా నమోదైంది. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అల్పపీడనంతో కురిసిన వర్షాల్లో ఒక్క రోజు ఏర్పేడు మండలంలో అత్యధికంగా 98 మి.మీలు వర్షపాతం నమోదైంది. మండలంలోని కందాడు పంచాయతీలోని చిన్నప్పగుంట గిరిజన కాలనీలో పర్యటించారు. ఇక్కడ కూలి గుడిసెలు, నేలకొరిగిన మట్టి ఇళ్ళను గమనించిన కలెక్టర్ వెంకటే శ్వరన్ చలించారు. ఈ గిరిజనులకు ఎందుకు ఇంకా పక్కా ఇళ్ళు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ కాలనీలో జి.గంగమ్మ, చంద్రమ్మ, ఎం.చెంచమ్మ, మట్టి మిద్దెలు కూలిపోవటాన్ని గుర్తించారు. అక్కడ గిరిజనుల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పేదలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఇంకెంత కాలం మీరు ఇలా కూలిపోయే గుడిసెల్లో నివాసముంటారు?నేను మీకు ఎన్‌టిఆర్ హౌసింగ్ కింద ఇళ్ళు నిర్మించి ఇస్తాము. బాధితులు అందరూ చక్కగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గిరిజన కాలనీ వాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జేజేఎం పథకంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ మేరకు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాధనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి రన్నింగ్ వాటర్ కావాలని కోరారు. గిరిజనుల కాలనీ వాసులకు ఇచ్చిన హామీని 'దీపావళి' శుభసమయంలో ప్రారంభించాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులకు సూచించారు. ఇక్కడ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు, పట్టాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం పాల్గొన్నారు.



గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్



## వైఎస్సార్సీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ రాజ్యాంగం దుష్ట చర్యలను సహించమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు. కుట్రలు, కుయుక్తులతో తమను, పార్టీని అణిచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం అయ్యారు. ఆయఆపార్టీ జిల్లాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. పార్టీ నేతలు, కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎవ్వరు ఇందుకు భయపడవద్దని, తగిన రీతిలో బదులిద్దామన్నారు. మీకు అండగా నేను నిలుస్తానన్నారు. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తాను. చంద్రబాబు విష్పచారాన్ని, ప్రభుత్వ దురాగతాలను గట్టిగానే తిప్పి కొడదామన్నారు.. ఈ సమావేశంలో పార్టీ పూర్తి స్థాయి కార్య వర్గాల ఏర్పాటు సహా పలు అంశాలపై చర్చించారు.. బూత్ లెవల్‌లో పార్టీ కేడార్‌ను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసు కోంటున్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల వారీచారు.. ఇక పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# శాంతించిన వరుణుడు - తిరుమలకు తప్పిన తుఫాన్ ముప్పు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం మూడు రోజులు తిరుపతిజిల్లాతోబాటు తిరుమలను వణికించింది. బుధవారం సాయంత్రానికి తిరుపతి, తిరుమల, శ్రీకాళహస్తి, పుత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లో వాయుగుండం ప్రభావం తగ్గుముఖం పట్టింది, గురూవారం ఉదయం తడ సమీపంలో వాయుగుండం తీరం దాటినా శాంతించింది. దీంతో ఊహించినపరిస్థితులకంటే భిన్నంగా వరుణుడు కరుణించాడు. గురువారం ఉదయం 6గంటలకు సూర్యుడు కనిపించడంతో తిరుమల, తిరుపతివాసులు కొంత సంతోషం చెందారు. గత మూడురోజులు అల్పపీడనం ప్రభావంతో వరదలతో అతలాకుతలమైన జనజీవనం గురువారం ఉదయం నుండి కొంత మెల్లగా తేరుకుని పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. మరీ తిరుమలను వణికించిన వరదలు గురువారం ఉదయానికి పూర్తిగా చినుకులేకుండా పోయింది. దీంతో తిరుమల ఘాట్‌రోడ్లు కూడా శుభ్రంగా మారాయి. వాహనాలు తిరుమలకు సాఫీగా సాగాయి. ఎక్కడా ఎటువంటి అంతరాయం కలగలేదు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఘాట్ రోడ్లు ఉన్నాయి. మూడు రోజులు బలమైన వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం కూడా రెండోఘాట్‌లో పెద్దపెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. వీటిని తొలగించినా భక్తుల్లో భయం తొలగలేదు. గురువారం ఉదయానికి వరదలు పూర్తిగా శాంతించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి అధికారులు మరింత దృష్టి సారించారు. తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలు పులు, పూర్తిగా కొండచరియలు జారిపడే అవకాశం ఉంది. గత మూడురోజులు తిరుమలలో 103మిల్లీమీటర్లు వర్షపాతంనమోదైంది. భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి బండరాళ్ళు పడేసూచనలు ఉన్నాయి. తిరుమలకు తుఫాన్‌ముప్పు తప్పింది.



## ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి :మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ సమస్యలను ఏకరవు పెట్టారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలసి హత్య చేశారని, విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీ నగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడంకు చెందిన పిల్లపాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## సెక్రటేరియట్‌లో అందుబాటులో గుండెపోటు నివారణ ఇంజక్షన్లు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర సచివాలయం సివిల్ డిస్పెన్సరీలో గుండెపోటు నివారణ ఇంజక్షన్ టెనెక్టెప్లేస్ అందు బాటులో ఉందని, అత్యవసర సమయాల్లో ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.హదస్సా ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ నెల 10వ తేదీన అదనపు ఎస్పీ బి.సాంబయ్య తీవ్రమైన గెండెపటుతో తమ డిస్పెన్సరీకి రాగా వెంటనే ఆయనకు టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ ఇచ్చి, స్టెబిలైజ్ చేసి ప్రాణాలను కాపాడటం జరిగిందని ఆమె తెలిపారు. సెక్రటేరియట్ 108 వాహ నంలో గుంటూరు గవర్నమెంట్ ఆసు పత్రికి తదుపరి వైద్యసేవలకై వెంటనే తరలించడం జరి గిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు , రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్, వైద్య, ఆరోగ్య శాఖ కార్యదర్శులు హెల్త్ డైరెక్టర్లు ఉన్నారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

## విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచారణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాదికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. తమపై రెడ్‌బుక్ రాజకీయం చేయడం సాధ్యం కాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.



# తిరుమల సమాచారం

## హిమగిరులుగా ఏడుకొండలు

### - పొంగమంచులో వెంకన్న ఆలయం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత మూడురోజులుగా కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్‌సి టోల్‌గేట్, దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి. ఎత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీ హిల్స్‌లో చలి కాలంలో మంచుతో కప్పేసినట్లు తిరుమలలో ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గరుడునిపై మలయప్పఅభయం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిండుపున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి భక్తులకు గరుడునిపై కటాక్షించాడు. పౌర్ణమిఘడియలు సందర్భంగా రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దగరుడునిపై కొలువుదీరిన స్వామివారికి ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢవీధుల్లో కదిలింది. ఈనెలలో బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని 8వతేదీ రాత్రి విశేష గరుడసేవ జరగ్గా మళ్ళీ గురువారం పున్నమివేళ ఈ వాహనంపై దేవదేవుడు భక్తులను అభయమిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విఎస్ఒలు ఎస్వీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## తిరుమలలో మల్టీలెవెల్ పార్కింగ్ పై దృష్టి

### - ట్యాక్సీలు, ప్రైవేటు వాహనాలు నిర్దిష్టమైన పార్కింగ్ ఏర్పాటు - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యతో బాటు వాహనాలు పెరిగిపోతున్నాయని, పార్కింగ్ సమస్య అదిగమించేందుకు మల్టీలెవల్‌పార్కింగ్ సౌకర్యం ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. తిరుమలకు వచ్చే వివిధ వర్గాల భక్తులు, ప్రైవేటువాహనాలు, ట్యాక్సీలుకు సూచిక బోర్డులు ,నిర్ధిష్టమైన పార్కింగ్ ఏర్పాటుచేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ పోలీసులతోబాటు టిటిడి సిబ్బంది కూడా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో సేవలందించాలని సూచించారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య పరిష్కారంపై గురువారం సాయంత్రం టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుమల డీఎస్పీ విజయశేఖర్, సిఐ హరిప్రసాద్, విజిలెన్స్ అధికారులతో కలసి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి శాశ్వత ప్రణాళికలు రూపొందించాలన్నారు. నిబంధనలు అతిక్రమించే ట్యాక్సీ డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుని, విధిగా నిబంధనలు పాటించేలా విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి

### - మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్ధించినట్లు రాష్ట్రరవాణాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## దత్తాత్రేయ ఆలయంలో నేడు బృందావనార్చన సేవ



**తిరుపతి,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** మొగలిచెర్ల దత్తాత్రేయ స్వామి మందిరంలో నేడు శుక్రవారం ఉదయం 9.30గంటలకు బృందావనార్చనసేవ జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పవని నాగేంద్రప్రసాద్ తెలిపారు. నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలంలోని మొగలిచెర్ల గ్రామంలో వెలసిన దత్తాత్రేయ స్వామి మందిరంలో జరిగే ఈ సేవలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# ఇసుక, లిక్కర్ జోలికొస్తే తీవ్ర పరిణామాలు!

## - ఎమ్మెల్యేలకు సిఎం చంద్రబాబు సీరియస్ వార్నింగ్

**ఒంగోలు, ప్రభాతవార్త** ప్రభుత్వంపై వ్యతిరేకత ఎక్కువగా ఎమ్మెల్యేల వల్లే వస్తుంది. సంపాదన కోసం వారు నియోజకవర్గంలో ప్రతి దాంట్లో కమీషన్లు తీసుకోవడం ప్రతి పని తమ కనుసన్నల్లో జరగాలని కోరుకోవడం వల్ల ఇలాంటి పరిస్థితి వస్తుంది. గత అనుభవాలతో టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు ఈ సారి రూట్ మార్చారు. ఎమ్మెల్యేలను మొదటి నుండి కట్టడి చేసి సరైన మార్గంలో వెళ్లేలా చేయాలనుకుంటున్నారు. అందుకే సమయం, సందర్భం వచ్చినప్పుడల్లా హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. తాజాగా బుధవారం కేబినెట్ భేటీలోనూ అదే చెప్పారు. ప్రత్యేకంగా టీఎల్పీ సమావేశం ఏర్పాటు చేసి అవే హెచ్చరికలు వినిపించబోతున్నారు. గత ప్రభుత్వం ఇసుక దోపిడికి పాల్పడిందని, టీడీపీ ఆరోపిస్తూ వచ్చింది. అందుకే తాము రాగానే ఉచిత ఇసుక పాలసీని ఇస్తామని హామీ ఇచ్చింది. అన్నట్లుగానే ఉచిత ఇసుక పాలసీ తెచ్చింది. కాని చాలా చోట్ల నుంచి విమర్శలు వస్తూనే ఉన్నాయి. దీనికి కారణం ఎమ్మెల్యేల జోక్యమేనని ఆరోపణలు వచ్చాయి. అంతే కాకుండా మంత్రి ఇలాకలో జరుగుమల్లి మండలం నుంచి ప్రతి రోజు రాత్రులు ఇతర జిల్లాలకు చెందిన 15 టిప్పర్లతో రోజంతా ఇతర జిల్లాలకు ఇసుక తరలిస్తున్నా దానిని పట్టించుకున్న నాధుడే కరువయ్యారని అన్నారు. రాష్ట్రమంతటా అనేక ప్రాంతాల్లో ఇసుక మాఫియాలు అధికంగా ఉన్నాయి. తాజాగా లిక్కర్ పాలసీ విషయంలో కొంత మంది ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్నారని నివేదికలు చంద్రబాబుకి వచ్చాయి. సిండికేట్ అయ్యారని, లాటరీలో దుకాణాలు వచ్చిన వారిని బెదిరించారని చెప్పుకున్నారు. దీంతో చంద్రబాబు నేరుగా ఇంటిలిజెన్స్ నుంచి నివేదికలు తెప్పించుకుని ఇలాంటి పనులు చేస్తున్న వారికి హెచ్చరిక సంకేతాలు పంపించారు. ఎమ్మెల్యేలు ఇలా అక్రమ సంపాదనకు అలవాటు పడకుండా చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మొదట్లోనే వారిని అడ్డుకుంటే సమస్య ఉండదని అను కుంటున్నారు. నిజానికి ఇసుక, లిక్కర్ అనేది ఎమ్మెల్యేలకు ప్రధాన ఆధాయ వనరుల్లో ఒకటిగా ఉండేది. గత ప్రభుత్వంలో ఇది కేవలం పై స్థాయిలో ఉన్న వారికి మాత్రమే ఆదాయ వనరులుగా మారిందని అందుకే వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీకి వ్యతిరేకంగా పని చేశారని చెబుతున్నారు. ఇప్పుడు టీడీపీ ప్రభుత్వంలో పాత విధానాలే తీసుకువచ్చినా నిజాయితీగా లిక్కర్ దుకాణాలను వేలం పాటలో దక్కించుకుంటే పర్వాలేదు. కానీ దందాలు చేయాలనుకుంటే మాత్రం సాధ్యం కాదని సంకేతాలు పంపుతున్నారు. ఇలా ఎమ్మెల్యేలు లిక్కర్, ఇసుకలో పదే పదే జోక్యం చేసుకుంటే ప్రజావ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది అందుకే వారిని కట్టడి చేస్తున్నారు.

వార్త

దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే. అవి మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్.జి.ఇంగర్సాల్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య!

రానురాను ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణలో విద్యాప్రమాణాలు అంతకంతకు దిగజారి పోతున్నాయి. విద్యనేకాదు విద్యార్థులతోసహాఏకంగా విద్యాసంస్థలను అమ్ముకొని వ్యాపారంచేసే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు కాంట్రాక్టర్లు వీరందరిని మించి రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగే సామర్థ్యంగల అధికారులున్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యను అందించే సామాజిక బాధ్యతగా భావించి నిర్వాహకులు ఆ బడులు నడిపేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. పాఠశాల విద్యతోనే చదువులకు స్వస్తి చెప్తున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉండొచ్చు. మొన్న కరోనా సమయంలో బడులు నెలల తరబడి మూతపడడంతో బడిబాట వదిలిపెట్టారు. ఇప్పుడు తిరిగి తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించినా కొనసాగలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నాణ్యత అయినచదువు లభ్యంకాదనే నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలంగాణప్రభుత్వం కొత్తగా యంగ్‌ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల భవనాలకు మొన్నఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రతిపాఠశాలలో 2,500మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేవిధంగా తొలిదశలో ఇరవైఎనిమిది నియోజకవర్గాల్లోయంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్ణయించినా కొన్ని అనివార్య కారణాల వల్ల ఇరవై భవనాలకు శంకుస్థాపన చేశారు. పేద, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాలల ద్వారా కృషిచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గా లకు విస్తరించే ప్రతిపాదనలున్నాయి. ఈ పాఠశాలల్లో నైనా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందా?అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మౌలికవసతులు, అవసరం మేరకు సిబ్బంది చేకూర్చగలుగుతారా? అంతర్జాతీయ స్థాయిలో విద్యాప్రమాణాలు అందించేవిధంగా బోధకులకు శిక్షణ ఇప్పించగలుగుతారా? లాంటి ప్రశ్నలు ఎన్నో కిందిస్థాయిలోతర్జన భర్జనలు అవుతున్నాయి. వాస్తవంగా చూస్తే పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని రాజకీయ జోక్యంతోనే విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపేమొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు.గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. మొన్న శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యకు సంబంధించి విస్తుపోయేవిషయాలు వెలుగుచూశాయి. 2021-22లో విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్ఫైలక్షల డెబ్భైఎనిమిది వేల నూటఎనభై తొమ్మిది మందిఉండగా, ప్రైవేట్‌బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23నాటికిప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతగ్గి, ప్రైవేట్ స్కూళ్లలోపెరిగిపోయింది. సర్కారు బడుల్లోకంటే ప్రైవేట్ స్కూళ్లలో దాదాపు రెండు లక్షల మందికిపైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24నాటికి ప్రభుత్వ స్కూళ్లవారీసంఖ్య మరింత దిగజారింది.సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్ఫైఆరువేల ఆరువందల ముప్ఫైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్ఫైనాలుగు లక్షలకు పైగా ప్రవేశాలు చేరుకున్నాయి. అంటే ప్రస్తుతం దాదాపు ప్రభుత్వస్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ప్రవేశాలు పొందారు.ఇదేపరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? కారకులెవరు,కారణాలు ఏమిటి అనేది అటు పాలకులకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ తెలియందేమీకాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకుబాగానే ఉంటున్నాయి.ఆచరణకువచ్చేసరికి అసలు సమస్యలు బయటకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా విద్య రంగంపై వేలాది కోట్లు వెచ్చిస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.బాలబాలికలనుభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే కొత్తకొత్త పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేయడం కాదు విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజమెన్ ఫ్రాంక్లిన్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

# యుపిఎస్‌తో లాభనష్టాలు ఇవే!

**పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఎలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.**

సి.వి.ప్రసాద్

దేశంలో, రాష్ట్రంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు పరచాలంటూ 2004 సెప్టెంబర్ నుండి ఉద్యోగ వర్గాల్నీ డిమాండ్ చేస్తూనే ఉన్నవి. కాని వస్తూపోతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు.కాని అసలుసమస్య 2019 నుండి ప్రారంభమైంది. ఓపిఎస్ ఇస్తామన్న వారి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభమైంది వారం రోజులే అయినా ఓపిఎస్ అమలుకు నోచుకోలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో రేకెత్తించిన ఉద్యమ జ్వాలలు ప్రభుత్వంతో చర్చల వైపు అడుగులు వేశాయి. దీంతో అసలు రంగు బయటకు వచ్చేసింది. సిపిఎస్ రద్దు చేసే ప్రసక్తే లేదని తేలిపోయింది. జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానం వెలుగులోకి వచ్చింది. జిపిఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే ఉద్యమాలు ఏపీలో జరగకపోవటం వల్లే అసెంబ్లీ తీర్మానాలు, యాక్టులు, ఉత్తర్వులు వెలువడ్డాయి. 21 అక్టోబర్ 2023 నుండి ఉద్యోగులకు వర్తించేలా జీవో 54 విడుదలైంది. ఇంత జరుగుతూ ఉండగానే ప్రభుత్వం మారిపోయింది. సిపిఎస్ రద్దుపై ఆశలు చిగురించే విధంగా అడుగులు వేయాల్సిన కొత్త ప్రభుత్వం జిపిఎస్ అమలు తేదీని నోటిఫై చేస్తూ, పాత గెజిట్ విడుదల చేయటం వివాదాస్పదంగా మారింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ జిపిఎస్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించటంతో ఉద్యోగ సంఘాలు హర్షించాయి. దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పింఛను పథకంపై వెల్లువెత్తుతున్న నిరసనలను గుర్తించిన ఎన్‌డిఎ-2 ప్రభుత్వం ఎస్‌పిఎస్ సమీక్షించుటకై కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఆధ్వర్యంలో గత ఏడాది కమిటీని వేయటం జరిగింది. సిపిఎస్ సమీక్ష కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపిఎస్)పై పలు సిఫారసులు చేసింది. వీటిని ఆమోదిస్తూ కేంద్ర క్యాబినెట్ 24 ఆగస్టు 2024 నిర్ణయం ప్రకటించింది. యుపిఎస్‌తో 25లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల అభీష్టం మేరకు 90లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు లబ్ధి పొందేటట్లు రూపొందించారు. వీటిలో మూడు అంశాలు ముఖ్యమైనవి. 25 ఏళ్ల సర్వీస్‌కు పూర్తి పెన్షన్, ఉద్యోగి (పింఛనుదారుడు) మరణించిన సందర్భంగా 60 శాతం కుటుంబ పింఛన్,పదేళ్ల సర్వీసు నుండి ఉద్యోగులకు కనీస పింఛను 10,000 కల్పిస్తామంటూ, ఇతర పింఛను ఆర్థిక లాభాలపై స్పష్టమైన వైఖరి వెల్లడించలేదు. 28 ఏళ్లకు పూర్తి పింఛను ఓపిఎస్‌లో వస్తే యుపిఎస్‌లో 25 ఏళ్లకే చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇది ఓపిఎస్ కంటే యుపిఎస్‌లోనే మేలు కలిగిస్తున్నది.ఓపిఎస్‌లో చివరి మూల వేతనం ఆధారంగా పింఛను లెక్కిస్తారు. కాని యుపిఎస్‌లో 12 నెలల మూల వేతన సగటును పింఛనుగా నిర్ణయిస్తారని తెలపటం వల్ల కొంతమేర పింఛను తగ్గే అవకాశం ఉంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముగానే యుపిఎస్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేయటం జరిగింది.ఇది ఉద్యోగుల సర్వీస్ పెన్షన్ హక్కును పూర్తిగా కాలరాస్తుంది. వేతనంలో మూలవేతనం కరువు భత్యాల మొత్తంలో 10శాతం కొత్త పెన్షన్‌కు మినహాయింపులు కొనసాగిస్తూ దీనికి ప్రభుత్వం జమ చేసే అనుబంధం మొత్తాన్ని 14 నుంచి 18.5




శాతానికి పెంచారు. మొత్తం కాంట్రిబ్యూషన్ ఉద్యోగినచ్చిన పథకాలలో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవటం, పదవీ విరమణ నాడు దాచుకున్న మొత్తాలు, చెల్లింపులపై స్పష్టత లేకపోవటం యుపిఎస్ లోపం. యుపిఎస్‌లో హామీ ఇవ్వబడిన పెన్షన్,కుటుంబ పెన్షన్,కనీస పెన్షన్‌పై ఆల్‌ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామన్నారు. కాని పిఆర్‌సిని అనువర్తింప చేస్తామని తెలపలేదు. దీంతో మూలపింఛను జీవితకాలంలో మార్పు ఉండదు. దీంతో జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదు. సూపర్ యాన్యుయేషన్ పదవీవిరమణ తేదీ నాటికి గ్రాట్యూటీతో పాటు (మూల వేతనం + కరువు భత్యం)లో 1/10 వంతు నెలవారీ పారితోషికం పూర్తి చేసిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు చెల్లిస్తామని, ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదనే యుపిఎస్ నియమం ఓపిఎస్‌లో మూలపింఛను తగ్గించే కమ్యుటేషన్ పెన్షన్ ఆర్థిక లాభాన్ని పోలిఉంది.దీంతో 40 శాతం పెన్షన్ తగ్గే ఓపిఎస్ కమ్యుటేషన్ నిబంధనకు ఉపశమనం కలిగించినట్లయింది. ఇక్కడ యుపిఎస్ నిబంధన ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నదని స్పష్టం అవుతున్నది.ఇక్కడ పింఛను ఆర్థిక లాభం తగ్గిందేగాని నెలవారీ పింఛనులో కోత పడలేదు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, డెత్ కంరిటైర్మెంట్ గ్రాట్యూటీ,సర్వీసుగ్రాట్యూటీ లెక్కింపు విధానంపై యుపి ఎస్‌లో స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ పింఛను ఉద్యోగి మరణానంతరం హామీ ఇవ్వబడిన పింఛన్‌లో 60 శాతం చెల్లిస్తామని యుపిఎస్ నిబంధన తెలియజేస్తున్నది. కాని సర్వీసులోఉండి ఉద్యోగి మరణించినప్పుడు చెల్లించే కుటుంబ పింఛనుపై స్పష్టత లేదు. యుపిఎస్‌లో ఓపిఎస్ పెన్షన్ తగ్గింపు లేకుండా చెల్లించే ఎన్‌హాన్స్‌డ్ ఫ్యామిలీ పెన్షన్‌కు తిలోదకాలు ఇవ్వటం జరిగింది. నార్మల్ కుటుంబ పింఛన్ మాత్రమే కొనసాగిస్తున్నట్లు యుపిఎస్‌లో స్పష్ట పరిచారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులకుజీవన భద్రత కొంతమేర తగ్గినట్లుఅయింది.ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ అమలుకు కేంద్రం ఆమోదిస్తూ రాష్ట్రాల్లో కూడా అమలుకు ఐచ్ఛికం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎటువంటి వేతన మినహాయింపులు లేకుండా ఓపిఎస్ విధానంతో భద్రతగల నెలవారీ పింఛను,గ్రాట్యూటీ కమ్యుటేషన్ మొదలగు పింఛన్ ఆర్థిక లాభాలు లభిస్తాయి. కాని నెలవారీ వేతన కత్తిరింపులతో యుపిఎస్‌లో అరకొర భద్రత లేనిపింఛను, కుటుంబ పింఛను, గ్రాట్యూటీ చెల్లిస్తారు.ఈ తేడాను ప్రభుత్వంవెచ్చించే 15.5శాతం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ సమన్వయం చేస్తుందన్న ఆశ లేకుండా పోయింది. పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. ●

# మేక్ ఇన్ ఇండియా ఉద్యోగ ఉత్పత్తి ఎంత?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

రెండువేల పద్నాలుగు సెప్టెంబరు 25న ప్రారంభించిన మేకిన్ ఇన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగితను పెంచాలని అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ,విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలిరోజుల్లోనే నిర్ణయించారు. 2014 నుంచి 2023వరకు ఎఫ్‌డిఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఎఫ్‌డిఐ నిబంధనలను సులభతరం చేయడం వలన వ్యాపారాన్ని సులభంగా కొనసాగించడానికి వీలు కల్పించడం వలన ఈ ఎఫ్‌డిఐలు భారీగా పెరిగాయి.ఆటోమొబైల్ రంగంలో పురోగతి, ఫార్మాస్యూటికల్ రంగం గ్లోబల్ హబ్‌గామారడం, ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి, రక్షణ రంగంలో కూడా స్వావలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు,విద్యుత్ నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే జరిగింది. ఆర్థికాభివృద్ధిలో 10 సంవత్సరాల ఫలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టేకాలానికిఫలాలు అందుకునే కాలానికి మధ్యగల కాలం చాలా ఎక్కువనే చెప్పాలి. ఈపథకాన్ని ప్రారంభించిన పాలకులు పది సంవత్సరాల కాలం వారే అధికారంలో ఉండటం గమనార్హం. అభివృద్ధి స్థాయిని పెంచలేకపోవడానికి ఈ పథకం పురోగమనానికి అనేకరంగాల అల్పాభివృద్ధికి అవరోధాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధిలేకపోవడం మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఒకవైపు, మరొకవైపు స్వదేశీ విదేశీ పెట్టుబడులే మేక్ ఇన్ ఇండియా ముందుకు తీసుకొనిపోలేక పెట్టుబడిదారులకు ముందుగా దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడులు పెట్టలేరు. అటువంటప్పుడువీరిపై ఆధారపడ్డ మేక్ ఇన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. 2014లో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 15నుండి 25శాతానికి పెంచాలని పారిశ్రామిక రంగంలో అదనంగా 100 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పించాలని 2014లో ఏర్పడిన కొత్తప్రభుత్వం నిర్ణయించింది. 2001-2012 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల వాటా జిడిపిలో 8.1శాతం కాగా 2012-2023 మధ్యకాలం నాటికి 5.5శాతం పడిపోయింది. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 2013-14లో 16.7శాతం కాగా 2023-24నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉద్యోగిత శాతం 2012లో 12.6శాతం కాగా 2023 నాటికి 11.4 శాతానికి తగ్గిపోయిందని ఎన్‌ఎస్‌ఎస్‌ఓ అధికారికంగా తెలియచేసింది. అత్యధికంగా ఉద్యోగితను ఉపాధిని కల్పించే అసంఘటిత రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుండగా 2022-23 నాటికి 30.6 మిలియన్లకు తగ్గిపోయింది. అనగా 8.2 మిలియన్ల మంది అసంఘటిత రంగంలో నిరుద్యోగులైనారు.ఫలితంగా 2018-19లోశ్రామిక జనాభాలో 42.5శాతం వ్యవసాయరంగంలో పనిచేస్తుండగా 2022-23 నాటికి 45.8 శాతానికి పెరిగిపోయింది. ఈ విధంగా మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగితను కల్పించే బదులుగా నిరుద్యోగిత పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్నతరహా,మధ్యతరహా పరిశ్రమలనునిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండు,పెట్టుబడులలో ఆర్థికవ్యవస్థలో తగ్గిపోయిప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది.ఫలితంగా 2024 ఆకలి సూచికలో 127దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది.కొనుగోలు శక్తి లేకప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 10 సం॥లైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశప్రజలకు నిరాశ మిగిలింది. ●

# ప్రజావాక్కు



## యుద్ధాలను పట్టించుకోని యుఎన్ఓ

భయంకరమైన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక 1920లో యుద్ధ నివారణ నిమిత్తం నానాజాతి సమితి ఏర్పడింది.1939లో రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. దీన్ని కట్టడి చేయడంలో విఫలమైన కారణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 1945లోపెద్ద దేశాల కలయికతో ఐక్యరాజ్యసమితి నిర్మితమయింది. కానీ యుద్ధోన్మాదులు యుద్ధాలను చేస్తూనేఉన్నారు.అపార ప్రాణ నష్టం, ఆస్తిపాస్తులుధ్వంసం జరుగుతూనేఉంది. కానీ ఐక్యరాజ్య సమితిలోనిసెక్యూరిటీ కౌన్సిల్ యుద్ధాలను నియంత్రించలేక తన చేతకానితనాన్ని నిరూపించుకుంటున్నది. మన దేశం మీద చైనా, పాకిస్థాన్‌లు అడపా దడపా యుద్ధాలను చేస్తూనే ఉన్నాయి. ఏ యుద్ధాలు జరిగినా యుఎన్ఓలో చలనం మాత్రం కనబడుట లేదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

## ఓట్ల రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

సనాతన ధర్మం గురించి డిప్యూటీ సిఎమ్‌గారు న్యాయ సమ్మతంగా పోరాడుతుంటే ఆయన ఏమిచేసినా ఏవో అర్థంపర్థం లేని వీడియోలు పెట్టి, చెత్త ఇంస్టాగ్రామ్‌లు జోడించి కొంత మంది ప్రజ్ఞాపాటవాలు తమకే అన్న భావనతో ఆయనను అదే పనిగా దూషించడం చేస్తున్నఈ పెద్ద మనుషులకు,సెక్యూలరిజంఅంటే వారేస్వయంగా శాసనాలు రాసినట్టు ఫోజుకొట్టు ఈ మహానుభావులు మరీ హిందూదేవతల విగ్రహాల ధ్వంసాలు, వాటికి చేసే అవమానాల గురించి నోరు విప్పరే.తేలుకుట్టిన దొంగల్లగానోరు కుట్టేసుకున్నారేందుకు? కేవలంవిషయాలను రాజకీయంగా మలచి మతాలను మనుషులనువిడదీసి పైశాచిక ఆనందం పొందడం న్యాయమా?.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## రెగ్యులర్ వి.సిల నియామకం చేపట్టాలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ ఉపకులపతి పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వివిధఐ.ఏ.ఎస్ అధికారులను ఇన్చార్జి వి.సిలుగా నియమించారు.వారు సక్రమంగా యూనివర్సిటీ వైపు రాకపోవడం సమస్యలు తెలుసుకోకపోవడం వల్ల యూనివర్సిటీలలో పాలన గాడి తప్పింది. రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు.తక్షణమే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిలను నియమించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రాజీనామా చేయండి

రాష్ట్రానికి బదలీ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులు, రాష్ట్రంలో పనిచేయడానికి విముఖతతో డిఓపిటి ఆదేశాలపై క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడా చుక్కెదురవడంతో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా వీరి పిటిషన్‌ను తిరస్కరించినందున వీరు వెంటనే తమఉద్యోగాలకు రాజీనామా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది.ఇష్టంలేని చోట పనిచేసినా, ప్రజలకు ఏమాత్రం సేవ చేయరు! నిజానికి ఇటీవలి కాలంలో ఈ ఐ.ఎ.ఎస్.లు ఏమాత్రం సేవా భావంతో పనిచేయడం లేదు. అధికారంలోఉన్నవారితో లాలూచీ అయిప్రజలను పిండుకు తింటున్నారు. వీరికి భారీవేతనాలు, సకల సదుపాయాలు కల్పించినా పనికిపోతురాజు,తిండికి తిమ్మరాజుల్లాతయారయ్యారు. అసలు కాలం చెల్లిన ఈఐఎస్ వ్యవస్థను రద్దు చేయాలి. జమిలి ఎన్నికల కంటే ఇది ముఖ్యమైన అంశం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అంతరిక్ష ప్రయోగాల్లో అద్భుతం

అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష రంగ సంస్థ స్పేస్ ఎక్స్ అద్భుతం సాధించింది. ఇందుకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్ బేస్ ప్రయోగ వేదిక సాక్ష్యంగా నిలిచింది. రాకెట్‌ను నింగిలోకి పంపాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించేందుకు సాయపడే కొత్త రకం సాంకేతికతను స్పేస్ ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. రాకెట్‌లోని 71 మీటర్ల ఎత్తైన బూస్టర్ స్పేస్ క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంచ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. భారీ ఫస్ట్ స్టేజీ బూస్టర్ తిరిగి లాంఛ్ ప్యాడ్‌కు తిరిగి రావడం ఇదే తొలిసారి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## సుప్రీం మొట్టికాయలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతీ శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను దహనం చేయడమే. ఆయా ప్రభుత్వాలు తూతూ మంత్రంగా జరిమానాలతో సరిపెడుతూ పంట వ్యర్థాల నిర్వహణ సరిగ్గా పట్టించుకోవడం లేదు. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు ఆయా ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. కాలుష్య రక్కసిపై పోరులో విజయం సాధించాలంటే పౌరసమాజం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్దిపేటజిల్లా


**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# భారత్‌పై అమెరికా ఎన్నికలు ప్రభావం చూపేనా?

డా: చిట్యాల రవీందర్

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఆధారపడి, భారత్‌తో అమెరికా సంబంధాలు ఎలా మారతాయో అనేది మనకు ముఖ్యం. బైడెన్ ప్రస్తుత అధ్యక్షుడు, కమలా హారిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పటి పరిస్థితి అలా వుండగా, 2020లో ఈ ఇద్దరు నాయకత్వంలో, అమెరికా-భారత్ సంబంధాలే కొద్దిగా సుస్థిరంగా ఉన్నాయి. ఈ కాంపైన్ గెలిస్తే, పలు మార్పులు, ముఖ్యంగా వలసవాదులు, వాణిజ్యం, సాంకేతిక సహకారం, పౌర హక్కుల పరిరక్షణలో చూపించే సానుకూల ధోరణి కనిపించవచ్చు. భారత వలసవాదులకు ముఖ్యంగా హెచ్-1బి వీసాల కోసం సౌకర్యాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. భారతీయ ఐటి వర్కర్లకు ఇది చాలా ఉపయోగకరం. ఆర్థిక సహకారం అంశం పరిశీలిస్తే భారత్, అమెరికా మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి. యూఎస్ టెక్నాలజీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావటానికి బైడెన్-హారిస్ పాలన మరింత ప్రోత్సాహకరంగా వుండవచ్చు. ఈ విషయంలో, భారత్‌కు పర్యావరణ అనుకూల సాంకేతికత, ఎనర్జీ ట్రాన్సిషన్‌కు మద్దతు లభించే అవకాశం ఉంది. ఇక మన దేశానికి ముఖ్యమైన భారతీయ అమెరికన్ వలసవాదుల విషయాన్ని చూస్తే, కమలా హారిస్ భారతీయ మూలాలు కలిగిన నేత కావటంతో, ఆమె వలసవాదుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిఉంటారు. ఇక డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఆయన అధ్యక్షతన 2016 నుండి 2020వరకు ఉండిన విధానాలను కొనసాగించవచ్చు. అయితే, ఆయన విధానాలు పలు అంశాల్లో కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా వలస విధానాలు, చైనా పట్ల వ్యతిరేక విధానాలు గతంలో కొన్ని వున్నాయి. ట్రంప్, చైనా పట్ల కఠినంగా ఉన్నారు. ఇది భారత్‌కు లాభసాటిగా ఉంటుంది. చైనా-భారత్ విభేదాల సమయంలో ట్రంప్ భారతీయ సైనిక, వ్యాపార ప్రయోజనాలను కాపాడినట్లు ఉన్నారు. చైనా వ్యతిరేక విధానాలు భారత్‌కు సహాయపడే అవకాశం ఉంది. భారత్-అమెరికా రక్షణ ఒప్పందాలు గమనిస్తే,ట్రంప్ పాలనలో బలంగా పెరిగాయి. ఆయన గెలిస్తే, ఈ సహకారం కొనసాగవచ్చు. భారత్‌కు అమెరికా నుండి మరింత రక్షణ పరికరాలు దిగుమతి చేసుకోవచ్చు. వలస విధానాలు చూస్తే,ట్రంప్ వలసవిధానాలు కఠినంగాఉంటాయి.హెచ్-1బి వీసాలపై ఆయన నిర్దిష్ట చర్యలు తీసుకోవటం వల్ల భారతీయ ఐటి వర్కర్లకు ఇబ్బందులు రావచ్చు. అంతర్జాతీయ సహకారం పరంగా చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానానికి కట్టుబడి ఉంటారు. ఈ విధానం వల్ల భారత్, అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు కష్టసాధ్యమవొచ్చు. కాని,అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు ఉండే అవకాశం ఉంది.ఇందువల్ల, భారత్ కోసం సరైన నాయకత్వం ఎవరిదన్నది, ఆ దేశం తన ప్రాధాన్యాలను బట్టినిర్ణయించుకోవటం మంచిది.భారతదేశ విదేశాంగ విధానం పట్లహారిస్, ట్రంప్ విధానాలను పరిశీలిస్తే, ఒక్కో నేత ఒక్కో విధానాన్ని అవలంబిస్తారు. భారత్‌తో సంబంధాలు ఇలా ఉంటాయన్న దానిపై వారిదృక్పథం,గత అనుభవాలు, తాజా రాజకీయ పరిస్థితులను ఆధారంగా తీసుకోవాలి. కమలా హారిస్ బైడెన్ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున, ఆమె విదేశాంగ విధా



నం బైడెన్ విధానాలనే కొనసాగించవచ్చు. 2020 నుండి బైడెన్ పాలనలో భారత్-అమెరికా సంబంధాలు సుస్థిరంగా ఉండటం గమనార్హం.పారదర్శకత, మౌలికత అంశం ముఖ్యమైనదే. హారిస్, మౌలిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు వంటి అంశాలపై దృష్టి సారించవచ్చు. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పౌరహక్కుల పరిరక్షణకు మద్దతు ఇవ్వవచ్చు.ఇది భారత్‌కు ఒక విధంగా అనుకూలంగా ఉంటే, మరోవైపు జాతీయ భద్రతా వ్యవహారాల్లో అంతరాయం కలిగించే అంశాలు బయటపడొచ్చు. పర్యావరణ విధానం పరిశీలిస్తే, హారిస్, బైడెన్ పర్యావరణ పరిరక్షణపై గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ఇది భారతదేశంలో పర్యావరణ సమస్యలపై మరింత సాంకేతిక, ఆర్థిక సహాయం లభించవచ్చు.చైనా వ్యతిరేకత అనేది ఇంకోఅంశం. బైడెన్-హారిస్ ప్రభుత్వానికి చైనా పట్ల మితవాదమైన ధోరణి ఉంటుంది. కాని పూర్తిగా సానుకూలంగా అనిపించదు. భారత్-చైనా సరిహద్దు సమస్యల్లో పరోక్ష మద్దతు ఇవ్వవచ్చు. కాని ట్రంప్ కంటే కఠినమైన చైనా వ్యతిరేక విధానం కనిపించకపోవచ్చు. ట్రంప్ విదేశాంగ విధానం ప్రత్యేకం. ట్రంప్ విదేశాంగ విధానం తన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి ఉంటుంది. ఆయన భారత్‌తో తన క్షేత్రస్థాయి రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేశారు. భారతదేశం పట్ల సహానుభూతితో వ్యవహరించారు. దీనివల్ల, భారత్‌కు రక్షణ సామగ్రి, సైనిక సహకారం పెరిగింది.ఆయన తిరిగి గెలిస్తే, భారత్‌కు మరిన్ని రక్షణ పరికరాలు, సైనిక సహకారం అందించవచ్చు. ఆర్థిక సంబంధాలు చూస్తే, ట్రంప్ వ్యాపార విధానాలు, ముఖ్యంగా టారిఫ్‌ల అమలు,వాణిజ్య సంబంధాలపై కఠినంగా ఉంటాయి. భారతదేశం ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, దిగుమతుల పరంగా ఎవరి గెలుపు మెరుగ్గా ఉంటుంది అనేప్రశ్న, అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలను ఎంతగా ప్రోత్సహిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బైడెన్-హారిస్ గెలిస్తే, వాణిజ్య సంబంధాలు ఆలోచిస్తే, బైడెన్-హారిస్ పాలన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై మరింత స్వేచ్ఛను చూపించే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ ఎగుమతులు, అమెరికా మార్కెట్లోకి దిగుమతులు పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. సాంకేతిక సహకారం విషయం ఆలోచిస్తే, బైడెన-హారిస్ పాలన భారతదేశంలోని సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. మళ్లీ ఈ విధానం భారతీయ కంపెనీలు అమెరికా టెక్నాలజీ మార్కెట్లో మరింత భాగస్వామ్యం పెంచుకోవటానికి, భారతదేశంలో మరింత సాంకేతిక వృద్ధికి దోహదపడుతుంది. వలస విధానం, హెచ్-1బి వీసాలపై సానుకూల విధానం భారత ఐటి రంగానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటివి భారతదేశానికి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచు తాయి.తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. పర్యావరణ ఆధారిత వ్యాపారాలు అనేవి, పర్యావరణ అనుకూల వ్యాపా రాలు, శుద్ధమైన ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా బైడెన్- హారిస్ పాలన ఆర్థిక విస్తరణకు మరింత అవకాశాలు ఇవ్వ వచ్చు.ముఖ్యంగా శుద్ధమైన ఇంధనరంగాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే,టారిఫ్‌లు,వాణిజ్య అనుమతులు స్థితి చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం కింద, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల్లో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇది భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతులపై నెగిటివ్ ప్రభావం చూపవచ్చు. అయితే, ట్రంప్ చైనా పట్ల వ్యతిరేక విధానం కొనసాగితే, భారతదేశానికి ప్రత్యామ్నాయసరఫరాదారు అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లో చైనాతో పోటీ చేసే ఉత్పత్తుల్లో. రక్షణ రంగంలో భారతదేశం అమెరికా నుండి పరికరాలు కొనుగోలు చేయటంవలన ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయి. ఇది భారతీయ వ్యాపారులకు, ఉత్పత్తులకు అమెరికాలో మరింత అవకాశాలను తెరిచి పెట్టవచ్చు. ●

## అక్రమ కట్టడాలను కూల్చివేసిన పోలీసు, మున్సిపల్ సిబ్బంది

**ఒంగోలు, ప్రభాతవార్త**



ఒంగోలు నగరంలోని కర్నూలు రోడ్డు పొగాకు బోర్డు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ముందు గుడిసెలు వేసుకున్న వారిని గురువారం ఉదయం పోలీసులు, మున్సిపల్ అధికారులు ప్రొక్లైన్ సహాయంతో పడగొట్టారు. సుమారు వంద అక్రమంగా ఇళ్లు వేసుకున్న వాటిని తొలగించారు. రోడ్డు వెడల్పులో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. స్థానికులు మహిళలు మాత్రం తమకు 25సంవత్సరాల నుండి ఇక్కడే ఇళ్లు కట్టుకుని కాపురం ఉంటున్నామని, తమకు నోటీసులు ఇవ్వకుండానే ఇలా పడగొట్టడం ప్రొక్లైన్ తెచ్చి భయభ్రాంతులకు గురి చేయడం ఏమిటని అధికారులను మహిళలు ప్రశ్నించారు. తాము బుధవారం నాడే కోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకున్నామని పడగొట్టవద్దని చూపిస్తుండగా మా ఇళ్లు పడగొట్టడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఉన్న పలంగా ఇల్లు పడగొడితే తాము ఎక్కడికి పోవాలని, వర్షం వస్తుంటే మా పిల్లలు ప్రొక్లైన్‌లు పెట్టి కొట్టేస్తుంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికో లబ్ధి కోసం 25 సంవత్సరాల నుంచి ఇక్కడే కాపురం ఉంటున్న తమను కాలి చేయించడం ఏమిటని మహిళలు అధికారులను ప్రశ్నించారు. తాము ఇక్కడి నుంచి ఎక్కడికి పోమని, చావైనా, రేవైనా ఇక్కడే ఉంటామని ప్రొక్లైన్‌లకు అడ్డంగా కూర్చున్నారు. కొందరిని మహిళా కానిస్టేబుళ్లు బలవంతంగా పక్కకి తీసుకెళ్లారు. మాకు న్యాయం చేయాలంటూ మహిళలు ఆందోళనకు దిగారు.



## కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి మారేదెన్నడూ..?

**పెద్దదోర్నాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి అయినముక్కల- ఎడవల్లి మధ్యలో అధ్వాన్నంగా మారింది. ఈ జాతీయ రహదారిపై ప్రయాణం నరకం అవుతుంది. ప్రభుత్వం కోట్లు వ్యయం చేసిన ప్రయోజనం శూన్యము. ఈ వర్షాలకు రోడ్లు కూడా కోతకు గురయ్యాయి. నేషనల్ హైవే అధారిటి అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గతంలో తూతూమంత్రంగా మరమ్మత్తులు చేశారు. మహాశివరాత్రికి శ్రీశైలం వెళ్లే భక్తుల సౌకర్యార్థం ఈ జాఈయ రహదారికి ప్రతి ఏడాది రోళ్ల పెంట వద్ద నుండి మండల కేంద్రమైన పెద్దదోర్నాల వరకు ప్యాచింగ్ వర్కులు కూడా చేస్తారు. ఏమి చేస్తారో గుంతలు ఎలా పూడుస్తారో కాంట్రాక్టర్‌కు, ఆ రోడ్డు అధికారులకు దేవుడికి మాత్రమే తెలుస్తుంది. మరమ్మత్తులు ప్యాచింగ్‌లు చేసిన నెల రెండు నేలలకే తిరిగి గుంతలు ఏర్పడతాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాంట్రాక్టర్లు రోడ్లు నిర్మించేటప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉంటే ఇలా మరమ్మత్తులకు గురికావు. అధికారుల పర్యవేక్షణ లోపిస్తే యధారాజ తధాప్రజా అన్న చందంగా రోడ్లు మాటిమాటికి గుంతలు ఏర్పడి కంకర తేలుతూ వాహన ప్రయాణాలకు అసైకర్యం కలుగుతూనే ఉంటుంది. కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిలో ప్రతినిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దురదృష్టవశాత్తు జరగరానిదే జరిగితే పెద్ద ప్రమాదాలే జరుగుతాయి. ఈ రహదారిని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కర్నూలు- గుంటూరు జాతీయ రహదారిపై దృష్టి సారించి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## అంబేద్కర్ బౌద్ధ ధర్మ స్వీకారోత్సవం

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**




అంతర్జాతీయ బౌద్ధుల పండుగ అయిన అభిదమ్మ దినోత్సవం, అశోక విజయదశమి వేడుకలు సందర్భంగా ప్రకాశం బౌద్ధదమ్మ ప్రచారకుల పట్టణం నందు గురువారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ముందుగా ప్రకాశం భవనం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండతో నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ సిహెచ్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ ఈరోజు భారతదేశంలో ఉన్నటువంటి ఆర్థిక సామాజిక మతపరమైన ఇతర రాజకీయ సమస్యలకు ఏకైక పరిస్కారము బౌద్ధదర్మం అని తెలిపారు. ప్రపంచజ్ఞాని బహుముఖ ప్రజ్ఞాశాలైనటువంటి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎంతో దూర దృష్టితో ప్రపంచంలో ఉన్న మతాలన్నింటిని అధ్యయనం చేసి చివరికి ప్రపంచశాంతికి స్వమానవ సంక్షేమానికి బౌద్ధమే మూలాధారంగా ఉందని గుర్తుచేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు చుండూరి రంగారావు మాట్లాడుతూ 1956లో అశోక విజయదశమి రోజు డాక్టర్ అంబేద్కర్ బౌద్ధధర్మాన్ని స్వీకరించడమే కాకుండా ఏడు లక్షల మందిని ప్రేరేపించారన్నారు. అబేద్కర్ వాదులందరూ బౌద్ధ ధర్మాన్ని కచ్చితంగా స్వీకరించాలని చెప్పారు. కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు చావలి సుధాకర్‌రావు, ఎలక్ట్రికల్ ఇంజనీర్ సిహెచ్ సుధీర్, బిఎస్ఐ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఎ మహేష్‌నాగ, బిరాజేష్, ఆనంద్‌సాయి, దాసరి సుందరం, బుద్ధకోటి తదితరులు పాల్గొన్నారు.

## పండుగవాతావరణంలో పల్లెపండుగ వారోత్సవాలు

**- 40 లక్షలతో నిర్మించనున్న రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎరిక్షన్‌బాబు**

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**



పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా యర్రగొండపాలెం మండలం నర్సాపాలెం గ్రామంలో 20లక్షలు, చిన్నబోయలపల్లి గ్రామంలో 20లక్షలు రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డుల పనులకు యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు శంకుస్థాపన చేశారు. యర్రగొండపాలెం నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గ్రామసాధ్యిలో తీసుకున్న తీర్మాణాలతో ఈ పనులను ప్రారంభించినట్లు ఎరిక్షన్‌బాబు తెలిపారు. రాబోయే రోజుల్లో నియోజక వర్గంలో మరిన్ని రోడ్లను వేసి ప్రజల సౌకర్యార్థం రోడ్ల సమస్య లేకుండా చేస్తామని ఎరిక్షన్‌బాబు తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ నమోదుపై విస్తృత స్థాయి సమావేశం

**చీరాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



చీరాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదుపై విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య అధ్యక్షత వహించి మాట్లాడారు. సభ్యత్వం తీసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సజ్జా హేమలత, చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం, చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు బొగ్గుల పార్ధసారది, క్లష్టర్ ఇన్‌ఛార్జీలు, హౌస్ మ్యాపింగ్ చేసిన బూత్ ఇన్‌ఛార్జీలు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# ప్రకాశం



వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

## కష్టకాలంలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి- మంత్రి గొట్టిపాటి

**అద్దంకి రూరల్ అక్టోబరు 17 ప్రభాతవార్త,**



ప్రజల కష్టకాలంలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యంతో బాదపడుతున్న శస్త్ర చికిత్స చేయించుకున్న 8 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి రవికుమార్ సిఫార్సు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధినుండి రు.9,15,344లు ను లబ్దిదారులకు అందజేశారు. అదేవిధంగా నూజేళ్లపల్లి కి చెందిన బోడ కొండాకు ముందస్తు వైద్యఖర్చుల నిమిత్తం రు.12 లోల ఎల్ఓసీ ని కూడా అందజేశారు.

## మహర్షిగా ఎదిగిన వాల్మీకి సదాచిరస్మరణీయులు

**- రాష్ట్ర మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఆటవిక జీవితాన్ని వదిలి మహర్షిగా ఎదిగిన వాల్మీకి సదాచిరస్మరణీయులని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖామాత్యులు డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. గురువారం ప్రకాశం భవనంలో ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు అధ్యక్షతన జరిగిన వాల్మీకి జయంతి వేడుకలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ నూకసాని బాలాజీలతో కలిసి ఆయన పాల్గొన్నారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి వీరు పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీలకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవన ప్రమాణాలు పెరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ దిశగా ఆయా కార్పొరేషన్లకు విధులు ఇచ్చి బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రజా సేవలో రాణించేలా రాజకీయంగా రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు తెలిపారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కూడా తీసుకువస్తున్నామని చెప్పారు. బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటున్నట్లు స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ మనిషి ప్రవర్తన ఏ విధంగా ఉండాలో, అధికారులు, పాలకులు ఏ విధంగా వ్యవహరించాలో వాల్మీకి తెలియజేశారని కొనియాడారు. ఈ విలువలను భావితరాలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. ఒంగోలులోని బాలికల హాస్టల్‌కు రెండో ఫ్లోర్ కూడా మంజూరు చేశామన్నారు. సుజాత, బాలాజీ మాట్లాడుతూ ప్రతిభకు వెనుకబాటుతనం అడ్డుకాబోదని అన్నారు. బీసీల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఆయా వర్గాలకు మంత్రి పదవుల కేటాయింపుతో పాటు రక్షణ చట్టం కూడా ఇందుకు నిదర్శమన్నారు. జనార్ధన్‌రావు మాట్లాడుతూ నైతిక విలువలకు, కుటుంబ బంధాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ రామాయణం రాసిన వాల్మీకిని మనందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బీసీ వర్గాలకు అవసరమైన భవనాలను జిల్లా కేంద్రమైన ఒంగోలులో నిర్మించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. బీసీ సంఘాల నాయకులు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణారావు, బంకా చిరంజీవి, సుధాకర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ వాల్మీకి ప్రతిభను కొనియాడారు. బీసీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, గిరిజన సంక్షేమ అధికారి జగన్నాధరావు, దివ్యాంగుల సంక్షేమ అధికారి అర్చన, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కూటమి పాలనలో గ్రామ పంచాయితీలకు పూర్వవైభవం







**- దీపావళి నుండి ఉచిత గ్యాస్ పథకం అమలు**

**- రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**అద్దంకి రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త**

కూటమి పాలనలో గ్రామ పంచాయితీలకు పూర్వ వైభవం తీసుకు వస్తున్నట్లు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పల్లెపండుగ, పంచాయితీ వారోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం అద్దంకి మండలం మోదేపల్లి గ్రామంలో జరిగిన కార్యక్రమానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.పల్లె అభివృద్ధి పనులలో భాగంగా మహత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం లో మంజూరైన రు.30 లక్షల వ్యయం కాగల 800 మీటలర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసి న మంత్రి రవికుమార్ శంకుస్థాపన చేశారు.అనంతరం గ్రామస్తుల నుండి వచ్చిన వనతులను స్వయంగా ఆపరిశీలించిన మంత్రి గొట్టిపాటి అధికారులకు ప్రాధాన్యతా క్రమంలో ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పలువురు సామాజిక పింఛన్లు మంజూరుచేయించాలని విజ్ఞప్తిచేయగా మంత్రి మాట్లాడుతూ జనవరి నెలనుండి నూతన పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.అర్హులైన ప్రతిపేదవానికి తమ సొంత ఇంటికల నెరవేర్చడమే తమ లక్ష్యమన్నారు. గృహనిర్మాణాలు చేపట్టిన ప్రతి ఒక్కరికి వారి బ్యాంకు ఖాతాలో రు.1 లక్ష ప్రభుత్వం జమచేస్తుందని తెలిపారు. జగన్‌రెడ్డి పాలనలో పంచాయితీలను నిర్వీర్యం చేయడమే కాక ఎక్కడా ఒక్క రోడ్డుకు ఒక్క తట్ట మట్టికూడా వేయలేదన్నారు. తిమ్మాయపాలెం నుండి ఇలపావులూరు వరకు రోడ్డు మరమ్మత్తులకు రు.70 లక్షలు మంజూరు చేయడంజరిగిందన్నారు.దీపావళి నుండి అర్హులైన మహిళలకు ఉచితంగా ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఇచ్చే పథకానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. గ్రామాలలో సీజనల్ వ్యాదులు ప్రభలకుండా పారిశుద్య సిబ్బంది పనిచేయడంతో పాటు గ్రామ పంచాయితీలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జగన్ పాలనలో పంచాయితీ సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మిగిల్చిందన్నారు. పంచాయితీ ఖాతాల్లో ని 15వ ఆర్ధిక సంఘం నిధులన్నీ లాగేసుకుని గ్రామాల్లో కనీస సామాజిక అవసరాలైన వీధిలైట్లు, ముగురు కాల్వల పూడిక తీత లాంటి పనులకు కూడా ఇబ్బందులు తలెత్తేలా చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆద్వర్యంలో సర్పంచులకు తగిన గౌరవం ఇస్తూ పంచాయితీలకు వచ్చే నిధులన్నీ నేరుగా పంచాయితీల ఖాతాలకు జమ చేయించడం జరిగిందన్నారు. కూటమి పాలనలో రా ష్ట్రం, అద్దంకి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. అద్దంకి నియోజకవర్గంలో రు.40 కోట్ల విలువైన పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గత జగన్ పాలనలో సీఎం రిలీఫ్ ఫండ్‌ను కూడా మరుగున పెట్టిందన్నారు. అనారోగ్యంతో బాదపడుతున్న పేదలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా 7 మమీలు అమలు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే అవ్వాతాతల పించను సొమ్ములను నెలకు రు.4 వేలకు పెంచడం జరిగిందన్నారు.ఉద్యోగులకు మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. పేదలకు కడుపు నిండా పట్టెడు అన్నం అందే విధంగా అన్నా క్యాంటిన్లను ప్రారంభించి రు.5లకే బమోజన వసతి కల్పించినట్లు తెలిపారు. జగనరెడ్డి ప్రచార పిచ్చికి రీసర్వే అంటూ భూమి సరిహద్దురాళ్లకు కూడా తన బొమ్మలు వేయించి రు.700 కోట్లు దుర్వినియోగం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమినాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## సర్కారు మద్యం దుకాణాల్లో 2.50 కోట్ల రూపాయలు స్వాహా

**ఒంగోలు, ప్రభాతవార్త**

**- కంచే చేను మేసిన వైనం**

**- ఎక్సైజ్ సిబ్బందిపైనే అనుమానాలు**

**- ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న నేతృత్వంలో విచారణ**



కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక ఊడినట్లు ప్రైవేటు మద్యం దుకాణాల వలన ప్రభుత్వానికి ఆదాయం ఉండదని గత ప్రభుత్వం తీసుకువచ్చిన మద్యం పాలసీ అక్రమాలకు ఆర్థిక వనరులా మారింది. ఒంగోలు నగరంలోని ప్రభుత్వ మద్యం దుకాణాల్లో జరిగిన అవినీతి అక్రమాలు ప్రస్తుతం ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండటమే ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఒంగోలు నగరంలోని మద్యం దుకాణాలు రిటైల్ అవుట్‌లెట్‌లో సుమారు 2.5 కోట్ల మేర నగదు లావాదేవీలను అక్రమాలకు పాల్పడినట్లు బహిర్గతమైంది. తమను మోసం చేసి ఎక్సైజ్ కానిస్టేబుళ్లు ఈ అవకతవకలకు పాల్పడినట్లు మద్యం దుకాణ సిబ్బంది ఇటీవల జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగు చూసింది. ఒంగోలు నగరంలో 18మద్యం దుకాణాలు, రెండు అవుట్‌లెట్‌లు ఉన్నాయి. వీటిలో జరిగే మద్యం అమ్మకాల పక్రియకు సంబంధించి ఒక ఎస్సై, ఒక సీఐ మరో హెడ్‌కానిస్టేబుల్, అప్పటి సెబ్ తరుపున పర్యవేక్షణ అధికారులుగా ఏర్పాటు చేయబడ్డారు. మద్యం డిపోల నుంచి వచ్చిన తరువాత స్కాన్ చేసిన తరువాతనే దుకాణాల నుండి మద్యాన్ని అమ్మాల్సి ఉంటుంది. అయితే ఎటువంటి స్కాన్ చేయకుండా ప్రభుత్వ మద్యం దుకాణాల్లోని మద్యాన్ని ప్రైవేటు బార్లకు తరలించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంలో పర్యవేక్షణ అధికారిగా నియమించబడ్డ హెడ్‌ఎక్సైజ్ కానిస్టేబుల్ పాత్ర ఎక్కువగా ఉన్నట్లు అధికారుల విచారణలో బయటపడ్డట్లు సమాచారం. దుకాణ సిబ్బంది కూడా సదరు కానిస్టేబుల్ చెప్పినట్లు తాము నడుచుకున్నామని, అయితే మద్యానికి సంబంధించి నగదును బ్యాంకులో జమ చేయకుండా కానిస్టేబుల్ స్వాహా చేసిన విషయాన్ని తాము ఆలస్యంగా గుర్తించామని, సదరు కానిస్టేబుళ్లపై చర్యలు తీసుకుని తమను రక్షించాలంటూ ఇటీవల ఎస్పీ దామోదర్‌ను వేడుకోవడం జరిగింది. అయితే అంత ధైర్యంగా కానిస్టేబుల్ ప్రభుత్వ సొమ్మును బ్యాంకులో జమ చేయకుండా స్వాహా చేయడం వెనుక కొందరు ఎక్సైజ్ అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారి అండదండలతోనే అతను అంత ధైర్యంగా చేయగలిగాడని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. మరోవైపు దుకాణ సిబ్బంది కూడా సందట్లో సడేమియాగా కానిస్టేబుల్ వ్యవహారం తెలిసాన కూడా ఇంత వరకు ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడం కూడా అధికారులు తప్పుగా పరిగణిస్తున్నట్లు సమాచారం. తీరా విషయం బయటకు పొక్కడంతో నెపం మొత్తం కానిస్టేబుల్ మీదకు నెట్టేందుకు ప్రయత్నించారనే వ్యాఖ్యలు కూడా ఉన్నాయి. ఈ నగదు జమ చేయకపోగా రిటైల్ అవుట్‌లెట్‌ను తాళాలు వేసి లేకపోతే కాల్చి వేసి తమను వెళ్లిపొమ్మను కానిస్టేబుల్ బెదిరించాడని వారు చెప్పినట్లు సమాచారం. అందుకు కొందరు దుకాణ సిబ్బంది నిరాకరించడంతో ప్లాన్ ఫెయిల్ అయినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఎక్సైజ్ అధికారుల నిర్లక్ష్యం కూడా కొట్టిపారేయలేం. కోట్ల రూపాయలు మేర గోల్‌మాల్ జరుగుతున్నా ఇప్పటి వరకు అదెందుకు గుర్తించలేకపోయారన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. మద్యం దుకాణాలకు ఇన్‌ఛార్జీగా ఉన్న కానిస్టేబుల్ రోజువారి నిల్వలను లెక్కవేసుకుంటూ ఏ రోజు నగదు ఆ రోజు బ్యాంకులో జమ చేస్తున్నారా లేదా అనే విషయాన్ని ఎక్సైజ్ అధికారులు ఎందుకు గుర్తించలేకపోయారో అర్థం కావడం లేదు. వారానికి ఒక సారి తనిఖీ చేయాల్సిన ఎస్సై, 15 రోజులకు ఒక సారి నిల్వలను తనిఖీ చేయాల్సిన సీఐ ఏమి చేస్తూ వచ్చారో కూడా విచారించాల్సిన అవసరం ఉంది. ఒక సాధారణ ఎక్సైజ్ కానిస్టేబుల్ ఈ విధంగా ప్రభుత్వ సొమ్మును జమ చేయకుండా కొన్ని నెలలుగా తప్పించుకుంటున్నప్పటికి ఎక్సైజ్ అధికారులు ఎందుకు గుర్తించలేకపోయారో కూడా పలు అనుమానాలకు తావిస్తుంది. ఇందులో కోట్ల కుంభకోణంలో కొందరి అధికారుల పాత్ర ఏమైనా ఉంద అనే దానిపై కూడా విచారణ జరగాల్సి ఉంది.

### ఆర్డీఓ నేతృత్వంలో విచారణ కమిటీః

ఒంగోలు నగరంలోని రెండు అవుట్‌లెట్ మద్యం దుకాణాల్లో జరిగిన వ్యవహారంపై ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న నేతృత్వంలో ప్రత్యేక విచారణ కమిటీని జిల్లా జాయింట్ కలెక్టర్ ఏర్పాటు చేశారు. అయితే కొందరు ఎక్సైజ్ సిబ్బందిని కమిటీని కూడా తప్పుదోవ పట్టించేలా నగదు వ్యవహారాన్ని పూర్తిగా దుకాణ సిబ్బందిపై నెట్టేందుకు కొందరు ఎక్సైజ్ అధికారులు, కొందరు రాజకీయ నాయకుల ద్వారా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ఇంతటి అవకతవకలకు కారణమైన ఎక్సైజ్ కానిస్టేబుల్ తాలూకా పోలీసు స్టేషన్‌లో విచారణ జరుగుతుండగా అతను అక్కడి నుండి వెళ్ళిపోయినట్లు సమాచారం. మద్యం దుకాణాల సిబ్బందిని మాత్రం విచారణ చేస్తున్నారు. పోలీసులు ఎక్సైజ్ కానిస్టేబుల్ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం. ఈ విషయంపై తొలుత విచారణకు హాజరైన సదరు హెడ్ కానిస్టేబుల్ ప్రస్తుతం అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. ఈ విషయమై ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ ఖాజామొహిద్దిన్‌ను వివరణ కోరగా ఒంగోలులోని లిక్కర్ మాల్స్‌లో నిధులు గోల్‌మాల్ జరిగిన మాట వాస్తవమేనన్నారు. ఈ విషయమై విచారణ జరుపుతున్నామని పూర్తి స్థాయిలో నిజాలు రాబట్టిన తరువాత సమాచారం ఇస్తామని తెలిపారు. హెడ్‌కానిస్టేబుల్ కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని ఆయన అందుబాటులోకి వచ్చిన తరువాతనే నిజనిజాలు బయటకు వస్తాయని ఆయన తెలిపారు.

## కార్యదర్శి అరవిందను సన్మానించిన సర్పంచ్ అల్లూరి రాగమ్మ, ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్

**పామూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పామూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా కనిగిరి మండలం చల్లగిరిగల నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి విచ్చేసి బాధ్యతలు స్వీకరించిన జీవీ అరవిందారెడ్డిని సర్పంచ్ అల్లూరి రాగమ్మ, యువ నేత, ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్‌లు గురువారం సాయంత్రం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. సమస్యల పరిష్కారంలో సమన్వయంతో కలిసి పని చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఆయన కోరారు. వార్డు మెంబర్లు మాట్లాడుతూ మంచినీటి సమస్య కొన్ని ప్రాంతాల్లో ఉన్నందున బోర్లు వేయాలని, అదే విధంగా సైడు కాలువలు నిర్మించి పారిశుధ్యం నిర్వహణకు అధిక ప్రాధాన్యమివ్వాలని కోరారు. పాలకమండలి సభ్యుల ఆమోదంతో ప్రజోపకార్యక్రమాలు చేపడతానని, 18 వార్డుల్లో గల ప్రజలకు పూర్తిగా అందుబాటులో ఉండి తాను చేయగలిగిన పనులను ప్రాధాన్యత క్రమంలో చేయిస్తానని అరవిందరెడ్డి హామీఇచ్చారు. కార్యదర్శిని సన్మానించిన వారిలో ఓగూరి ఏడుకొండలు, జాజం శ్రీరాములు, పోకూరి బాల, షేక్ నాయబ్ రసూల్, 15వ వార్డుమెంబరు షేక్ జిలాని భాషా తదితరులు ఉన్నారు.

## బార్బర్ షాపులోకి వర్షపు నీరు

**టంగుటూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



గత నాలుగు రోజులు నుండి రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు టంగుటూరులోని బస్టాండ్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహం సమీపం వద్ద గల బార్బర్ షాపులోకి వర్షపు నీరు ఫుల్‌గా చేరి గత ఐదు రోజుల నుండి ఉపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్నట్లు యజమాని బార్బర్ నిర్వాహకుడు టంగుటూరి హరి ఆవేదనతో ఆందోళన చెందుతూ గురువారం విలేకర్లకు తన ఆవేదనను వ్యక్తం చేశాడు. ప్రభుత్వం, అధికారులు స్పందించి షాపులు పరిశీలించి తగు ఆర్థిక సహాయం చేయాలని అధికారులను, ప్రభుత్వాన్ని ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ వేడుకుంటున్నాడు. గత ఐదు రోజుల నుండి ఎలాంటి ఉపాధి లేకుండా ఉంటున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. వర్షపు నీరు వలన షాపులోని ఫర్నీచర్, మిషన్స్ అన్ని నీళ్లల్లో చిక్కుకుని పూర్తిగా దెబ్బతిన్నాయని, వర్షపు నీటి వల్ల సుమారు రూ.3లక్షలు పైగానే నష్టపోయినట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. వెంటనే మండల, జిల్లా స్థాయి అధికారులు స్పందించి షాపును పరిశీలించి తగు సహాయం చేయాలని అధికారులను చేతులెత్తి వేడుకుంటు అభ్యర్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## ప్రసన్నాంజనేయునికి ఘనంగా లక్ష తమలపాకుల అర్చన

**బల్లికురవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ప్రసిద్ది పుణ్యక్షేత్రం సింగరకొండ క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారికి గురువారం అశ్వయుజ శుద్ధ పూర్ణిమ రేవతి నక్షత్రం సందర్భంగా లక్షతమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాత:కాల సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ, తదుపరి వేదపండితులు, అర్చకులు ఉభయదాతలు, వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక స్వామి వారికి, సుబ్రహ్మణ్యస్వామి వారికి జీవధ్వజ ఉష్ట్రవాహనానికి నారికేళపల సమర్పణ తదుపరి గణపతి పూజ, ఋత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు, అర్చకులు, లక్షతమపాలకుల పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన, పంచహారతులు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమర్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు, యశోద దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం పండితుల అర్చకులు ఉభయదాతలను భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులకు ఏవిధమైన అసైకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి, సహాయ కమీషనర్ ఎం.తిమ్మానాయుడు తెలియజేశారు.

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: ఎంపీపీ


**బల్లికురవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం చేపట్టిందని ఎంపీపీ బడుగు శ్రీ లక్ష్మీ అన్నారు. మండలంలోని ముక్తేశ్వరం, వైదన గ్రామాల్లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ముక్తేశ్వరం గ్రామంలో ఎంపీడీఓ కుసుమకుమారి గోమాతకు పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 13324 గ్రామాల్లో ఒకే రోజు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల కార్యక్రమం చేపట్టి ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులు లక్ష్యంగా పల్లె పండుగ శ్రీకారం చుట్టుకుందన్నారు. ప్రతి ఇంటి ముంగిట సిమెంటు రోడ్డు లక్ష్యంగా 3000 కిలోమీటర్లు పల్లె పండుగలో సీసీ రోడ్డు నిర్మాణాలు జరగనున్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న పల్లె పండుగపంచాయతీ వారోత్సవాలు ప్రతి పల్లెలోనూ పండుగను తీసుకొస్తాయనటంలో ఏ మాత్రం సందేహం లేదన్నారు. ఈ సందర్భంగా సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుసుమకుమారి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పంచాయతీ వారోత్సవాల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలంతా తమ గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా ముందుకు కదలాలన్నారు. ఏఈ మాధవరెడ్డి, పార్టీ అధ్యక్షులు కొండేటి ఇజ్రాయిల్, అట్లూరు నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు కరణం ఆశీర్వాదం

**బల్లికురవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని చెన్నుపల్లి గ్రామానికి చెందిన ఏల్చూరి రవీంద్ర బాబు కుమారుడు అశోక్, అఖిల వివాహం బొప్పూడిలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి కళ్యాణ మండపంలో జరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో చీరాల మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట చెన్నుపల్లి సర్పంచ్ ఏల్చూరి శివపార్వతి హరిబాబు, గోరంట్ల వెంకటేశ్వర్లు, సత్యం, గోరంట్ల రవి, కందుల సాంబయ్య, మాదల శ్రీమన్నారాయణ, చల్లగుండ్ల కోటి స్వామి, యాగంటి ఆదిబాబు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మేదరటమెట్లలోని ఎస్‌బీ కళ్యాణ మండపంలో ఓగూరి సుధాకరరావు కుమారుడు నాగార్జున, భారతీల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## గాయని పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభారాజ్‌కు ఘన సన్మానం

**చీమకుర్తి(సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



ప్రముఖ ఆధ్యాత్మిక గాయని పద్మశ్రీ అవార్డు గ్రహీత శోభారాజ్‌ని హైదరాబాద్‌లో వారి అన్నమాచార్య భవన వాహినిలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ముస్లిం జేఏసీ చైర్మన్, ఏ9 టీవీ ఫౌండర్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా భాషా, ఏపీ బీజేపీ బిల్డింగ్ వర్కర్స్ సెల్ రాష్ట్ర కమిటీ సభ్యులు గుండా శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంవీ సత్యనారాయణలు ఉన్నారు. ఈ సందర్భంగా త్వరలో చీమకుర్తిలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ రామదూత స్వామివారి కార్యక్రమలో వీరు భక్తి గాన కచేరి చేయాలని కోరి ఆహ్వానించగా తప్పకుండా వస్తామని శోభారాజ్ తెలపడంపై సంతోషం వ్యక్తం చేశారు.

## అయ్యప్పలకు వసతులు కల్పించడమే ఏబీఏపీ ప్రచార సభ లక్ష్యం

**మర్రిపూడి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**





రాష్ట్రాల నుండి వచ్చే అయ్యప్ప స్వామి భక్తులకు వసతులు కల్పించడమే లక్ష్యమని అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షునిగా సీహెచ్ శంకరాచార్య గురుస్వామి అన్నారు. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ జాతీయ విభాగం వారి ఆధ్వర్యంలో గురువారం విశాఖపట్నం డైమండ్ పార్కు దగ్గర శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా శంకర మఠంలో జరిగిన సర్వసభ్య గురుస్వాముల సమావేశంలో జాతీయ అధ్యక్షులు కే.అయ్యప్ప దాస్ ముఖ్యఅతిధిగా పాల్గొని ఆయన అధ్యక్షతన ఏబీఏపీ రాష్ట్ర అధ్యక్షునిగా శంకరాచార్య గురుస్వామిని ఏకరగీవంగా ఎన్నుకున్నారు. ఇప్పటి వరకు పని చేస్తున్న అధ్యక్షులను అనివార్య కారణాల చేత ఏబీఏపీ జాతీయ విభాగం కమిటీ రాష్ట్ర అధ్యక్షులుగా విశాఖపట్నం నివాసి ఆదిమోహన్‌రెడ్డి రాజీనామా చేయడం వలన ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షునిగా పని చేయుచున్న ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణ నివాసి అయిన శంకరాచార్య గురుస్వామిని అధ్యక్షునిగా పూర్తి బాధ్యతలను అప్పగించినట్లు జాతీయ అధ్యక్షులు కే.అయ్యప్ప దాస్ ప్రకటించారన్నారు. ఈ నియామకంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేళ ఈ 5 రాష్ట్రాలకు చెందిన జాతీయ సభ్యులు, రాష్ట్ర సభ్యులు అందరూ పాల్గొని ఏకగ్రీవంగా నిర్ణయించి సభలో ఆమోదం మేరకు ఎన్నిక జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన శంకరాచారి గురుస్వామి మాట్లాడుతూ శబరిమలకు వెళ్లే అయ్యప్ప భక్తులకు అన్నప్రసాదం అందించాలని స్ఫూర్తితో ఏపీ కుటుంబ సభ్యులు, అయ్యప్ప భక్తుల అందరి సహాయ సహకారాలతో ఎరుమెలి నుండి శబరిమలకు వెళ్లే దారిలో గల నీలక్కల్ (శబరిమల శివ టెంపుల్)కు 5 కి.మీ దూరంలో గల నారాయణ్‌తోడు అను ప్రాంతంలో అన్నదాన మందిరం కోటిన్నర రూపాయల వ్యయంతో శాశ్వత నిర్మాణం చేస్తున్నామన్నారు. ఈ ఏడాది కార్తీక మాసంలో వచ్చే నెల 15వ తేదీ నుండి అన్నప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభం చేస్తున్నామని అన్నారు. శబరిమల దేవస్థాన క్యాలెండర్ ప్రకారం శబరిమల దేవాలయంతెరిచిఉన్న అన్ని పర్వ దినంలో ఉచిత నివాస, వసతి, వాహన పార్కింగ్ మూడు పర్యాయాలు అన్న ప్రసాదం అందించాలనే లక్ష్యంతో తలపెట్టే ఈ మహత్తర కార్యక్రమానికి సహాయ సహకారాలను అందించాలని అభ్యర్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏబీఏపీ జాతీయ అధ్యక్షులు కే.అయ్యప్ప దాస్ అమృత హస్తాలతో శ్రీ శంకర్ మఠంలో ఒక అన్నదాన భవన నిర్మాణ కరపత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర మఠం కార్యదర్శి శ్రీఅచ్యుత, ఏబీఏపీ సహాయ కార్యదర్శి నాగార్జున, అయ్యప్ప స్వామి దేవస్థాన తంత్రి ప్రవీణ్ నంబూద్రి, ఎన్ఈసీ మెంబర్ పిట్టా శ్రీహరి, శబరిమల ఇన్ఫర్మేషన్ సెంటర్ విశాఖ ఆఫీసు ఇన్‌ఛార్జ్ సతీష్, వివిధ జిల్లాల జాతీయ సభ్యులు, సీనియర్ గురుస్వాములు పాల్గొన్నారు.

## పన్నూరు, వల్లాయపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం

**మర్రిపూడి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మర్రిపూడి మండలం పన్నూరు, వల్లాయపాలెం రెండు గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి వెంకటేష్ మాట్లాడారు. కంది పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అధిక వర్షాల దృష్ట్యా పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు నీరు తీసివేయాలని, ఒక లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు పిచికారి చేయాలని చెప్పారు. ఎండుతెగులు నివారణకు నివారణకు ఒక గ్రామ్ కార్బన్ డిజైమ్ కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అనంతరం కంది, ఇతర పంటల చీడ పీడ తగు నివారణ చర్యలు కరపత్రాలను పంపిణీ చేశారు. రబీ 2024 సీజన్ సంబంధించిన శనగ విత్తనాలు కొరకు ముందుగా రైతు సేవా కేంద్రం వద్ద అగ్రికల్చర్ అసిస్టెంట్లు చేత రిజిస్ట్రేషన్ చేయించుకోగలరని తెలిపారు. అలాగే వ్యవసాయ, అనుబంధ శాఖలు వారు కూడా సంబంధించిన సమాచారం రైతులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కే.రవిచంద్రరెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పండ్ల తోటలను పరిశీలించిన ఎంపీడీఓ

**మర్రిపూడి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



సన్నచిన్నకారు రైతులు పండ్ల తోటలను వినియోగించుకోవాలని రైతులకు సూచించిన ఎంపీడీఓ ఎన్.జగదీష్ గురువారం నాడు మర్రిపూడి గ్రామంలో పండ్ల తోటలు నాటుకున్న వనుకూరి నరసింహారావు పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారా నాటుకున్న బత్తాయి మొక్కలను ఎంపీడీఓ ఎన్.జగదీష్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల వల్ల మొక్కలు భాగా ఎదుగుతాయని, మొక్కల చుట్టూ పాదులు తీసుకుని నీళ్ల నిలబడే విధంగా చర్యలు తీసుకోవాలని, సేంద్రియ ఎరువులను వాడుకొని రుచికరమైన పండ్లను కొనుగోలుదారులకు ఇవ్వాలని రైతుకు సూచించారు. మర్రిపూడి మండలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటలు పెంచుకోవడానికి ఆసక్తి గల సన్నా చిన్న కారు రైతులు ముందుకు వచ్చి ప్రభుత్వం కల్పించే సబ్సిడీని పొందాలని రైతులకు తెలిపారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో పరిపాలన అనుమతులు తీసుకున్న రైతులు వెంటనే గుంతలు తీసుకొని మొక్కలు నాటుకోవాలని రైతులను కోరారు. పండ్ల తోటలను పరిశీలించిన వారిలో ఏపీవో గడ్డం రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ కే.మోహన్‌రావు, బీఎఫ్‌టీ కే.బాబు, పి.చిన్నబాబు పాల్గొన్నారు.

## డ్వాక్రా వీఓఏలకు ఆరోగ్యం పట్ల అవగాహన

**సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



నిజాం ఫిజియోథెరపి ఇనిస్టిట్యూషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో గురువారం సంత నూతలపాడులో మండల డ్వాక్రా వీఓఏలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు రాజశేఖర్, రాంజీ గోవిందా, వీఓఏలకు ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వెలుగు ఏపీఎం బాబురావు, సీసీలు, వీఓఏలు పాల్గొన్నారు.

## గుండ్లకమ్మ నదిలో ఈతకు వెళ్లిన యువకుడు బ్రహ్మనాయుడు మృతి

**మద్దిపాడు(సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**

గుండ్లకమ్మ నదిలో ఈత కోసం దిగిన గంగిశెట్టి బ్రహ్మనాయుడు(31) అనే వ్యక్తి ప్రవాంహంలో కొట్టుకుపోయారు. ఇటీవల కురిసిన వర్షాలకు నదిలోకి ప్రవాహం పెరిగింది. ఈ నేపథ్యంలో గురువారం తన స్నేహితులతో కలిసి మద్దిపాడు మండలం రాచవారిపాలెం గ్రామంలో ఈత కోసం బ్రహ్మనాయుడు నదిలోకి దిగారు. ఈ క్రమంలో ఈత కోసం బ్రహ్మనాయుడు నదిలోకి దిగారు. ఈ క్రమంలో అతడు ప్రవాహంలో కొట్టుకుపోయినట్లు స్థానిక రెవెన్యూ అధికారులు తెలిపారు. గాలింపు చర్యలు చేపట్టామన్నారు. బ్రహ్మనాయుడుకు భార్య మౌనిక(26), కుమారుడు సిద్దార్ధవర్మ(6) ఉన్నట్లు చెప్పారు. వర్షాల వల్ల నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు ఎవరు ఈత కోసం నదిలోకి దిగవద్దని అధికారులు సూచించారు. .

## నేటి నుండి పొగాకు సుర కొనుగోలు

**పొన్నలూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

నేటినుంచి పొగాకు సుర ఒకటో క్లస్టర్ నుండి నాల్గో క్లస్టర్ వరకు కొనుగోలు చేయడం జరుగుతుందని పొన్నలూరు టొబాకో సూపర్‌వైజర్ తెలిపారు. ఈ కొనుగోలు అనంతరం మిగతా క్లస్టర్లు కూడా సుర కొనుగోలు చేయడం జరుగుతుందని సూపర్‌వైజర్ తెలిపారు.

## నేడు పేర్నమిట్ట హైస్కూల్లో జిల్లా స్థాయి బాల్ సెలక్షన్స్

**సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట హైస్కూల్ ప్రాంగణంలో ఈనెల 18న శుక్రవారం సాయంత్రం మూడు గంటలకు జిల్లా స్థాయి స్త్రీ, పురుషుల షూటింగ్ బాల్ సెలక్షన్స్ జరగనున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొల్లా నారాయణరావు తెలిపారు. ఎంపికైన జట్టు అక్టోబర్ 20,21వ తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లా జట్టు తరుపున పాల్గొనున్నట్లు జిల్లా అధ్యక్షులు నారాయణరావు పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు వారి ఆధార్ కార్డు, టెన్త్ సర్టిఫికేట్స్ కాపీలతో హాజరు కావాల్సిందిగా కోరారు.

## భైరవకోనలో వైఎస్సార్‌సీపీ నాయకులు పూజలు

**సీఎస్‌పురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రం, పర్యాటక ప్రాంతం భైరవకోనకు గురువారం సందర్శకులు, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. క్షేత్రంలో జలపాతం ఉధృతి దృష్ట్యా ఆలయాల్లో సందర్శనకు, పూజలకు ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టి పరిమిత సంఖ్యలో దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా త్రిముఖ దుర్గాదేవి, భర్గలేశ్వర, కాలభైరవ, నగరేశ్వర ఆలయాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, వైస్ ఎంపీపీ భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, గూడపురెడ్డి రమణారెడ్డి, రామిరెడ్డి, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు బూచేపల్లి, దద్దాల ఆశీర్వచనాలు

**సీఎస్‌పురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని జంగంవారిపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కత్తులపల్లి నవీన్‌రెడ్డి హరితరెడ్డిల వివాహం మండల కేంద్రమైన సీఎస్‌పురం ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో బుధవారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా నూతన వధూవరులను కత్తులపల్లి నవీన్‌రెడ్డి, హరితరెడ్డిలను వారి వివాహానికి హాజరై పలువురు నాయకులు జడ్పీచైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి పలువురు ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు మేకల శ్రీనివాస యాదవ్, గుంటక తిరుపతిరెడ్డి, కస్తూరిరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనా వెంకటరెడ్డి, ముత్యాల నారాయణరెడ్డి, పాలుగుళ్ల మల్లిఖార్జునరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్‌రెడ్డి, బి.వెంకటయ్య, ముదుమాల నారాయణరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, గట్ల విజయభాస్కర్‌రెడ్డి, కే.రామిరెడ్డి, బైరెడ్డి తిరుపతిరెడ్డి, అంబటి కొండారెడ్డి, కే.వెంకటరత్నం, తోట అశోక్, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, పులి రామచంద్రారెడ్డి, చోడా రవిచంద్ర, గూడపురెడ్డి రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, వై.ప్రవీణ్, పలువురు పాల్గొన్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ - ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

**సీఎస్‌పురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



సీసీ రోడ్ల నిర్మాణంతో గ్రామాలకు మహర్దశ పట్టనుందని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సీఎస్‌పురంలో రూ.3కోట్ల ఉపాధి హామీ పథకం నిధులతో వేయనున్న 13 సీసీ రోడ్ల నిర్మాణంకు గురువారం ఆయన అధికారులు, స్థానిక నాయకులతో కలిసి భూమి పూజలో భాగంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో సీఎస్‌పురం మండలాన్ని అభివృద్ధి పథంలో ప్రథమ స్థానంలో నిలుపుతామన్నారు. రోడ్ల సమస్య పరిష్కారంతో పాటు మండలంలో శాశ్వత ప్రాతిపదికన తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కలిసిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాథరెడ్డి, ఎంపీడీఓ షేక్ ఖాదర్‌బి, ఏపీవో వాక్యవతి, సర్పంచ్ శ్రీరామ పద్మావతి, ఉప సర్పంచ్ పాముల నరసయ్య, పీఎస్‌వి బ్రహ్మానందరెడ్డి, జి.వాణి, నాయకులు కేవి రమణయ్య, సత్యనారాయణ, బొబ్బూరి రమేష్, మన్నెపల్లి శ్రీను, బందారు వెంకటాద్రి, ఎన్‌సీ మాలకొండయ్య, పునుగుపాటి రవికుమార్, షేక్ అబ్దుల్లా, వెంకటరెడ్డి, గెఋపుల శ్రీను, పలువురు పాల్గొన్నారు.

## అధిక వర్షానికి పైరు ఉరకెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**కురిచేడు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన వర్షానికి పైర్లన్నీ ఉరకెత్తే అవకాశం ఉందని ఉద్యానవన విస్తరణాధికారి ధనలక్ష్మీ పేర్కొన్నారు. గురువారం నాడు మండలంలోని ఆవులమంద, కల్లూరు, పడమరనాయుడుపాలెం, గంగదొనకొండ, పెద్దవరం తదితర గ్రామాల్లో ఉద్యాన పంటలను మిరప, బొప్పాయి తదితర పైర్లన్నీ పరిశీలించారు. ఉరకెత్తిన మొక్కలు వెంటనే తేరుకోవాలంటే ఒక లీటరు నీటికి పది గ్రాముల యూరియా, మరియు పది గ్రాముల పంచదార కలిపి ఆ ద్రావణాన్ని వారంలో రెండు సార్లు పిచికారి చేయాలన్నారు. మొక్కలు వడవడి తలలు వాల్చినట్లయితే లీటరు నీటికి ఐదు గ్రాముల మెగ్నీషియం సల్ఫేట్ కలిపిన ద్రావణం పిచికారి చేయాలని తెలిపారు. మొక్కలు తేరుకున్న తరువాత స్థూలపోషకాల మిశ్రమాన్ని ఐదు గ్రాములులీటరు నీటిలో, సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి వారంలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేయాలని పేర్కొన్నారు. బొప్పాడి పంట సాగు చేస్తున్న రైతులు కొత్తగా నాటిన మొక్కల వద్దకు మురుగునీటి వసతిని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయసహాయకులు మల్లిఖార్జున, తాటి అనిల్, ఆకుల రామాంజనేయులు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పొగాకు బ్యారన్ - సుమారు రూ.5లక్షలు నష్టం

**కొనకనమిట్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మండలంలోని రేగుమానిపల్లెలో గంటా రమణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలకు చెందిన పొగాకు బ్యారెన్ తుఫాన్ ప్రభావానికి కూలిపోయింది. గోడలు, రేకులు పడిపోయాయి. సుమారు రూ.5లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని, తిరిగి నిర్మించుకోవాలంటే ఐదు లక్షలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి గోడలు నాని కూలిపోయినట్లు బాధిత రైతులు వాపోతున్నారు.

## పీఆర్ఈఈ హరేరామకృష్ణ పార్థివ దేహానికి ఎమ్మెల్యే ఏలూరి నివాళి


**చిన్నగంజాం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

పంచాయతీ రాజ్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జాగర్లమూడి హరే రామకృష్ణ పార్థివదేహానికి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పూలమాల వేసి నివాళులర్పించారు. గురువారం ఆయన నివాసం పమిడిపాడులో పార్థివదేహాన్ని సందర్శించారు. ఆయన మరణం పట్లసంతాపం సానుభూతి తెలిపారు. ఆయన మరణం తీవ్ర విచారకరమన్నారు. నిబద్దత కలిగిన అధికారిగా మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారన్నారు. మంచి అధికారిణి కోల్పోవడం బాధాకరం అన్నారు. ఆయన మరణం కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. బుధవారం చిన్నగంజాంలో జరిగిన పల్లె పండుగ కార్యక్రమంలో సైతం పాల్గొన్నారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆయన పవిత్రి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## పది రూపాయల నాణెం చెల్లదని అపోహలు నమ్మవద్దు

### - యూనియన్ బ్యాంకు సీనియర్ మేనేజర్ లక్ష్మణ్

**చీమకుర్తి(సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



పది రూపాయలు నాణెం చెల్లదని జరుగుతున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని చీమకుర్తి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ రోడ్డు బ్రాంచ్ సీనియర్ మేనేజర్ పి.లక్ష్మణ్ పేర్కొన్నారు. ఆర్‌బీఐ నిబంధనల ప్రకారం పది రూపాయలు నాణెం చలామణిలో ఉన్నట్లు ఎల్లవేళలా తీసుకుంటామని మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు. ఖాతాదారులకు పది రూపాయలు నాణెలు కూడా అందజేస్తున్నామన్నారు. దీనిపై అపోహలను బ్యాంకు సీనియర్ మేనేజర్ లక్ష్మణ్ తెలిపారు.

# టపాసుల అక్రమ దందా ..?

*- కొనుగోలు చేసేది ఎక్కువ... జీఎస్టీ చెల్లించేది తక్కువ*

*- దొడ్డి దారిన సరుకు తెచ్చుకుంటున్న వ్యాపారులు - ప్రభుత్వానికి లక్షల్లో పన్ను ఎగవేత*

*- పట్టణం నడిబొడ్డులో ఫ్యాన్సీ గోదాముల్లో నిల్వ ఉంచి విక్రయం*

*- వ్యాపారులు గోదాముల తనిఖీ చేస్తే మరిన్నినిల్వలు బయటపడే అవకాశం*

**కనిగిరి, అక్టోబర్ 17 ప్రభాతవార్త**

టపాసుల పండుగ వస్తే కనిగిరిలో వ్యాపారులకు పండుగే. అక్రమ టపాసుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. టపాసులు విక్రయించే వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాల్సి న జీఎస్టీ పూర్తి స్థాయిలో చెల్లించకుండా దొడ్డిదారిన సరుకు తెచ్చుకుని పట్టణం నడిబొడ్డున ఫ్యాన్సీ గోదాంలో నిల్వ చేసుకుంటున్నారు. మరికొందరు వ్యాపారులు ఉత్తుత్తి జీఎస్టీతో వ్యాపారం కొనసాగిస్తున్నారు. కనిగిరిలో టపాసుల విక్రయానికి ప్రభుత్వ అనుమతి పొందిన వ్యాపారులు చాలా తక్కువ. అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ చేసి విక్రయించే వ్యాపారులు ఎక్కువ. దీంతో అక్రమ వ్యాపారులు జీఎస్టీ పన్ను చెల్లించకపోవడంతో ప్రభుత్వానికి లక్షల్లో ఆదాయం కోల్పోవాల్సి వస్తుంది. ప్రభుత్వ అనుమతులు లేకుండా పోలీసు నిబంధనలకు విరుద్ధంగా టపాసుల విక్రయాలు యధేచ్చగా సాగుతున్నాయి. కనిగిరిలో పలువురు ఫ్యాన్సీ దుకాణాల యజమానులు అక్రమంగా టపాసులను నిల్వ ఉంచి అమ్మకాలు జరుపుతున్నారు. ఫ్యాన్సీ దుకాణాల వ్యాపారులు గోదాంలో అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచి గుట్టుగా అమ్మకాలు జరుపుతుండటంతో ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఇటీవల పోలీసు అధికారులు వ్యాపారులను పిలిచి ప్రభుత్వ నిబంధనలు అనుగుణంగా అమ్మకాలు జరపాలని కౌన్సిలింగ్ఇచ్చిన వ్యాపారుల తీరు మారలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల జరిగిన వినాయక చవితి పండుగకి వ్యాపారులు అనుమతులు లేకుండా లక్షల్లో టపాసులు కొనుగోలు చేసి గోదాంలో నిల్వ ఉంచి అధిక ధలకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అదే తరహాలో దసరా, దీపావళి కూడా ముందస్తు అనుమతులు లేకుండానే లక్షల్లో టపాసులు కొనుగోలు చేసి గుట్టు చప్పుడు కాకుండా అమ్ముతున్నారని తెలిసిన సమాచారం. వ్యాపారులు ఇళ్ల నివాసాల మధ్య గోదాముల్లో టపాసులు నిల్వ ఉంచి విక్రయాలు జరుపుతుండటంతో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పోలీసులు, కమర్షియల్ టాక్స్ అధికారులు టపాసులను అనధికారికంగా నిల్వ ఉంచి విక్రయాలు జరిపైవ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, టపాసుల దుకాణాల గోదాములపై తనిఖీలు చేస్తే మరిన్ని విషయాలు వెల్లడవుతాయని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ

### - గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, అక్టోబర్ 17,ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలు అభివృద్ధి చేయడానికే పల్లె పండుగ ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం సాధించడం కోసమే పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లి, మురుగమ్మి పంచాయతీల్లోని జంగాలపల్లి, పీసీపల్లి గ్రామ పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నివాసం ఉంటున్న కుటుంబాలకు ఏడాదిలో కనీసం వంద రోజులు వేతన ఉపాధి మెరుగైన జీవనోపాధి కల్పన చేశామని చెప్పారు. పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘ నిధులనువిడుదల చేసిందని తెలిపారు. గత వైసీపీ పాలనలో ఐదేళ్లపాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోక అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని విమర్శించారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, రహదారులు వంటి కనీస మౌలిక సదుపాయాలకు నోచుకోకపోవడంతో ప్రజలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొన్నాయని చెప్పారు. పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీసీపల్లి మండలానికి సంబంధించి నేరేడుపల్లి పంచాయతీలో రూ.20లక్షలు మురుగుమ్మి పంచాయతీ పరిధిలోని జంగాలపల్లిలో రూ.15 లక్షలు పీసీపల్లి పంచాయతీలో రూ.1.90 కోట్లతో సిమెంటు రోడ్లు కాలువలు ఇతర పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు వివరించారు.

**శిథిలావస్థలో ఉన్న తహశీల్దార్ కార్యాలయం పరిశీలన:**

పీసీపల్లి తహశీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఓ మోస్తారు వర్షం కురిసినా కార్యాలయం మొత్తం కారుతుండటంతో గురువారం స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కార్యాలయాన్ని పరిశీలించి తక్షణమే కార్యాలయాన్ని పీసీపల్లి సచివాలయంలోకి మార్చాలని అధికారులను ఆదేశించారు. శాసనసభ్యులు ఉగ్ర వెంట మండల తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## పాలకులు దళితులను మోసం చేస్తున్నారు

**కనిగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఆంధ్రపాలకులు దళిత ఓట్లతో గద్దెనెక్కి వారిని విస్మరిస్తున్నారని దళిత హక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి పందిటి మోహన్ అన్నారు. గురువారం పేరంగుడిపల్లి దళిత కాలనీలో డీహెచ్పీఎస్ జెండాను బీకేఎంయు నియోజకవర్గ కార్యదర్శి జీపీ రామారావుతో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వాలు మారినా వారి ఆర్థిక పరిస్థితుల్లో ఎటువంటి మార్పు రావడం లేదని ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప వారి జీవన విధానంలో మార్పు రావడం లేదని అన్నారు. నేడు ఆంధ్ర రాష్ట్రంలో కులాల మధ్య మతాల మధ్య ప్రభుత్వాలు చిచ్చుపెట్టి చలిమంట కాసుకుంటున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నేలటూరి సల్మాన్, నేలపాటి సాల్మన్, నేలపాటి అబ్రహం, నేలటూరి దేవయ్య, నేలటూరి రమేష్, నేలటూరి అల్లూరమ్మ, గూడూరి కరుణమ్మ, నేలటూరి రమేష్, నేలటూరి అల్లూరమ్మ, గూడూరి కరుణమ్మ, మరియమ్మ, నేలటూరి మరియమ్మ, నేలటూరి వాణి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకుల్లో చోరీలు జరగకుండా గట్టి భద్రతా చర్యలుచేపట్టాలి

### - ఎస్సై తుళ్లూరి శ్రీరామ్

**కనిగిరి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ప్రభుత్వం రంగ బ్యాంకులు, ప్రైవేటు బ్యాంకుల్లో రాత్రులు చోరీలు జరగకుండా బ్యాంకు సిబ్బంది గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని ఎస్సై తుళ్లూరి శ్రీరామ్ అన్నారు. గురువారం కనిగిరి పట్టణంలో ఉన్న బ్యాంకు మేనేజర్లతో మాట్లాడారు. బ్యాంకుల్లో సీసీ కెమెరాలు పని చేసే విధంగా చూసుకోవాలన్నారు. బ్యాంకుల్లో ఏదైనా సంఘటన జరిగినప్పుడు అలారం మోగేలా చొరవ చూపాలన్నారు. ఏటీఎంలో బ్యాంకు లావాదేవీలు జరిగే సందర్భంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగినప్పుడు పోలీసు సిబ్బంది సాయం తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు గట్టి భద్రతా చర్యలు చేపడతామన్నారు.

## ఏజెంట్ లేనిదే జీవిత భీమా సంస్థ లేదు

### - బచ్చు వెంగలరావు గుప్తా

**కనిగిరి రూరల్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఏజెంట్ లేనిదే జీవిత భీమా సంస్థ లేదని సీనియర్ ఏజెంట్ బచ్చు వెంగలరావు గుప్తా అన్నారు. గురువారం కనిగిరి జీవిత భీమా సంస్థ కార్యాలయంలో సీకేవైసీని తీసేయాలని వెంగలరావు గుప్తా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గుప్తా మాట్లాడుతూ ఎల్ఐసీ ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్పొరేషన్ అన్నారు. దీనిలో ప్రధాన పాత్ర ఏజెంటేనని, ఏజెంట్ లేనిదే కార్యాలయంలో ఒక్క పని కూడా జరగదని జీవిత సత్యం అన్నారు. అలాంటి ఏజెంట్ వృత్తిని నిర్వీర్యం చేయడానికి ఆర్డీఏ కంకణం కట్టుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా సంస్థ యొక్క మార్కెటింగ్ అధికారులు భీమా వ్యవస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నూటికి 70శాతం మంది పల్లె ప్రాంతాలప్రజలు జీవిత భీమా చేయమన్నారు. 30 శాతం మంది మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు, సాఫ్ట్వేర్ రంగం వారు ఎల్ఐసీ పాలసీ చేయమన్నారు. పల్లె ప్రాంతాల ప్రజలకు సీకేవైసీ అనేది పథం కూడా అర్థం కాదు. వారి నుండి సీకేవైసీ ద్వారా పాలసీలు రావడం అనేది జరగని పని, ఈ పరిస్థితుల్లో జీవిత భీమా సంస్థ అనేది కుంటుపడటం భాయమన్నారు. రూ.80పైసలు కూడా వద్దీ రాని పల్లె ప్రాంత ప్రజలు ఎల్ఐసీ చేయమన్నారని ఏజెంట్ పడుతున్న బాధ అంతాఇంతా కాదు. వర్ణనాతీతం అన్నారు. దానికి తోడు మార్కెట్లో అమ్మే మంచి పాలసీలు అయినా న్యూ జనరక్ష, ఆధార్ శిల, ఆధార్ తంబ్ అనే పాలసీలు తీసివేయడం అనేది దారుణమైన విషయం అన్నారు. ఐఆర్డీఏ చేయు ఈ ప్రక్రియను జోనల్ అధికారితో పాటు సీనియర్ డివిజనల్ అధికారి , మార్కెటింగ్ మేనేజర్ వారలు స్పందించాల్సిన అవసరం ఉంది. ఏజెంట్లు ఎల్ఐసీ వృత్తి కాకపోతే మరియొక్క పని చేసుకుంటామనేది నగ్నసత్యం. అధికారులు జీతభత్యాలు అనేది కేవలం కార్పొరేషన్ మీదనే ఆధారపడి ఉంది. కావున ఐఆర్డీఏపై పోరాటం చేయాల్సిన బాధ్యత మార్కెటింగ్ అధికారులది కావడం కొసమెరుపు. ఈ సమావేశంలో పలువురి వెంకటేశ్వర్లు, తులసిరామ్, బ్రహ్మయ్య, పెద్దవెంకటయ్య, అనిల్ కుమార్, చంద్రహాస్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.




# అద్దె చెల్లించలేదని విద్యుత్ కార్యాలయానికి తాళాలు వేసిన ఇంటి ఓనర్ భార్య

*- ఆమెపై పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసిన అధికారులు*

**దర్శి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



గత రెండు రోజులుగా దర్శి విద్యుత్ రెవెన్యూ కార్యాలయం నందు, సబ్ డివిజన్ కార్యాలయంను ఆఫీసుకు అద్దెకు ఇచ్చి నటువంటి ఇంటి ఓనర్ దేవిరెడ్డి రవికృష్ణారెడ్డి వారిభార్య ప్రసన్న విద్యుత్ కార్యాలయానికి తాళం వేయుటను గర్హిస్తూ పోలీసు వారికి ఫిర్యాదు చేయడం జరిగింది. సదరు కవి కృష్ణారెడ్డి తమ ఇంటిని అద్దెకు అగ్రిమెంట్ ఇచ్చి ఉన్నారు. అద్దె అప్రూవల్ కొరకు కార్పొరేట్ కార్యాలయానికి పంపించి ఉండటం జరిగింది. త్వరితగతిన అద్దెను చెల్లించు జరుగునని తెలియపరిచితిమి. ఎన్.వేణుగోపాల్ అను జేఏఓ తో వారికి జరిగిన చెప్పుతున్న ఆర్థిక లావాదేవీలు ప్రైవేటుగా జరిగినవని, అయినప్పటికి డిపార్టుమెంటు వారు కార్పొరేట్ ఆఫీసు స్థాయితో ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్తో విచారణ జరిపించిఉన్నారు. ఆ విషయం కూడా వారికి తెలిపియింటిరి. విచారణ తదుపరి డిపార్టుమెంట్ నిబంధనల మేరకు చర్యలు తీసుకొనబడును తెలియజేసి ఇంటిమి, వారి ప్రైవేటు ఫైనాన్సియల్ లావాదేవీలపై సదరు జేఏఓ వేణుగోపాల్తో ప్రకారం సివిల్ చర్యలు వారు నిర్వహించుకొనవచ్చును. కావున విద్యుత్ కార్యాలయం, అధికారుల విధులకు ఆటంకము కలిగించవద్దని, అట్టి విధంగా వినియోగదారులకు ఇబ్బందులు సృష్టించవద్దని, కార్యాలయంలో విద్యుత్ బిల్లులు వసూళ్ల గవర్నమెంట్ ఆఫీసుకు ఇబ్బందులు కలిగించవద్దని కోరారు. అయినను రవికృష్ణారెడ్డి అతని భార్య ప్రసన్న కలిసి విద్యుత్ కార్యాలయానికి విద్యుత్ సిబ్బందిని రానీయకుండా డిపార్టుమెంట్ వారికి నష్టం కలిగించి నందుకు దర్శి పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. దాని పై వ్యక్తులపై కేసు నమోదు చేసి మధ్య వర్తి సమక్షంలో తాళాలు వేయించి ఆఫీసు నందు కార్యక్రమంలు నిర్వహించు విధంగా చేశారు. దీని విషయమై ఈ రోజు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీరు కట్టా వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ పి.శ్రీనివాసులు, విజిలెన్స్ సీఐ నాయక్, ఆఫీసును సందర్శించారు. ఈ బిల్డింగ్ సంబంధించి అద్దె బకాయిలతో సహా త్వరితగతిన వచ్చునట్లు చేస్తామని ఎస్ఈ మీడియాకు తెలియజేశారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో మన ఆలపాటి గెలుపు తథ్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ మన కూటమి అభ్యర్థిగా పెద్దలు మాజీ మంత్రివర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ని ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం. ఆలపాటి రాజాకు మద్దతుగా గురువారం సాయంత్రం నరసరావుపేటలో జరిగిన డాక్టర్లతో జరిగిన సమావేశంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఆలపాటి రాజాని కలిసి మద్దతు తెలియజేశారు. మన కూటమి ప్రభుత్వంలో అనుభవజ్ఞులైన ఆలపాటి రాజా ఎమ్మెల్సీగా ఎన్నిక అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అనుభవజ్ఞులైన రాజాని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం అభినందనీయం. పట్టభద్రులైన విద్యావంతులు, డాక్టర్లు అందరూ సమిష్టిగా గెలిపించు కుందాం. కూటమి ప్రభుత్వానికి అండగా నిలుద్దామన్నారు.

## మండలంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**ముండ్లమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని పులిపాడు, కెల్లంపల్లి, వేముల, వేములబండ గ్రామ పంచాయతీల నందు పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు అక్టోబర్ 14నుండి 20వ తేదీ వరకు జరిగే కార్యక్రమం లో భాగంగా అక్టోబర్ 17 ఉదయం 10గంటలకు పులిపాడు గ్రామ పంచాయతీలో ససీ రోడ్డులకు సంబంధించి 3 పనులకు రూ.24 లక్షల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. మరలా కెల్లంపల్లి గ్రామ పంచాయతీ నందు 12గంటలకు సీసీ రోడ్డులకు సంబందించి రెండు పనులకు రూ.17లక్షల పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా వేముల గ్రామ పంచాయతీ నందు మధ్యాహ్నం 3గంటలకు సీసీ రోడ్డులకు 1 పనులకు రూ.9లక్షల పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. మరలా వేములబండ గ్రామ పంచాయతీ నందు సీసీ రోడ్డులకు సంబంధించి 2 పనులకు రూ.15లక్షల పనులకు శంకుస్థాపన(భూమి పూజ) చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రావూరి జనార్దన్, పంచాయతీ రాజ్ఏఈ వెంకటేశ్వరరావు, ఏపీఓ కే.నాగాజు, వెలుగు ఏపీఎం, సీసీలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాలకి పడిపోయిన పంటలను పరిశీలించిన డీడీఏ సుబ్రహ్మణ్యం

**ముండ్లమూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు పడిపోయిన పంటలను వ్యవసాయ అధికారులు గురువారం పరిశీలించారు. ఒంగోలు డీడీఏ సుబ్రహ్మణ్యం, ఏడీఏ దర్శి కే.బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి కెల్లంపల్లి గ్రామ నందు భారీ వర్షాలకు కుప్పలపై ఉన్న సజ్జ, కోయాల్సిన సజ్జ పంటలను సందర్శించి పై అధికారులకు నివేదిక పంపారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

## ఎనికపాడులో రూ.20లక్షలతో సీసీ రోడ్లకు భూమి పూజ

**సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం ఎనికపాడు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన రోడ్లకు సర్పంచ్ తలారి వెంకటరావు, మాజీ సర్పంచ్ టీడీపీ నాయకులు బీవై ప్రసాద్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎల్.నాగేశ్వరరావు, కార్యదర్శి ధనలక్ష్మి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కిరణ్, టీడీపీ నాయకులు విక్రం కోటయ్య, బి.వెంకటేశ్వర్లు, గణేష్, రాఘవ, కోతి కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తక్కెళ్ళపాడులో సీసీ రోడ్డు, సైడు కాలువలకు శంకుస్థాపన

**సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో గురువారం పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా పది లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డుకు సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, మాజీ సర్పంచ్ తక్కెళ్ళపాడు టీడీపీ అధ్యక్షులు నలమోతు శ్రీనివాసరావులు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సురేష్ బాబు, తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి, ఈవోఆర్డీ ఎం.రమణమ్మ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి టి.నరసింహారావు, గ్రామ నాయకులు బండారు లక్ష్మీనారాయణ, హిమాం, కమలహాసన్, శ్రీనివాస రావు, హరిబాబు, వీఆర్వో శ్రీదేవి, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, గ్రామనాయకులు బి.నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ స్వరాజ్యం ఎన్డీఏ సర్కారుతోనే సాధ్యం - ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య

**చీరాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



గ్రామస్వరాజ్యం ఎన్డీఏ కూటమి సర్కారుతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. పల్లె పండుగ ప్రగతికి అండగా వారోత్సవాల్లో భాగంగా చీరాల మండలం గవినివారిపాలెం గ్రామంలో రూ.23 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే కొండయ్య గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. ఒకే రోజు 13,326 పంచాయతీ గ్రామసభలు, అభివృద్ధి పనులకు తీర్మాణాలు చేయడంచరి త్రాత్మకం అని అన్నారు. పల్లె పండుగలో రూ.4500 కోట్లతో 30 వేల పనులు చేపడుతున్నామన్నారు. సంక్రాంతి లోపు గ్రామాల్లో 3వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్లు పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచ్లు బిక్షాటన చేసేలా చేసిందన్నారు. జగన్ పాలనలో తట్ట మట్టి వేయకుండా పంచాయతీ నిధులను కూడా దారి మళ్లించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,అధికారులు పాల్గొన్నారు.



## వేములపాడులో రూ.30లక్షలతో సీసీ రోడ్డు, సైడు కాలువలకు శంకుస్థాపన

**సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం వేములపాడు గ్రామంలో గురువారం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.30లక్షల రూపాయలు వ్యయంతో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణాలకు వేములపాడు టీడీపీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు, సర్పంచ్ ఈర్ల విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మండవ సులోచన, కార్యదర్శి రామ్మోహన్రావు, గ్రామ నాయకులు బి.రంగనాయకులు, అబ్బూరి కమలాకర్, మారెళ్ళ రామారావు, ముప్పరాజు వెంకటేశ్వర్లు, ఎస్.వెంకటేశ్వర్లు, మానికొండ వెంకటేశ్వర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగలక్ష్మి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయ్ కుమార్

**సంతనూతలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం గుమ్మలంపాడు గ్రామంలో గురువారం జరిగిన పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల్లో భాగంగా 20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లకు సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్కుమార్ శంకుస్థాపన చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి కానున్నట్లు ఎమ్మెల్యే విజయ్కుమార్ పేర్కొన్నారు. గ్రామ గ్రామాన పల్లె పండుగ వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు పంచాయతీ రాజ్ డీఈఈ కృష్ణమోహన్, ఎంపీడీఓ డి.సురేష్బాబు, తహశీల్దార్ వేమూరి ధనలక్ష్మి, గుమ్మలంపాడు సర్పంచ్ షేక్ ప్యాచ్చా సాహెబ్, ఎంపీటీసీ ఎల్.నాగేశ్వరరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, గ్రామ టీడీపీ నాయకులు బొడ్డపాటి చంద్రశేఖర్, బి.రమణారావు, బి.రామయ్య, నెప్పలి సుబ్బారావు, కనకయ్య, మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, సంతనూతలపాడు మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల టీడీపీ మహిళా అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, టీడీపీ నాయకులు చేజర్లయ్య, బొడ్డపాటి శ్రీనివాసరావు, నువ్వుల మీరయ్య, నలమోతు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎన్.జయశంకర్, వీఆర్వో వెంకట సుబ్బమ్మ, మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులు ఎం.ప్రతాప్ కుమార్, ఎం.వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, ఈవోఆర్డీ రమణమ్మ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్టేషన్లో శుభ్రంగా ఉంచండి - ఎస్పీ దామోదర్

**నాగులుప్పలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు పోలీసు స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ స్థానిక ఎస్సైను కోరారు. పోలీసు స్టేషన్లో శిథిలావస్థ ఉన్న ఎస్సై క్వార్టర్స్తో పాటు 1921లో కట్టిన పాత పోలీసు స్టేషన్ శిథిలావస్థకు చేరడంతో ఆ భవనాన్ని తొలగించి ఆ స్థానంలో ఆక్రమణలు గురి అవుతున్న స్థలంలో కాంపౌండ్ నిర్మించాలని స్థానిక సిబ్బంది సూచించారు. జిల్లాలో 216 జాతీయ రహదారికి అనుసంధానంగా ఉన్న పోలీసు స్టేషన్లో పెట్రోల్ బంకు ఏర్పాటుకు సాధ్యసాధ్యాలు పరిశీలిస్తున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. రహదారి వెంట స్టేషన్ కాంపౌండ్ వారు పరిధిలో ఉన్న షాపులు తొలగించి అక్కడ ఉన్న బెంచీలను కూడా తొలగించి వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటాలని సూచించారు. ఆయన వెంట రూరల్ సీఐ శ్రీకాంత్, కలెక్టర్ అధికారులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న సజ్జ పంటను పరిశీలించిన జేడీఏ శ్రీనివాసరావు

**నాగులుప్పలపాడు, అక్టోబర్17, ప్రభాతవార్త**

సజ్జ పంట దెబ్బతిన్న రైతులను ఆదుకునేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎస్.శ్రీనివాస్రావు తెలిపారు. గురువారం నాగులుప్పలపాడులో సజ్జ పంట దెబ్బతిన్న రైతు చిలుకూరి వెంకటరావు మాట్లాడి పంట తిరిగి సాగు చేసుకునేందుకు సబ్సిడీపై విత్తనాలు నష్టపరిహారం ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటరావుతో పాటు శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

**25 నుండి సబ్సిడీపై శనగ విత్తనాలు:**


మండలంలోని రైతులకు రబి పంట సాగు చేసుకునేందుకు ఈనెల 25నుండి శనగ విత్తనాలు ఆయా గ్రామా సచివాలయాల్లో అందిస్తున్నట్లు వ్యవసాయాధికారి వెంకటరావు తెలిపారు.



## అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన - ఏలూరి

### - శరవేగంగా రోడ్ల మరమ్మతులు నిర్మాణం

**చిన్నగంజాం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నదే ప్రభుత్వ సంకల్పమని, అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తామని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. గురువారం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఏలూరి విస్తృతంగా పర్యటించారు. ఉదయం క్యాంపు కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మమేకమయ్యారు. వారి సమస్యలు వింటూ పరిష్కారానికి అధికారులు ఆదేశించారు. అనంతరం వలపర్ల రాంకూరు వింజనంపాడు పమిడిపాడు జొన్న తాళి గ్రామాల్లో పర్యటించారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన పలువురు అధికారులు ఎమ్మెల్యే ఏలూరిని మర్యాదపూర్వకంగా కలిశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం పాలన సాగించాలని సూచించారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అన్ని శాఖ లదికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధికి పునరంంకితం కావాలన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవవస్థలన్నీ ధ్వంసం అయ్యాయన్నారు. రోడ్లు డ్రైన్లు మరమ్మత్తులకు నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అభివృద్ధిని గాలికి వదిలేసి సంక్షేమం పేరుతో ప్రజలను మోసం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టిందన్నారు. నూతన రోడ్లు డ్రైన్లు నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దశల వారీగా అన్ని గ్రామాల్లో రోడ్లు, డ్రైయిన్లు అభివృద్ధి చేసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజలకు జవాబుదారీ పాలన అందించేందుకు ప్రభుత్వం పని చేస్తుందన్నారు. రోడ్ల నిర్మాణం మరమ్మత్తులను ప్రభుత్వం శరవేగంగా చేపడుతుందన్నారు. అర్హులందికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అర్హులందరికి పెన్షన్లు అందించేందుకు చర్యలు చేపడతామన్నారు. సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రగతికి బాటలు వేస్తుందన్నారు. యువతకు ఉపాధిఅవకాశాలు కల్పించడం లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాల్లో అన్ని సమస్యలను పరిష్కరించే బాధ్యత తీసుకుంటామన్నారు. దశల వారీగా, ప్రణాళిక బద్దంగా ప్రజా అవసరాలకు అనుగుణంగా ప్రాధాన్యత క్రమంలో పని చేస్తామన్నారు. ఎన్నికల సమయంలో హామీ మేరకు దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని గ్రామాలను పక్కా ప్రణాళికతో అభివృద్ధి చేస్తానన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు, ఎరువులు అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి పలు శుభ కార్యాలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ సమస్య వచ్చిన నేనున్నానంటూ భరోసా కల్పించి ధైర్యం చెప్పారు.

## టీడీపీ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుక

**వెలిగండ్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను వెలిగండ్ల టీడీపీ మండల పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కేక్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర్లురెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు అండ్ వాల్మీకి సంఘ నాయకులు మీనిగ కాశయ్య, శ్రీనివాస్ నాయక్, నల్లబోతుల నాగరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి సలోమాన్ రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు మోటాటి సుబ్బారెడ్డి, బొప్పారాజు లక్ష్మీనారాయణ, పోకల పుల్లారెడ్డి, ముత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కొండు శ్రీనివాసులురెడ్డి, దారెడ్డి సుబ్బారెడ్డి, పాప కోటిరెడ్డి, కే.తిరుపతయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు సాయమందించాలి


**వెలిగండ్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



తుఫాన్ కారణంగా గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సజ్జ పంటను వేసిన రైతులు, మొలకలు రావడం, బూజు రావడం, పండుల పాడు చేయడం తదితర కారణాల చేత సజ్జ పంట వేసిన రైతులు పూర్తిగా నష్టపోవడం జరిగిందని నియోజక వర్గ తెలుగు రైతు అధ్యక్షులు ఇంద్ర భూపాల్‌రెడ్డి, రైతులు అన్నారు. ఇందుకు సంబంధించి స్థానిక పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రైతులకు తగిన నష్టపరిహారం ఇచ్చి ఆర్థికంగా ప్రభుత్వం చేయూత ఇవ్వాలని అభ్యర్థన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ బీరం వెంకటేశ్వర్లురెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగ కాశయ్య, మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి, రైతు నాయకులు మోటాటి సుబ్బారెడ్డి, బొప్పరాజు లక్ష్మీ నారాయణ, కొండు శ్రీనివాసులురెడ్డి, సలోమాన్ రాజు, పోకల పుల్లారెడ్డి, పాప కోటిరెడ్డి, పలువురు రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సజ్జ కంకులపై నల్లని శిలీంద్ర బీజాలు వచ్చాయి

**వెలిగండ్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



సజ్జ కంకులపై నల్లని శిలీంద్ర బీజాలు, మొలకలు వచ్చాయని మండల ప్రత్యేకాధికారి అర్జున్ నాయక్ తెలిపారు. గురువారం మండలంలోని కంకణంపాడు తదితర గ్రామాల్లో సజ్జ పంటను మండల తహశీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ అన్నమ్మ, ఏడీఏ రమణతో కలిసి గ్రామాల్లో వర్షంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంకణంపాడు గ్రామంలో పరిశీలించిన సజ్జ పంటను మూడు రోజులుగా కురిసిన వర్షాలకు కంకుల మీద మొలక శాతం ఎక్కువగా ఉందని, సజ్జ పంట పూర్తి పూర్తిగా దెబ్బతిందని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మూడు రోజులుగా కురిసిన వర్షాలకు కోత కోసిన సజ్జ కంకులు రంగు మారి మొలకలు వచ్చాయని కొనుగోలు చేసే మద్దతు ధర ఇవ్వాలని, రైతులు సజ్జ పంట మీద పూర్తిగా దెబ్బతిన్నాయని వారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే అధికారులు ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.రంగాకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ - వడ్లముడి సాంబశివరావు

**చిన్నగంజాం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అపారమైన అనుభవం ఆంధ్రప్రదేశ్‌కు ఎంతో బలమని తన అనుభవంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరువతో గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వడ్ల ముడి సాంబశివరావు అన్నారు. మండలంలోని మోటుపల్లి గ్రామం నందు మండల ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో సర్పంచ్ వడ్లముడి సాంబశివరావు అధ్యఓతన ఏపీవో లక్ష్మీ కుమారి పర్యవేక్షణలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పల్లెలు అభివృద్ధి చెందాలని ఆశయంతో ప్రతి పల్లెలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం 80.5 లక్షల విలువ చేసే సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లముడి సాంబశివరావు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, పీఆర్ ఏఈ రామచంద్రుడు, ఈవోపీఆర్డీ సుబ్బారావు, ఏపీవో లక్ష్మీ కుమారి, సెక్రటరీ కత్తి శైలజ, ఉపాధి హామీ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## నేడు అంబడిపూడి గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి గొట్టిపాటి

**కొరిశపాడు(అద్దంకి రూరల్), అక్టోబరు 17, ప్రభాతవార్త**

పల్లె పండుగ - పంచాయితీ వారోత్సవాలలో భాగంగా బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామంలో శుక్రవారం జరుగు కార్య క్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆయన కార్యాలయం తెలిపింది. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతంచేయాలని వారు విజ్ఞప్తిచేవారు.

## వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం శుభపరిణామం - టీడీపీ నేతలు

**పామూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



మహర్షి వాల్మీకి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం శుభపరిణామమని, వెనుకబడిన తరగతుల వారి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉన్న అభిమానాన్ని మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు అద్దం పడుతుందని యువనేత పారిశ్రామిక వేత్త యారవ శ్రీనివాసులు, లక్ష్మీనరసింహపురం ఎంపీటీసీ బొల్లా నరసింహచౌదరి, యూనిట్ ఇన్‌ఛార్జ్ ఇర్రి కోటిరెడ్డి, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు మండ్లా రమణయ్య, మీనిగ శ్రీను తదితరులు తెలిపారు. మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకుని తాను తెలుగుదేశం కార్యాలయ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. వాల్మీక జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వాల్మీకి రామాయణంలో రచించిన విధంగా అనుబంధాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీలు ఆర్థికంగా అభివృద్ధి సాదించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ప్రతి ఒక్కటి తూచా తప్పకుండా నెరవేరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంరలో ఎంపీటీసీ ఉప్పలపాటి హరిబాబు, మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, యువ నాయకులు పందిటి హరీష్, మౌలాలి, గుత్తి మహేష్, ఇర్రి శ్రీనివాసులురెడ్డి, కావేరి రసూల్, మన్నం రమణయ్య, షేక్ నబిషాగౌస్‌భాషా, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఖాజా రహంతుల్లా, శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి అరవిందను సన్మానించిన టీడీపీ శ్రేణులు

**పామూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పామూరు మేజర్ పంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అరవిందను టీడీపీ శ్రేణులు గురువారం నాడు కలిసి ఆమెకు ఘనంగా సన్మానించి అభినందించారు. పంచాయతీ పరిధిలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరువ చూపాలని కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు పలు ప్రాంతాలు జలమయయ్యాయని, ఆ ప్రాంతాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా బ్లీచింగ్‌తో పాటు నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వదలాలని కోరారు. పంచాయతీ పరిధిలో ఎటువంటి సమస్య ఉన్నా తన వంతు విధిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానన్నారు. సిబ్బంది, స్థానిక నాయకుల సహకారంతో పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని అన్నారు. కార్యదర్శి అరవిందను కలిసి అభినందించిన వారిలో మాజీ సర్పంచ్ కావిటి సుబ్బయ్య, ఫోర్‌మెన్ కమిటీ మెంబర్లు ఉప్పలపాటి హరిబాబు, రెండో ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, టీడీపీ నాయకులు మెంటా నరసింహారావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ కొమిరిశెట్టి రమణయ్య, నబి సాహెబ్ వారి గౌస్, మస్తాన్, నీరుకట్టు నాయబ్ రసూల్, షేక్ చాంద్‌భాషా, పుప్పాల రామ్మూర్తి, నరసింహులు, నాల్గో వార్డు మెంబరు నారాయణ ఉన్నారు.

## బెల్టు షాపు నిర్వాహకురాలు అరెస్టు

### - 22 మద్యం సీసాలు స్వాధీనం

**పామూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బెల్టు షాపుల ద్వారా అధిక రేట్లకు మద్యాన్ని విక్రయిస్తున్న నిర్వాహకురాలిని అరెస్టు చేసి 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కిషోర్‌బాబు తెలిపారు. 108 ఎంఎల్ బాటిల్స్‌ను బెల్టు షాపుకు తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో షాపుల ద్వారా కొనుగోలు చేసి పల్లెల్లో విక్రయిస్తూ ప్రశాంత వాతావరణానికి భంగం కలిగిస్తున్నట్లు తమ దృష్టికి వస్తున్నట్లు ఇకపై మద్యం విక్రయాలు నిలిపివేయని పక్షంలో తీసుకోబోవు చర్యలు కఠినంగా ఉంటాయన్నారు.

## దేవాలయాల్లో సీసీ కెమెరాల పర్యవేక్షించిన ఎస్సై కిషోర్‌బాబు



పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మదన వేణుగోపాలస్వామి, వల్లి భజంగేశ్వరస్వామి, జనార్ధన ఆలయాలను ఎండోమెంట్ అధికారి నరసింహబాబుతో కలిసి ఎస్సై టి.కిషోర్‌బాబు గురువారం నాడు సందర్శించారు. సీసీ కెమెరా ఏర్పాటు యొక్క ఆవశ్యకత గురించి ఈవోకు ఎస్సై సూచించారు. ప్రతి నిత్యం భక్తులు విరివిగా వస్తుంటారని, దేవస్థానంలో ఇటీవల హుండీల చోరీ, విగ్రహాల ధ్వంసం సంఘటనలు పెరిగిపోతున్నందువలన నిఘా నేత్రాల ద్వారా అనుమానితుల కదలికలు తెలుసుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఎండోమెంట్ కార్యదర్శి నరసింహబాబు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసిందన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు రాత్రుల యంతా పారా జవానులతో గస్తీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన చైర్మన్ గుర్ర వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు పసుపులేటి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి రవికుమార్ సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేత

**అద్దంకి రూరల్, అక్టోబరు 17, ప్రభాతవార్త**



రాష్ట్ర రాజధాని అమరావతిని అపురూపంగా నిర్మించేందుకుగాను తెలుగు మహిళలు ప్రాంతాలతో నిమిత్తంలేకుండా తమ వంతు సహాయం అందించేందుకు ముందుకు వస్తున్నారు. కొరిశపాడు మండలం రావినూతలకు చెందిన తెలుగు మహిళ సేకరించిన సొమ్ములు రు.5 లక్షలను రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారధ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలసి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాజధాని అభివృద్ధికి మహిళలు ముందుకు రావడంపట్ల వారిని అభినందించారు. రావినూతల మహిళలస్ఫూర్తిగా ప్రతిఒక్కరూ రాజధానినిర్మాణంలో భాగస్వామ్యులుకావాలని పిలుపునిచ్చారు.

## జాగర్లమూడి హరిరామకృష్ణకు రవికుమార్ ఘన నివాళి

**కొరిశపాడు(అద్దంకి రూరల్), అక్టోబరు 17, ప్రభాతవార్త**



కొరిశపాడు మండలం పమిడిపాడు గ్రామానికి చెందిన పంచాయితీ రాజ్ శాఖ ఈఈ జాగర్లమూడి హరిరామకృష్ణ గుండె పోటుతో ఆకస్మిక మృతి చెందగా రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్థానిక నాయకులతో కలసి పమిడిపాడు గ్రామం వెళ్లి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి గనంగానివాళు లర్పించి కుటుంభ సభ్యులను పరామారిక్శంచారు.

## నేడు అంబడిపూడి రానున్న మంత్రి గొట్టిపాటి

**బల్లికురవ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని అంబడిపూడి గ్రామంలో నేడు జరగనున్న పల్లె పండుగ- పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొనున్నారు. కావున కూటమి నేతలు, కార్యకర్తలు, పార్టీల అనుబంధ విభాగాల నేతలు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయ వర్గాలు తెలియజేశాయి.

## రాయితీపై పప్పు శనగ విత్తనాలు పంపిణీకి సిద్దం

**కొనకనమిట్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని పప్పు శనగ సాగు చేసే రైతులకు 25 శాతం రాయితీపై పప్పు శనగల విత్తనాలు పంపిణీకి సిద్దంగా ఉన్నాయని మండల వ్యవసాయాధికారిణి కే.ప్రసన్నరంగ లక్ష్మీ గురువారం తెలిపారు. మండలానికి 269 క్వింటాల విత్తనాలు మంజూరయ్యాయన్నారు. మండలంలోని పెద్దారికట్ల, చింతకుంట్ల రైతు సేవ కేంద్రంలో వీటిని పంపిణీ చేస్తున్నామని, కావాల్సిన రైతులు ముందుగా నమోదు చేసుకొని క్వింటాకు రూ.7050లు నగదు చెల్లించాలన్నారు. నగదు చెల్లించిన తర్వాత వీటిని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పెద్దారికట్ల రైతు సేవా కేంద్రాన్ని సందర్శించి విత్తనాలు కావాల్సిన రైతుల పేర్లు నమోదు చేయడం జరిగిందని వ్యవసాయాధికారి రంగలక్ష్మీ తెలిపారు.

## వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

### - పెద్దదోర్నాలలో వాల్మీకి మహర్షి జయంతిలో నాయకులు

**పెద్దదోర్నాల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సంఘం నాయకులు భోగెం పుల్లయ్య అన్నారు. పెద్దదోర్నాల మండల వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎస్సై వి.మహేష్, ఆర్‌ఐ ప్రసాద్, డాక్టర్ అరుణ్ కుమార్ తదితరుల చేతుల మీదుగా నటరాజ్ సెంటర్లోని వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేయించి జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న వాల్మీకులు ఎస్టీలుగా ఉన్నారు. మైదాన ప్రాంతంలో ఉన్న వాల్మీకులు బీసీ ఏ జాబితాలో ఉన్నారు. ప్రాంతీయ విభేధాలు తొలగించి అన్ని జిల్లాలో ఉన్న వాల్మీకులను ఎస్టీ జాబితాలోనే చేర్చాలని వారు డిమాండ్ చేశారు. వాల్మీకులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి 100 కోట్లు నిధులు మంజూరు చేయాలని కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చొరువ తీసుకుని వాల్మీకి జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం నాయకులు కన్నెగంటి శ్రీను, మాండ్ల రమణయ్య, మాండ్ల రమణయ్య, మాండ్ల వెంకట రంగయ్య స్వామి, మీనిగా కాశి రాములు, తోకల వెంకటేశ్వర్లు, బోగెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగతో గ్రామాల అభివృద్ధి - డీఎల్‌పీఓ భాగ్యవతి

**మార్కాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్నాయని డీఎల్‌పీఓ వై.భాగ్యవతి అన్నారు. మండలంలోని దరిమడుగు గ్రామంలో గురువారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించి సీసీ రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా తిష్ట వేసిన పలు సమస్యలను పరిష్కరిస్తుందన్నారు. రహదారులు సైడు కాలువలు విద్యుత్ తాగునీరు లాంటి సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించడం జరుగుతుందని మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బి.శ్రీనివాసులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జవాజీ రామాంజిరెడ్డిలతో పాటు పలువురు నాయుకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులు

**మార్కాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



నూతన మండల అభివృద్ధి అధికారిగా బి.శ్రీనివాసులు గురువారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఎంపీడీఓగా పని చేసిన తోట చందన సాధారణ బదిలీల క్రమంలో గుంటూరు జిల్లా బదిలీ కాగా ఆమె స్థానంలో శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, పలువురు ఎంపీడీఓను గౌరవపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో టీడీపీ యువ నాయకుడు మృతి

**మార్కాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



పట్టణంలోని ఎస్‌వీకేపీ కళాశాల వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానిక 35వ బ్లాక్‌కు చెందిన టీడీపీ యువ నాయకుడు కూరపాటి రాజశేఖర్(సామెల్) మృతి చెందారు. కళాశాల వద్ద రెండు మోటారు బైకులు ఢీకొన్న సంఘటనలో రాజశేఖర్ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. విషయం తెలుసుకున్న టీడీపీ యువనేత శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డి రాజశేఖర్ భౌతికకాయాన్ని సందర్శించి ప్రమాద వివరాలు అడిగి తెలుసుకుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజశేఖర్ మృతి పార్టీకి తీరని లోటని అని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని విగ్నేష్ భరోసా ఇచ్చారు.

## తండ్రి ఆశయం కోసం మాస్టార్ సోషల్ సర్వీస్ ఏర్పాటు

**మార్కాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



తండ్రి ఆశయం కోసం తాను మాస్టర్ సోషల్ సర్వీస్ ఏర్పాటు చేసి స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకులు సయ్యద్ గౌస్ మొహిద్దిన్ తెలిపారు. గురువారం ఆయన తండ్రి వర్ధంతి సందర్భంగా పేదలకు ఆయన ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి ప్రధానోపాధ్యాయుడిగా పని చేస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించారని ఆయన స్ఫూర్తితో తాను కూడా సోషల్ సర్వీస్ సంస్థను ఏర్పాటు చేసి మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు పేదలకు చేయూత, మహిళలకు ఆసరాగా నిలిచి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగిందని సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలలో పేద విద్యార్థులు మెరిట్ సాధిస్తే తండ్రి పేరుపై నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తున్నట్లు తెలిపారు.

## మూడో రోజుకు చేరిన కార్మికుల నిరసన దీక్షలు

**మార్కాపురం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీఐటీయు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు చేస్తున్న నిరసన దీక్షలు గురువారానికి మూడో రోజుకు చేరాయి. ఎలాంటి కారణాలు చూపకుండా అకారణంగా 21 మంది కార్మికులను పనుల నుండి తొలగించడం సరైంది కాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ ఒత్తిళ్లతో మున్సిపల్ అధికారులు కార్మికుల కడుపు కొడుతున్నారని తప్పును సరిదిద్దుకొని కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోకుంటే ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కార్మికుల సంఘం నాయకులు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా నాయకులు డీకేఎం రఫీ, కే.సుబ్బరాయుడు, జి.హరి, షేక్ ఇమామ్ సలాం, సుబ్బారెడ్డి, షబ్బీర్, శశిరెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాలు..పైర్లకు నష్టం - అధ్వాన్నంగా రహదారులు

**కొనకనమిట్ల, అక్టోబర్ 17, ప్రభాతవార్త**




అల్పపీడన ప్రభావం కారణంగా మండలంలో మూడు రోజుల నుంచి ఏడతెరిపి లేకుండా ముసురు వర్షాలు కురిశాయి. దీంతో లోతట్టు ప్రాంతాల్లోని సాగు చేసిన మినుము, బొబ్బర్లు, పొగాకు పైర్లు నీట మునిగాయి. కొనకనమిట్ల, రేగడపల్లి, మునగపాడు, గనివానిపాడు, వాగుమడుగు, కాట్రగుంట, గొట్లగట్టు గ్రామాల్లో సాగు చేసిన కంది, పత్తి, బర్లీ పొగాకు పంటలకు ఈ వర్షం కొంత మేర మేలు చేసినప్పటికి లోతట్టు ప్రాంతాల్లోని పంటలు నీట మునగటంతో నష్టం వాటిల్లే అవకాశం ఉందని రైతులంటున్నారు. ఈ వర్షం కొనసాగితే పొగ నారు మల్లుతో పాటు నల్ల రేగడి నేలల్లో పైరు ఉరత్తే అవకాశం ఉందని రైతులు అంటున్నారు. కలుపు మొక్కలు పెరుగుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గొట్లగట్టు, చినమణగుండం, నాగంపల్లి, గనివానిపాడు గ్రామాల్లో అంతర్గత రోడ్లపై వర్షపు నీరు చేరి అధ్వాన్నంగా మారాయి. లోతట్టు పొలాల్లో వర్షం నీరు చేరి వాగులను తలపించాయి. ఈ వర్షం వల్ల రబీ సీజన్ పంటలు సాగు చేసుకునేందుకు భూములు దుక్కులు దున్నుకునేందుకు ఎంతగానో ఉపకరిస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం కొనకనమిట్ల పోలేరమ్మ రహదారి, ఎస్సీ కాలనీల్లో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయాయి. దీంతో నడక సాగించాలన్నా ఇబ్బందికరంగా మారింది. పలు చోట్ల సైడు కాలువలు లేకపోవడంతో రోడ్డుపై ఎక్కడ నీరు అక్కడే నిల్వ ఉండి పోయాయి.

**వాగును తలపిస్తున్న గనివానిపాడు రోడ్డు:**

గనివానిపాడు గ్రామ సమీపంలో రోడ్డుపై వర్షం నీరు చేరి వాగును తలపిస్తుంది. దీంతో వాహనాలు రాకపోకలు సాగించాలన్నా కష్టతరమైందని ప్రజలు వాపోతున్నారు. పలు గ్రామాల్లో అంతర్గత రహదారులపై వర్షపు నీరు నిలబడి అధ్వాన్నంగా తయారయ్యాయి.

# పాక్‌నుంచి ఆయుధాలు, 25 లక్షల క్యాష్‌డీల్

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ను హత్యచేసేందుకు లారెన్స్ బిష్ణోయ్ పథకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బాలివుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను హత్యచేసేందుకు 25 లక్షలు సుపారీ కాంట్రాక్టు తీసుకున్నారని నవీముంబయి పోలీసులు తమ ఛార్జిషీట్‌లో చెప్పారు. మహారాష్ట్రలోని పన్వేల్‌లో ఉన్న ఫామ్ హౌస్‌లోనే సల్మాన్‌ను కాల్చిచంపాలని దుండగులు రెక్కీ కూడా నిర్వహించినట్లు ఛార్జిషీటులో వివరించారు. ఇందులో ఐదుగురి పేర్లు ఉన్నాయి. 25 లక్షల క్యాష్‌తోపాటు పాక్‌నుంచి రప్పించిన ఎకె 47, ఎకె 92, ఎం16 రైఫిళ్లు కూడా సమకూర్చుకున్నట్లు వివరించారు. టర్కిష్ తయారీ జిగానా ఆయుధం కూడా వీరికి ఇచ్చినట్లు తెలుస్తోంది. పంజాబి గాయకుడు సిద్దూ మూసేవాలాను చంపినట్లే ఫామ్‌హౌస్‌లో సల్మాన్‌ను కూడా హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తమ ఛార్జిషీటులో వివరించారు. 18 ఏళ్లలోపు వారినే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇందుకోసం నియమించిందని వీరంతాకూడా పూణె, రాయ్‌గఢ్, నవీముంబయి, థాణె, గుజరాత్ ప్రాంతాల్లో నక్కి ఉన్నట్లు పోలీసులు వివరించారు. సల్మాన్‌ఖాన్ కదలికలు మొత్తం 60 నుంచి 70 మంది నిఘాలో ఉంచారని, ప్రత్యేకించి బాంద్రా ఇల్లు, పన్వేల్ ఫామ్ హౌస్, గోరేగాంవ్ ఫిలిమ్ సిటీ ఈ మూడుచోట్ల ఎక్కువ నిఘా పెట్టారన్నారు. 2023 ఆగస్టు, 2024 ఏప్రిల్ మధ్య కాలంలోనే ఈకుట్రకు పథకరచన జరిగిందని ఛార్జిషీటులో వివరించారు.

హర్యానాలోని పానిపట్‌నుంచి అరెస్టుచేసిన సుక్కా అనే నిందితుడు మొత్తం కుట్రవివరాలు వెల్లడించారు. అజయ్ కశ్యప్ అలియాస్ ఎకె మరో నలుగురు ఈ కుట్రలో భాగం అయ్యారని, ఇందుకు సంబంధించి కశ్యప్ టీమ్ రెక్కీ కూడా చేసిందని తేలింది. అయితే సల్మాన్‌కు ఉన్న టైట్ సెక్యూరిటీ, ఆత్యాధునిక ఆయుధాలతో గార్డులు ఉండటంతో ఆతడిని అంతంచేయాలంటే అత్యాధునిక ఆయుధాలు అవసరం అవుతాయని అన్నారు. ఇందుకోసం సుక్కా పాకిస్తాన్ ఆయుధ వ్యాపారి దోగార్‌ను విడియోకాల్‌లో సంప్రదించి ఎకె 47 మరికొన్ని అత్యాధునిక ఆయుధాలు కావాలనికోరారు.

డీల్ కుదిరిందని, దోగార్ ఆయుధాలు సమకూర్చినట్లు వెల్లడించారు. 50శాతం అడ్వాన్సు చెల్లింపులు మిగిలిన మొత్తం ఆయుధాలు భారత్‌లో డెలివరీ అయిన తర్వాత ఇస్తామన్న ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే కెనడాలో ఉన్న గోల్డీబ్రార్‌నుంచి సంకేతాలకోసం ఎదురుచూస్తున్నారు. అలాగే లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ నుంచి కూడా ఆదేశాలు అందాల్సి ఉంది. కన్యాకుమారిలో ఈషూటర్లు సమావేశం అయి 48 ఏళ్ల నటుడిని చంపేందుకు నిర్ణయించారు. కన్యాకుమారినుంచి పడవలో శ్రీలంకకు వెళ్లి అక్కడినుంచి దర్యాప్తు అధికారులు రాలేని దేశానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాంద్రాలో తన ఇంటిముందు కాల్పులుజరిగిన సంఘటనపై దర్యాప్తుచేస్తున్న పోలీసులకు పన్వేల్ ఫామ్ హౌస్ సంఘటన తెలిపింది. దీనితో సల్మాన్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇపుడు సల్మాన్ మిత్రుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీహత్యతో సల్మాన్‌కు బందోబస్తును మరింత పటిష్టం చేసారు. సిద్దికీ ఎన్సీపి అజిత్‌పవార్ వర్గం నాయకుడు. బాంద్రాలోని నిర్మల్‌నగర్‌లోనే ఆయన్ను బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపిన సంగతితెలిసిందే. ఇపుడు ఆయన కుమారుడు కూడా తమకు టార్గెట్ అయినట్లు చెప్పారు.

## మలావితో దౌత్యబంధంలో మొదటి దేశం భారత్

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**లిలాంగ్వే(మలావి), అక్టోబరు 17:** భారత్ మలావి రెండుదేశాలమధ్య ఎంతో స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మలావి రాజధాని లిలాంగ్వేలో మలావి బిజినెస్ మీట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. 1964లో మలావికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత్ మొట్టమొదటి దేశంగా మలావితో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్నదని అన్నారు. దౌత్యబంధంతో పాటు ఆర్థికబంధంకూడా రెండుదేశాల మధ్య పటిష్టంగాఉందన్నారు. మలావికి భారత్ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని భారత్‌పరంగా మలావిలో అత్యధిక పెట్టుబడులు పెడుతున్న దేశం అని ద్రౌపది ముర్ము వెల్లడించారు. విభిన్నరంగంల్లో రెండుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నాయని అన్నారు. రెండుదేశాల్లోని వాణిజ్యసంస్థలు, అధిపతులు మంచి ఆర్థికసంబంధాలు కొనసాగే విధంగా రెండువైపులా కృషిచేయాలని కోరారు. అంతకుముందు రాష్ట్రపతి తన వారం రోజుల విదేశీ పర్యటనలో చివరిదేశంగా పర్యటిస్తున్న మలావి ఎయిర్‌పోర్టుకు రాగానే ముర్ముకు సాదర స్వాగతం పలికింది. భారత రాష్ట్రపతి మొదటిసారిగా మలావి పర్యటన చేసినట్లు ఆదేశ ప్రభుత్వం ప్రకటించింది. దేశ అత్యున్నత నాయకత్వంతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించిన రాష్ట్రపతి తదనంతరం భారతసంతతికి చెందిన వారిని కలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం మలావి బిజినెస్‌మీట్‌లో పాల్గొని భారత్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వారికి వివరించారు.

మలావి ఉపాధ్యక్షుడు మేఖేల్ ఊసి ఆమెకు సాదర స్వాగతం పలికారు. రహదారి పొడవునా చిన్నారులు మహిళలు ఆదేశ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముర్ము గౌరవార్థం ఆదేశ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈనెల 19వ తేదీవరకూ రాష్ట్రపతి మలావిలోనే ఉంటారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరాతో ఆమె భేటీ అవుతారు. ఇప్పటికే అల్జీరియా, మారుటేనియాల్లో పర్యటించిన రాష్ట్రపతి ఆదేశ పాలకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయి, మారుటేనియాలో భారత సంతతినుద్దేశించి మాట్లాడుతూ 2047కల్లా భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

## హర్యానా ఫలితాలు మహారాష్ట్రను ప్రభావితం చేయవు: శరద్ పవార్



**పుణే, అక్టోబరు 17:** హర్యానా ఎన్నికల ఫలితాలు మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయలేవని ఎన్‌సిపి (ఎస్‌పి) ఛీఫ్ శరద్ పవార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే. సతారా జిల్లాలోని కరాడ్‌లో మీడియాతో మాట్లాడుతూ, "జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, మహారాష్ట్ర ఎన్నికలపై హర్యానా ఎన్నికలు ఎటువంటి ప్రభావం చూపించవని భావిస్తున్నాను. జమ్మూ కశ్మీర్ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నంత వరకు యావత్ ప్రపంచం దృష్టి దీని పైనే దృష్టి సారిస్తూ ఉంటుంది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలు మనదేశానికి చాలా ముఖ్యమైనవి" అని పేర్కొన్నారు. 288 సభ్యులు గల మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబరు 20న ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో, బిజెపి అనూహ్యంగా ముచ్చటగా మూడోసారి విజయ పరంపర కొనసాగించింది. నయాబ్ సింగ్ సైనీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

## అధ్యక్షురాలిగా తొలి సంతకం వలస వ్యవస్థ సవరణ బిల్లుపైనే!

### యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సవరించే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. 'అమెరికాలో వలసల సమస్య ప్రధానమైనది. ఈ సమస్య పరిష్కారంపై మేం దృష్టి సారించాం.

అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై సంతకం చేస్తాను. ఈ బిల్లులో వలసల సమస్య పరిష్కారానికి వనరులు పెంచడం, ఎక్కువమంది న్యాయమూర్తులను నియమించడం, జరిమానాలు కఠినతరం చేయడం వంటి అంశాలు ఉంటాయి. సరిహద్దులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌లోని సంప్రదాయ సభ్యులతో పాటు ద్వైపాక్షిక ప్రయత్నానికి మద్దతుగా 1,500 మంది సరిహద్దు ఏజెంట్లను నియమిస్తాం. ఇది అక్రమ వలసలను నియంత్రించడం తోపాటు, సరిహద్దుల వెంబడి దేశంలోకి వస్తున్న మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. మరో 20 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించగలిగే అధ్యక్షుడు ఎవరనేది ప్రజలు నిర్ణయిస్తారు' అని హారిస్ పేర్కొన్నారు.

ఇటీవల కమలాహారిస్ యుఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో అక్రమ వలసలను నివారించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అయితే హారిస్ వ్యాఖ్యలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా పదవిలో ఉండి పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలను ఆమె శరణార్థి శిబిరాలుగా మార్చేశారంటూ ఆరోపించారు.

## మహారాష్ట్రలో భారీ స్కాం దర్యాప్తులో ఫోర్జరీ

### ఐపిఎస్ అధికారిణిపై సిబిఐ కేసు



**ముంబై, అక్టోబరు 17:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపిఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సిఐడి దర్యాప్తులో ఇది వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ. 1,200కోట్ల కుంభకోణంవెలుగు చూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేరవిభాగం డిసిపిగా ఉన్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు.

అయితే ఒకేరోజు ఒకే నేరంకింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదు దారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించ డంలో ఆమె ప్రమేయంఉన్నట్లు సిఐడి విచార ణలో వెల్లడైంది. దీంతో సిఐడి నివేదిక ఆధా రంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుచేయాలని పుణె పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సిబిఐకి బదలీ చేశారు.

దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, మోసం కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సిబిఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బి, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

## నేరస్తుల అప్పగింతపై కెనడా స్పందన నిల్

### భారత విదేశాంగ ప్రతినిధి ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవస్థీకృత నేరగాళ్లకు భారత్ ఆశ్రయం కల్పిస్తోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. రణధీర్‌జైస్వాల్‌మాట్లాడుతూ కెనడా ఇప్పటికీ తాము కోరిన వ్యక్తులను అప్పగించేందుకు ఎలాంటి స్పందన చూపించడం లేదని ఆరోపించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రముఖ మాఫియా డాన్ గ్యాంగ్ అని వారం దరూ కెనడానుంచే నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెనడా ప్రభుత్వం వద్ద తాము పంపిన 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఇప్పటికే పలు పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా కెనడా పెడచెవిన పెట్టిందన్నారు. 2023 సెప్టెంబరునుంచి కూడా భారత్ కెనడాలమధ్య దౌత్యబంధాలు బెడిసికొట్టాయి. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూప్ సభ్యుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోనే హత్యకు గురయినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ఇప్పటికీ కూడా కెనడా నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల పాత్ర ఉందని వెల్లడించారు. అంతేకాకుండా దౌత్య అధికారుల ప్రమేయం కూడా లేకపోలేదని కెనడా దర్యాప్తుసంస్థలుతేల్చాయని కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఒజె)' పరిశోధన విశ్లేషణ విభాగం (రా') మాజీ అధికారి సిసివన్ అని వెల్లడించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గురుపత్వంత్ సింగ్ ఫన్ను హత్యకు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. అయితే భారత్ ఘాటుగా స్పందించింది.

ఆతడు ఎంతమాత్రం భారత ప్రభుత్వ ఉద్యోగి కానేకాదనివెల్లడించింది. అయితే ట్రూడో కూడా భారత్ ఏజెన్సీలపాత్రపై ఆధారాలు ఇప్పటికీ అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జి20 సదస్సులోనే తాను ప్రధానితో తన వాదనలు వినిపించానన్నారు. భారత్‌కు సంక్లిష్టంగామారిన వ్యక్తులు కొందరు కెనడాలో తిష్టవేసారని, వారితీరు భారత్‌కు ఆందోళనగా ఉందని, వెంటనే వారిని అరెస్టుచేయాలని కూడా చెప్పారనిట్రూడో చెప్పారు.

## పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఎ రాజ్యాంగబద్ధతను సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్థించింది. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టితో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్ 6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడంతో పాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్లు అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు అని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం 1966 జనవరినుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు.

అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీనిచట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

## పట్టాలు తప్పిన లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్



**గువాహతి, అక్టోబరు 17:** త్రిపురలోని అగర్తలనుంచి ముంబయికి వెళుతున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది. ఇంజన్‌తోపాటు మరో ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. ఇప్పటివరకూ ఎవ్వరికీ ప్రాణహాని లేదని, అలాగే తీవ్రస్థాయిలో గాయాలు కూడా కాలేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఈరైలుకు ఉన్న పవర్‌కార్ కూడా పట్టాలు తప్పింది. 12520 నెంబరుతో వచ్చే అగర్తలా లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా నుంచి గురువారం ఉదయం బయలుదేరింది. అస్సాంలోని కొండ ప్రాంతం అయిన లందింగ్, బదార్‌పూర్ ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైలును వెంటనే ఆప్రాంతానికి పంపించారు. ఈ రైలుతోపాటు మెడికల్ బోగీలు కూడా అక్కడకు చేరుకున్నట్లు రైల్వే అదికారులుత ఎలిపారు. లందింగ్ బదార్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలన్నింటినీ సస్పెండ్‌చేసినట్లు ఈశాన్య ప్రాంటియర్ రైల్వే ప్రకటించింది. ఈరూటు సింగల్‌లైన్ రూట్ కావడంతో ఇతరత్రా రాకపోకలన్నింటినీ బంద్ చేసి ప్రమాద బాధితులకోసం రైల్వే హెల్ప్‌లైన్లు కూడా ప్రారంభించినట్లుఈ శాన్యప్రాంటియర్ రైల్వే సిపిఆర్ఒ వెల్లడించారు.

## బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారంట్



**ఢాకా, అక్టోబరు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అరెస్టు వారంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. నవంబరు 18 లోపు షేక్ హసీనాను నిర్బంధించి, తమ ఎదుట హాజరు పరచమని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్ల గురించి విద్యార్థుల హింసాత్మక నిరసనలు వెల్లువెత్తటంతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగటం విదితమే. ఆ తర్వాత హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు చెలరేగిన దారుణ మారణహోమంతో పాటు ఇతర ఆరోపణలు ఎదుర్కొన్న హసీనాపై 60 వ్యతిరేక ఫిర్యాదులు ఐసిటికి వచ్చాయి. ఇటీవల ట్రిబ్యునల్ దర్యాప్తు చేయటం ఆరంభించింది. భారత్‌లో తలదాచుకొన్న ఆమెను బంగ్లాదేశ్‌కు ఎలాగైనా తిరిగి రప్పిస్తామని ఐసిటి కొత్త ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించటానికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా పాలనలో అసంతృప్తి చెందిన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళనలు జరిపి, ఆమె భారత్‌లో ఆశ్రయం పొందటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టబద్ధంగా బంగ్లాదేశ్‌కు హసీనాను అప్పగించమంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయింది. ఆమె పాలనలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటువంటి పాస్‌పోర్టు కలిగి ఉన్నవారు కొన్ని పరిమిత దేశాలు వీసా లేకుండానే ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. ప్రధాని పదవినుండి వైదొలగి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా ఎక్కడా బాహాటంగా కనిపించలేదు. కాగా, బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, హసీనాను అప్పగించటంపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత భారత ప్రభుత్వం పైనే ఉందని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.

## సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలోచేర్చారు. న్యాయదేవత మరో చేతిలో కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది.

## ఎస్టీగురుకుల పాఠశాలలకు మహర్షి వాల్మీకి పేరు

### కర్ణాటకప్రభుత్వం కీలక నిర్ణయం

**బెంగళూరు, అక్టోబరు 17:** వాల్మీకి జయంతి సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలన్నింటికీ కూడా మహర్షి వాల్మీకి గురుకుల విద్యాసంస్థలుగా పేరు మార్చినట్లు ఉత్తర్వులు జారీచేసింది. అదనంగా రాయ్‌చూర్ యూనివర్సిటీకికూడా మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా పేరును మార్చినట్లు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. విశిష్టకవి మహర్షి వాల్మీకి జయంతిని గురువారం పర్వదినంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా తన సోషల్‌మీడియా ఖాతాలో ఇదేఅంశాన్ని ప్రకటించారు. దళిత జీనియస్, ఆదికవివాల్మీకి మహోన్నత రామాయణాన్ని రచించారని, జన్మతహా వచ్చిన అత్యంత విలువైన గుణంగా భావించామన్నారు. క్షేత్రస్థాయినుంచి అనేకమంది భావితరం ప్రతిభావంతులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా అందరికీ నాదబంధాస్ అని ప్రకటించారు. విధాన సౌధకు ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని స్కూళ్లు, కళాశాలలు కూడా వాల్మీకి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఇవ్వడంతో మూతపడ్డాయి.

# ఇంధన రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు 7.5 లక్షల మందికి ఉపాధి లక్ష్యంగా ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ప్రభుత్వం ఖరారు చేసింది. ఎక్స్ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని ట్వీట్ చేశారు. ఈ విధాన కాల వ్యవధి ఐదేళ్లుగా నిర్దేశించింది. 2025-2030 మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ విధానం వర్తిస్తుంది. వాటి ద్వారా రానున్న ఐదేళ్లలో ప్రభుత్వానికి రూ.67 వేల కోట్ల ఆదాయం లభిస్తుందని అంచనా వేస్తోంది. ప్రాజెక్టు జీవిత కాలంలో ప్రభుత్వానికీ వివిధ పన్నుల రూపేణా రూ.1.98 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని భావిస్తోంది. అన్ని పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి తయారీ ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తిస్తుంది. మొదట వచ్చిన ప్రాజెక్టులకు తొలి ప్రాధాన్యం ఇస్తారు. అన్ని ప్రాజెక్టులకు భూముల మార్పిడి ఛార్జీల మిన మాయి ంపు. గతంలో కేటాయించిన ప్రాజెక్టులను కూడా నూతన క్లీన్ ఎనర్జీ పాలసీలోకి మార్చుకునే వెసులుబాటు. సింగిల్ విండో విధానంలో అనుమతులు. ఈ రంగంలో వచ్చే సాంకేతిక మార్పులపై శిక్షణ కోసం క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు.

# మూడు నెలల్లో 5,500 బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్‌ల ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం : డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్



జెడ్డంగిలో బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంబిస్తున్న డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్

**రాజవొమ్మంగి, అక్టోబరు 17, ప్రభాతవార్త** మూడు నెలల్లో ఇండియాలో 69 జోన్ల పరిధిలో గల 5,500 బ్యాంక్ ఆప్ ఇండియా బ్రాంచ్‌లు ద్వారా రూ.1,760 కోట్లు ఆదాయం వచ్చిందని,విశాఖ జోన్ ప్రధమస్థానంలో నిలిచినట్లు డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జెడ్డంగి గ్రామంలో నూతన భవనంలో ఏర్పాటు చేసిన బ్రాంచ్‌ను గురువారం ఆయన ప్రారంబించారు. ఈబ్రాంచ్ ద్వారా బంగారు రుణం తీసుకునే సౌకర్యం ఉందన్నారు.అనంతరం బ్యాంక్ ఆఫ్ ఇండియా సేవలపై మాట్లాడుతూ రాష్ట్రంలో బ్యాంక్ ఆఫ్ ఇండియాను 2020సం.లో విశాఖపట్టణం, విజయవాడ రెండు జోన్లుగా విభజన జరిగిందన్నారు. విజయవాడ జోన్‌కు 83 బ్రాంచ్‌లు, విశాఖపట్టణం జోన్‌కు 76 బ్రాంచ్‌లు కేటాయించి ఒక్కో జోన్‌కు రూ.5వేల కోట్లు వ్యాపార లావాదీవీలకు ఇవ్వడం జరిగిం దన్నారు. నేడు విశాఖ జోన్ 12 వేల కోట్లు ప్రగతితో నేడు ప్రధమస్థానంలో ఉందన్నారు. రూ.3వేల కోట్లు బంగార రుణాలను ఇచ్చినట్లు వెల్లడించారు. విశాఖజోన్ పరిధిలో రూ.3వేల కోట్లు బంగారు రుణాలను ఇచ్చామన్నారు. పార్వతీపురం, బోగాపురం, నరసన్నపేట, జగ్గంపేట ప్రాంతాల్లో నూతనంగా బ్రాంచ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. 92 ఎటియంలు పనిచేస్తున్నాయని అన్నారు. 10 శాతం మార్జిన్ మనీతో బ్యాంక్ గ్యారంటీ ఇచ్చే సౌకర్యం ఉందన్నారు. గృహ, వాహన రుణాలు కూడా ఆర్‌బిఐ నిబంధనలు ప్రకారం ఇస్తామన్నారు. అనంతం వినియోగదారులుతో జరిగిన సమావేశంలో సీతారామ్ మాట్లాడుతూ బ్యాంక్ కామదేనువు లాంటిదని అన్నారు. బ్యాంక్ అభివృద్ధి మీఅందరి సహకారంతో ముందుకు వెళ్తుందన్నారు. జడ్డంగి బ్రాంచ్ ఏర్పాటు చేసి 43 సం.లు అయ్యిందన్నారు. 40 గిరిజన గ్రామాల ప్రజలకు బ్యాంక్ సేవలను అందిస్తున్నట్లు వివరించారు. ఈఏడాది ఈ బ్రాంచ్ ద్వారా రూ.60 లక్షలు పంట రుణాలు, రూ.3 కోట్లుమహిళా సంఘ రుణాలను ఇచ్చామన్నారు. నూతన భవనం వేగంగా పూర్తి కావడానికి కృషిచేసిన సర్పంచ్ మురళీకృష్ణను డిప్యూటీ జోనల్ మేనేజర్, బ్రాంచ్ సిబ్బంది పుష్ప గుచ్ఛాలను ఇచ్చి, శాలువాని కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ జోనల్ మేనేజర్ సీతారామ్, సెక్యూరిటీ ఆఫీసరు జగదీష్, జనరల్ ఆపురేషన్స్, సీనియర్ మేనేజర్ అజారుద్దీన్, యూనియన్ మెంబర్సు స్వామి, అప్పారావు, జెడ్డంగి బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్, టి.సునీల్, కె.నూకరాజు, కె.అప్పన్నబాబు, జెడ్డంగి సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, యంపిటిసి కానెం అచ్చియ్యమ్మ, ఉపసర్పంచ్ లోతా దుర్గ, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి, మాజీ సొసైటీ అద్యక్షులు శింగిరెడ్డి రామకృష్ణ, గణజాల తాతారావు, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సింగిరెడ్డి రవి. వూర కామేశ్వరరావు, తోట సూరిబాబు, వూర తాతాజీ, అడపా వెంకటరమణ, వాశంశెట్టి గంగాధర్, వూర సూరిబాబు, చెక్కా పండుబాబు, కురుముళ్ళ శ్రీనివాస్, గణజాల నాగేశ్వరరావు, బారంగి భూషణం, కొప్పిశెట్టి దుర్గబాబు, సింగిరెడ్డి సురేష్, మహిళా సంఘ సభ్యులు పద్మసుందరి, లావణ్య, చిన్ని, భూదేవి, ఖాతాదారులు పాల్గొన్నారు.

# 175 నియోజకవర్గాల్లో ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో తొలిసారి ప్రైవేటు పరిశ్రమల పార్కుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి అభివృద్ధికి ముందుకు వచ్చేవారికి తగిన ప్రోత్సాహకాలు అందించే పాలసీని ప్రభత్వం నిర్ణయం తీసుకుంది. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ విధానం ప్రకారం ఎవరైనా ఔత్సిహికులు ప్రైవేటు పరిశ్రమల పార్కులను అభవృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేసేందుకుగాను 175 నియోజకవర్గాల్లోనూ ఒక్కొక్కటి చొప్పున ప్రైవేటు పరిశ్రమల పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. భూమి కొని, పరిశ్రమలు ఏర్పాటు చేసి, నిర్వహించడం భారమయ్యే చిన్న పరిశ్రమలకు ప్రైవేటు ఇండస్ట్రియల్ పార్కులు దున్నగా నిలుస్తాయి. పరిశ్రమలకు అవసరమయ్యే స్టోరేజి ఉత్పత్తులకు అనువైన స్థలం, రవాణ సదుపాయం వంటి మౌలిక సదుపాయాలను ఈ పార్కుల్లో కల్పిస్తారు. ఇలాంటి ప్రైవటే ఇండస్ట్రీయల్ పార్కులను కేరళలాంటి రాష్ట్రాల్లో అభివృద్ధి చేశారు. మన రాష్ట్రంలో సరికొత్త ప్రయోగం. వీటి ఏర్పాటుతో పెట్టుబడులు రావడంతోపాటు ఉత్పత్తి రంగమూ అభివృద్ధి చెందుతుంది. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయి. స్థలాన్ని సేకరించుకోలేని చిన్న పరిశ్రమలకు చేయూతగా నిలుస్తాయి అని పరిశ్రమల వర్గాలు చెబుతున్నాయి. ఆక్వా వ్యవసాయం ఉద్యాన ఉత్పత్తుల ప్రాసెసింగ్, బయో టెక్నాలజీ డిఫెన్స్ ఏరోస్పేస్ డ్రోన్లు ఎలక్ట్రిక్ వాహనాలు, జెమ్స్ జువెలనరీ తోళ్ల ఫుట్‌వేర్ ఫార్మాస్యూటికల్స్ , సెమీకండక్టర్ ఎలక్ట్రానిక్స్ టెక్స్‌టైల్స్ బొమ్మల తయారీ పరిశ్రమల ఈ పార్కులను వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించారు.

# పోలవరం ప్రాజెక్టు పనులకు రూ.788కోట్లతో టెండర్లు

## 86కిలో మీటర్ల ఎడమ ప్రధాన కాలువ పనులకు మోక్షం

**అమరావతి, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు పనులను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పాటు పనులు ప్రారంభించేందుకు కూడ దూకుడు పెంచింది. వారం రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.2807కోట్లు విడుదల చేసిన నేపథ్యంలో ఏ మాత్రం ఆలస్యం చేయకుండా పనులు చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. అందులో భాగంగా గురువారం పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను చేపట్టేందుకు 788కోట్లు మంజూరు చేయడమే కాకుండా టెండర్లు కూడ పిలిచింది. 86కిలోమీటర్ల ప్రధాన కాలువ పనులు చేపట్టేందుకు టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. 135, 5ఏ, 6ఏ ప్యాకేజీల్లో అసంపూర్తి పనులను చేపట్టేందుకు టెండర్లు పిలిచింది. ఎడమ ప్రధాన కాలువలో డిజైన్లు సిద్ధం చేయడంతో పాటు అంచనాలు తయారి, మెయిన్ కెనాల్ తవ్వకం, లైనింగ్ పనులు చేపట్టేందుకు 25.600కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 69.63కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 51.600 నుండి 69.145కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 107.84కోట్లతోనూ టెండర్లు పిలిచారు. అదేవిధంగా 93.700కిలో మీటర్ల నుండి 111కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 293.66కోట్లతో టెండర్లు పిలిచారు. అలాగే 111కిలో మీటర్ల నుండి 136.780కిలో మీటర్ల వరకు పనులు చేపట్టేందుకు 317.17కోట్లతో టెండర్లు పిలిచింది. నేటి నుండి టెండర్ల ప్రక్రియ ప్రారంభం అవుతుంది. టెండర్లు దాఖలు చేసేందుకు నవంబర్ 1 చివరి గడువుగా పేర్కొన్నారు.

# స్వర్ణకారుల 60యేళ్ల కల నెరవేర్చారు

## - స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుపై మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన లక్ష్మీనరసింహా గోల్డ్‌స్మిత్ వెల్ఫేర్ సొసైటీ



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే స్వర్ణకార కారొ ్పరేషన్ ఏర్పాటుచేసి స్వర్ణకారులను ఆదుకుంటామని మంగళగిని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేష్ నిలబెట్టకున్నారు.ఈ మేరకు కారొ ్పరేషన్ ఏర్పాటుపై మంత్రి వర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.దీ ంతో కార్పొరేషన్ ఏర్పాటుకు కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌ను మంగళగిరికి చెందిన లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలసి కృతజ్ఞతలు తెలిపారు.కేక్ కట్ చేయించి తమ ఆనందాన్ని పంచుకున్నారు.

అనంతరం మంత్రిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబందించి అందరూ కలసి కూర్చొని విదివిధానాలు రూపొందించాలని కోరారు.మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులతో పాటు పెద్దఎత్తున స్వర్ణ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా దామోదర నాయుడు పదవీ బాధ్యతల స్వీకరణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** పశుసంవర్ధక శాఖ సంచాలకులుగా డా.టి. దామోదర నాయుడు విజయవాడ ఎంజీ రోడ్ లోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకుల వారి కార్యాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది. శ్రేయోభిలాషులు డా.దామోదర నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖా సంచాలకులు డా.దామోదర నాయుడు అధికారులతో సమీక్షించారు. మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ ముఖ్యకార్య నిర్వహణాధికారి డా.ఎమ్.శ్రీనివాస రావు, సిబ్బంది పాల్గొని నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన పశుసంవర్ధక శాఖ సంచాలకులు డా.దామోదర నాయుడుకు అభినందనలు తెలియజేశారు.

# మహిళలను అన్నిరకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా? ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ధ్వజం

**హైదరాబాద్, అక్టోబరు 17,ప్రభాతవార్త:** మహిళలను పట్టించుకోకుండా అన్ని రకాలుగా అణిచివేసింది కెసిఆర్ కాదా వారి నాయకత్వంలో మీరు పనిచేశారు అంటూ హరీశ్‌రావుపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఒక విడియో ప్రకటనలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం మానుకోవాలని నేడు మహిళ పట్ల ప్రేమ ఉన్నట్లు హరీష్‌రావు తెగ మాట్లాడుతున్నారని గతంలో మీ ప్రభుత్వ పాలనతో మంత్రి వర్గంలో మహిళలకు అవకాశం ఇవ్వలేదని గుర్తుచేశారు. మహిళా సంఘాలను పూర్తిగా నిర్వీర్యం చేయ దంతోపాటు అభయహస్తం ఎత్తి వేశారని ఆయన ఆరోపించారు. బతుకమ్మ చీరలు ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీమంత్రి మీరు ఇచ్చిన చీరలు పాత ఇనుప సామాన్లకు పొలాల్లో పక్షులను భయపెట్టడానికి వాడినారని తెలంగాణ అక్క చెల్లెమ్మలకు అంతా మీ గురించి తెలుసని అన్నారు,. మహిళలపై అపారమైన ప్రేమను ముఖ్యమంత్రి రేవంత్రఎడ్డి చూతున్నారని మహిళా సాధికారత కోసం ఉన్నతంగా జీవించడానికి వారికి ఉచితంగా ఆర్టీసిలో బస్సుప్రయాణం వసతి కల్పించామని తెలిపారు. రూ.500 గ్యాస్ సిలెండర్ ఇస్తున్నామని 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితంగా సరఫరాచేస్తున్నామని తెలిపారు. మహిళల పేరిట హెల్త్ డిజిటల్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. ఆదివాసి బిడ్డ సీతక్కకు బిసి కమ్యూనిటికి చెందిన కొండా సురేఖకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు.

# కమనీయం ఆది దంపతుల గిరిప్రదక్షిణ

## - రెండోరోజు హుండీల లెక్కింపుల ద్వారా రు.2కోట్ల 76లక్షలు



గిరి ప్రదక్షణలో ప్రత్యేక రథంపై నుండి భక్తులను అనుగ్రహిస్తున్న శ్రీ స్వామి అమ్మవార్లు



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న డిప్యూటి ఇఓ రత్నరాజు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 17, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణను గురువారం ఆశ్వయుజ మాస పౌర్ణమి సందర్భంగా ఉదయం 5.55 గంటలకు శ్రీ దుర్గమ్మవారి గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను అమ్మవారి ఆలయం వద్ద ప్రారంభి ంచారు. ఇఓ కెఎస్‌రామారావు ముందుగా గిరి ప్రదక్షణకు సంబంధించిన పూజాది కార్యక్రమాల్లో పాల్గొని టెంకాయకొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. దుర్గమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన కానుకలను రెండో రోజు గురువారం లెక్కింగా రు.2,76,68,347లు నగదు, 140 గ్రాముల బంగారం, 6కెజిల 498 గ్రాముల వెండి లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. శ్రీ దుర్గామల్లేశ్వర సామివార్ల దేవస్థానం డిప్యూటి ఇఓ పర్యవేక్షణలో జరిగిన ఈ లెక్కింపుల్లో విదేశీకరెన్సి 70 యుఎస్‌ఏ డాలర్లు, 5 యూరోలు, ఒమన్ 1 రియల్, ఇంగ్లాండ్ 15 పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 1 రియాల్ చొప్పున లభించాయని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. మొత్తం రెండు రోజుల లెక్కింపుల్లో 6,26,97,047త నదవు, 412 గ్రాముల బంగారం, వెండి 15కెజిల 823 గ్రాములు వున్నాయని, విదేశీ కరెన్సీ 335 యుఎస్‌ఏ డాలర్స్, 5 యూరోలు, ఒమన్ 1.5రియాల్స్ మరియు 900 బైసాలు, ఇంగ్లాండ్ 35పౌండ్లు, ఫిజి 20 డాలర్లు, సౌదీ 16 రియాల్స్, యుఎఇ 20 దిర్హమ్స్, మలేషియా 2 రింగెట్లు, 50 కెనడా డాలర్లు, 5 కువైట్ దినార్లు, 160 ఆస్ట్రేలియన్ డాలర్స్, 6 సింగపూర్ డాలర్సు భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. అలాగే ఈనెల 21న సోమవారం నాడు కూడా హుండీ లెక్కింపులు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో డిప్యూటి ఇఓ రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఏఇఓలు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్, వన్‌టౌన్ పోలీస్ సిబ్బంది, అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు. ప్రతి పౌర్ణమి పర్వదినాన నిర్వహించే గిరి ప్రదక్షణ గురువారం కమనీయంగా జరిగింది. సర్వజగత్తుకు మూలాధారమైన ఆదిదంపతులు గిరి ప్రదక్షణలో భక్తులను తమ చల్లని చూపులతో చిద్విలాసంగా రథంలోని పల్లకీపై వేంచేసి అనుగ్రహించారు. శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు ఉదయం 5.55లకు ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ ప్రారంభానికి ముందుగా గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాతకు పూజలాచరించి టెంకాయలు సమర్పించారు. కోలాట ప్రదర్శనలు, నృత్యకార్యక్రమాలు, పలు రకాల దేవీదేవతా వేషధారణలు, ప్రముఖ వాగ్గేయకారుల భక్తి కీర్తనలను ఆలపిస్తూ కళాకారులు శ్రీ స్వామి అమ్మవార్ల రథానికి ముందుగా ప్రదర్శనలిచ్చారు. భక్తుల జయజయ నాదాల నడుమ ప్రత్యేకరథంలో వేంచేసియున్న శ్రీ గంగాభవానీ సమేత మల్లేశ్వర స్వామివార్లు విద్యాధరపురం, కుమ్మరిపాలెం, నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, బ్రాహ్మణవీధి గుండా శ్రీ అమ్మవారి ఆలయం వరకు గిరి ప్రదక్షణలో భక్తులను అనుగ్రహించారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, మంత్రపఠనాలు, వేదనాదాల తో ముందుగా ఊరేగింపుగా పండితులు, ఆలయ ఇఓ, అధికారులు, సిబ్బంది భక్తులు ఈ గిరి ప్రదక్షణలో పాల్గొన్నారు. మహామండపంకు చేరుకున్న అనంతరం అక్కడ శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గమ్మను గురువారం నాడు పలువురు నూతన వధూవరులు దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మవారి ప్రత్యేక దర్శనం కలిగించిన అనంతరం వారికి ప్రసాదం, శ్రీ దుర్గమ్మవారి తరపున వేదాశీర్వచనాలను వేదపండితులు అందించారు.

# శ్రీకాళహస్తి గ్రామాల అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు



గ్రామాల్లో అధ్వాన్నంగా ఉన్న రోడ్లు దృశ్యం

**తొట్టంబేడు,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి డెప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ రూ.పది కోట్లు మంజూరు చేసారు.దాతో గ్రామాల్లో అభివృద్ధి సంబరాలు చోటు చేసుకున్నాయి.ఐదేళ్ళ పాటుపంచాయతీల్లో అభివృద్ధి ఊసే లేదు.పంచాయతీ,ఎంపిటిసి,జడ్‌పిటిసి ఎన్నికలను వ్యాపారంగా మార్చారు. తరువాత కకేంద్రం నుంచి పంచాయతీలకు వచ్చిన నిధుల్ని కూడా విద్యుత్ బకాయిలంటూ సర్దుబాటు చేసుకున్నారు.దాంతో గ్రామాల్లో సర్పంచ్‌లు దిష్టిబొమ్మలుగా మారారు. ఉమ్మడి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు.పంచాయతీరాజ్ శాఖా మాత్యులుగా పవన్ కళ్యాణ్ మొదటి ప్రాధాన్యతగా నిధులను మంజూరు చేసారు.ఈ నేపథ్యంలో గ్రామాల్లో సిమెంటు రోడ్లు,మురుగునీటి కాలువల నిర్మాణానికి టెండర్ల హంగామా చోటు చేసుకుంది. నాలుగు మండలాల్లో రూ.10కోట్లు మంజూరు: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రేణిగుంట,ఏర్పేడు,శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లోని పంచాయతీల్లో అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు మంజూరు అయ్యింది.ఈ నేపథ్యంలో తొట్టంబేడు మండలంలోని 27 పంచాయతీలకు రూ.1.95కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో 12 పంచాయతీల్లో 34 పనులను మంజూరు చేసారు. చియ్యవరం, సాంబయ్య పాళెం,పెద్ద కనపర్తి,చిట్టత్తూరు, పొయ్య,కొత్త కండ్రిగ గ్రామాల్లో ఒక్కక్క పని మంజూరు చేయగా చిన్నసింగమాల,గుండెలు గుంటలో రెండేసి పనులు మంజూరు చేసారు. అయితే తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన పంచాయతీలకు మాత్రం నిదుల కేటాయింపులో అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.బోనువల్లిలో 3,బసవయ్యపాళెం6 పెద్ద కన్నలిలో 7,తాటిపర్తిలో 9 పనులు మంజూరు చేసారు.ఎన్నికలకు ముందు ఎంపిటిసి తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు.కాబట్టి ఆ పంచాయతీలో 9 పనులు మంజూరు చేసి తమకు పంచాయతీల మీద గల గుర్తింపును చాటుకున్నారు. ఇందులో 24 సిసి రోడ్లు, 10మురుగునీటి కాలువలను నిర్మించుటకు నిర్ణయించారు. శ్రీకాళహస్తి మండలంలో 24 గ్రామాల్లో 67 పనులు: ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని 47 పంచాయతీల్లో 24 గ్రామాలకు పనులు మంజూరు చేసారు. ఇక్కడ 67 పనులను చేపట్టుటకు టెండర్లు పిలిచారు. గ్రామాల్లో మూలపడ్డ పరిపాలనకు జవసత్తాలు కల్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు.అయితే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి అండగానిలిచిన పంచాయతీల్లో మొదటి విడత నిధుల్లో ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలంలోని బి.వెంకటాపురం ఎస్‌టి కాలనీలో 3 పనులు,పెద్దమిట్టకండ్రిగ వేడాం పంచాయతీలో 4 పనులు, సుబ్బానాయుడు కండ్రిగలో 2 పనులకు మంగళవారం ఎంఎల్‌ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించనున్నారు. కాగా కాపుగున్నేరి 5 పనులు, అబ్బాబట్ల పల్లిలో 1 చెర్లోపల్లిలో నాలుగు, చుక్కల నిడిగల్లు దళిత వాడ 1 గుంట కింద పల్లి 1,ఎంపెడు దళితవాడ, గ్రామంలో 3 ఇనగలూరులో 1పోలి పంచాయతీలో 3 పనులు, రామానుజపల్లిలో 2, యార్లపూడిలో ఒరెండు,గంగల పూడిలో 3 కలవగుంటలో మూడు, ఒరెడ్డిపల్లిలో 1పనిని మంజూరుచేసారు. ఏలవేడులో 4,మంగళపురిలో 7,ముచ్చివోలు 3, ఉడమలపాడులో 1 ఎగువవీధిలో 1, తొండమనాడులో 6, రామా పురంలో 1,కమ్మ కొత్తురులో 4 పనులు చేపట్టుటకు తీర్మానం చేసారు. ఆయా గ్రామాల్లో సిమెంటు రోడ్లు, మురుగునీటి కాలువలను నిర్మించ నున్నారు. కాగా రేణిగుంట మండలంలోని 21 పంచాయతీల్లో 19 పంచాయతీలలో 78పనులను చేపట్టుటకు తీర్మానించారు. ఏర్పేడు మండలంలోని 40పంచాయతీల్లో కకూడా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

# అమరావతి అభివృద్ధి పనులకు డిసెంబరు మాసానికల్లా టెండర్లు

## పురపాలక పట్టణాభివృద్ధిశాఖ మంత్రి పొంగూరు నారాయణ



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన అసెంబ్లీ హైకోర్టు నిర్మాణాలు మినహా మిగిలిన అన్ని పనులకు టెండర్లును డిశంబరు మాసాంతానికల్లా పిలువనున్నామని రాష్ట్ర పురపాలక మరియు పట్టనాభివృద్ధి శాఖ మంత్రిపొంగూరు నారాయణ తెలిపారు. ఈ పనులు అన్నీ ఏడాది నుండి రెండున్నరేళ్లలోపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. బుదవారం రాష్ట్ర సచివాలయంలో పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 38వ సీఆర్డిఏ సమావేశం నేడు సచివాలయంలో జరిగిందని ఈ సమావేశంలో రాజధాని అమరావతి అభివృద్ధికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి రాజధాని ప్రాంతంలో దాదాపు 3600 అపార్టుమెంట్లను కట్టడం జరిగిందన్నారు. వాటిలోశాసన సభ్యులు శాసన మండలి సభ్యులు మరియు ఐ.ఏ.ఎస్ అధికారులు నివాసానికి సంబంధించి 432 ప్లాట్లతో కూడిన 18 టవర్ల నిర్మాణాలను గతంలో చేపట్టి దాదాపు పూర్తి చేయడమైందన్నారు. అయితే సివరేజ్ ప్లాంట్ త్రాగునీటి సరఫరా క్లబ్ హౌస్ నిర్మాణ పనులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని రూ.524 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు నేటి సమావేశంలో క్లియరెన్సు ఇచ్చిన నేపథ్యంలో రెండు మూడు రోజుల్లో వాటిని సంబంధించిన టెండర్లను పిలిచి 20 రోజుల్లో ఈ పనులను ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. సీఆర్డిఏ కార్యాలయం కోసం గతంలో తమ ప్రభుత్వం జి 7 ని భవన నిర్మాణాన్ని చేపట్టి స్ట్రక్చర్ పూర్తిచేయడం జరిగిందని, అయితే గత ప్రభుత్వం దాని నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందన్నారు. రూ.160 కోట్లతో దాన్ని పూర్తి చేసేందుకు నేటి సమావేశంలో ఆమోదం తెల్పడం జరిగిందని, గతంలోనే ఈ పనులకు సంబంధించిన టెండర్లు ఖరారు అయిన నేపథ్యంలో వీటి పనులను నాలుగు ఐదు రోజుల్లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీఆర్‌డీఏ, ఏడీసీ, మెప్మా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ మునిసిపల్ ఆఫీసు తదితర కార్యాలయాన్ని ఈ భవనంలో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. 2014-19 మధ్య కాలంలో అమరావతి డెవల్మెంట్ కార్పొరేషన్ దాదాపు 360 కి.మి మేర ట్రంక్ రోడ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందని అవి వివిద దశల్లో ఉన్నాయన్నారు. అయితే వాటి కాలపరిధి పూర్తి అయిన నేపథ్యంలో డిశంబరు మాసాంతానికల్లా తిరిగి టెండర్లను పిలువనున్నామన్నారు.

రాజధాని ప్రాంతం ఎటు వంటి వరదలకు ముంపుకు గురి అయ్యే అవకాశం లేకుండా ఉండేందుకై కొండవీటివాగు, పాలవాగు, గ్రామీటి కెనాల్ డిజైన్లనను రూపొందించే పనిని నెథర్లాండ్ వారికి అప్పగించడం జరిగిందన్నారు.

అమరావతి డెవలెప్మంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్ పర్సన్ లక్ష్మీ పార్థసారది ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అప్పలకుప్ప చేసిన కెసిఆర్, కెటిఆర్

గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. వికా రాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యస్.రాజేష్‌రెడ్డి ప్రమాణ స్వీకారోత్స కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాగుబోతు, తిరుగుబోతు తండ్రి ఉంటే సంసారం ఎలా దెబ్బతింటుందో.. గత పదేళ్ళలో తెలంగాణ రాష్ట్రం కేసీఆర్, కేటీఆర్ హయాంలో అదే తీరుగా నాశనమైందని దుయ్యబట్టారు. రూ.7 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతి నెల రూ. 7 వేల కోటులన వడ్డీ చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన పాత అప్పులు కట్టడానికి ఎంతో ఇబ్బందులు పడుతున్నామని, అప్పు లేని పక్షంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఇప్పటికే అమలు చేసేవారమని అన్నారు. 2017 లోబీఆర్ఎస్ ప్రభుత్వం జీఓ నెంబర్ 44 ద్వారా పూడూరు మండలం దామగుండంలో నేవీ రాడర్ స్టేషన్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చారని, నేడు కేటీఆర్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఎస్.రాజేష్‌రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ రాజేష్‌రెడ్డి ఆద్వర్యంలో గ్రంథాలయాలు అభివృద్ధి పథంలో పయనిస్తూ గ్రామాలలోని ప్రజలకు చేరువ కావాలని తెలిపారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయానికి గతంలో గొప్ప వ్యక్తులు చైర్మన్ బాధ్యతలు నిర్వ హించారని, వారి మార్గంలో రాజేష్‌రెడ్డి పనిచేసి గ్రంథాలయాలను గ్రామాలకు విస్తరించేందుకు కృషి చేయాలన్నారు.

# నిరుద్యోగులను రెచ్చగొడుతున్న కెటిఆర్



## గ్రూప్-1 అభ్యర్థుల సమస్య ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

### టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నిరుద్యోగులను రెచ్చగొడుతున్నాడు, పదేళ్ల నిరంత రాయంగా పరిపాలించి మీరు ఇచ్చిన ఉద్యోగాలెన్నో మాకు చెప్పండి మేం వచ్చిన 9నెలలోనే 50వేల ఉద్యోగాలు ఇచ్చాం అని టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో గ్రూప్-1 ఔత్సాహిక అభ్యర్థులతో టిపిసిసి చీఫ్ గురువారం సమావేశమై మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల పట్ల మాకు చిత్తశుద్ధి ఉందని మీ నాయన ఏడున్నర లక్షల అప్పు మా నెత్తిపై పెట్టడం వల్ల ఆర్థికంగా ఎంత ఇబ్బంది అయినా ఒక్కొక్క గ్యారెంటీ అమలు చేస్తున్నా మని అన్నారు. రైతు రుణమాఫీ చేశాము, ఉచిత బస్సుప్రయాణం వసతి కల్పించాము, 200యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాము అని కాంగ్రెస్ సంక్షేమపథకాల జాబితాను బి.ఎం.కె.గౌడ్ ఏకరువు పెట్టారు.అంతేకాదు అభివృద్ధి కూడా ముందుకు తీసుకొని పోతున్నాం ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అంశాన్ని ప్రస్తావిస్తూ అభివృద్ధిపై తమ చిత్తశుద్ధిని కూడా టిపిసిసి చీఫ్ వివరించారు. కులగణ గురించి బిఆర్ఎస్ నేతలు మాట్లాడుతున్నారు మీరు ఎప్పుడైనా కులగణ ఎప్పుడైనా చేశారా? సకలజనుల సర్వే చేశారు ఆ రిపోర్టు ఎందుకు బయటపెట్టలేదు అని ఆయన ప్రశ్నించారు. మాకు చిత్తశుద్ధి ఉండటం వల్లే మేం కమిటీ వేశాం అని అన్నారు. బహుజన అణగారిన వర్గాల గురించి మాట్లాడే హక్కు మీకు లేదని ఆయన అన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని మా ధ్యేయం ఆదిశలోనే మా కాంగ్రెస్ పాలన సాగుతోందని బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. గ్రూప్-1 అభ్యర్థులు పరీక్షను రీషెడ్యూల్ చేయమన్నారని వాయిదా కోరడంలేదని ఆయన చెప్పారు. సాయంత్రంలోగా ఒక నిర్ణయం తీసుకునేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తుతామని తెలిపారు. అభ్యర్థులు చెప్పిన అంశాలపై అధికారులతో కూడా మాట్లాడుతాను అని ఆయన తెలిపారు. విద్యార్థులు నిరుద్యోగులు ఇబ్బంది పడకుండా చూసే బాధ్యత మాదని మహేష్ కుమార్‌గౌడ్ తెలిపారు. జీవో29 వల్ల ఇబ్బందులు తలెత్తుతాయని జీవో 55 మాత్రమే అమలు చేయాలని గ్రూప్ వన్ అభ్యర్థులు మహేష్‌కుమార్‌తో చర్చల సందర్భంగా పట్టుపట్టినారు. కోర్టు డైరెక్షన్సద్వారా క్లారిటీతో పరీక్షలు నిర్వహించాలని అభ్యర్థులు సూచించారు. మొన్న గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో తప్పులు ఉన్నాయని తెలిపారు.



## కొమురంభీమ్ పోరాటస్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధి

### గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతిలో మహేష్‌కుమార్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** కొమురంభీమ్ పోరాట స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి బాటలు వేద్దామని టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో కొమురంభీమ్ వర్ధంతి, వాల్మీకి జయంతి సందర్భంగా ఆయన వారి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళ్ళు అర్పించారు. ఇద్దరు మహనీయులు సూర్యచంద్రులు ఉన్నంతవరకు చరిత్రలో ఉంటారని ఆయన కొనియాడారు. గిరిజన ఫైనాన్స్ కార్పొరేషన్ ట్రైకార్ చైర్మన్ డా. బెల్లయ్య నాయక్ మాజీ ఎమ్మెల్యే ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ గణేష్ రాథోడ్, ఇ.కిషన్‌నాయక్, గణేష్‌నాయక్ సత్యనారాయణ తదితరులు పాల్గొని నివాళ్ళు అర్పించారు. 84వ వర్ధంతి సందర్భంగా కొమురంభీమ్ పోరాటాలను వారు గుర్తు చేసుకున్నారు.

**ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలు**

తొలి సంస్కృత కవిగా పిలవబడే వాల్మీకి గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదని ఎక్సైజ్ అడిషన్ కమిషనర్ అజయ్ రావు అన్నారు. గురువారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో వాల్మీకి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాల్మీకి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆబ్కారీ కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అజయ్ రావుతో పాటు రంగారెడ్డి డిప్యూటీ కమిషనర్ దశరథ్, రంగారెడ్డి, హైదరాబాద్ అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్ కుమార్ రెడ్డితో పాటు ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌ను నిరుద్యోగులు నమ్మరు

### టిపిసిసి అధికార ప్రతినిధి చలగాని దయాకర్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** తెలంగాణ నిరుద్యోగులు కెటిఆర్‌ను నమ్మరని చనగాని దయాకర్ టిపిసిసి అధికార ప్రతినిధి అన్నారు. గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ తొమ్మిది నెలల్లో 60వేల ఉద్యోగాలను భర్తీ చేశామని తెలిపారు. పదేళ్లలో యూనివర్సిటీలలో ఎందుకు నియామకాలు చేయలేదని నిలదీశారు. జీతాలు అడిగిన ఆశా వర్కర్లను లాఠీలతో కొట్టిన విషయం కెటిఆర్ మరిచిపోయారా అని ప్రశ్నించారు. గ్రూప్ వన్ లీకేజీలో మీ పాత్ర ఉందని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పదేపదే చెప్పారు కదా అని ఆయన గుర్తుచేశారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి గ్రూప్ వన్ నిర్వహించలేని దద్దమ్మలు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం ఏంటని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనలో గురుకులాలను నిర్లక్ష్యం చేశారు. మెడికల్ కళాశాలలో ఐసిజి లేదు కలెక్టరేట్లు లేవని విభజించి పాలించారని దుయ్య బట్టారు. తెలంగాణలో అరాజకత్వపాలనతో పెయిడ్ ఉద్యమాలను పెంచి కెటిఆర్ పోషిస్తున్నాడు. నిరుద్యోగుల ఆత్మహత్యలకు మీరు కారణం కదా అని నిలదీశారు.

## ప్రతి జిల్లాకు ఎలక్ట్రిక్ సూపర్‌లగ్జరీ బస్సులు

**ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు పెరిగిన డిమాండ్**

**ఇప్పటికే గ్రేటర్ పరిధిలో 6 ఏర్పాటు**

**త్వరలో రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పేందుకు సన్నాహాలు**

**స్థలాలు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదిక**

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** పర్యావరణానికి మేలు చేయడంతో పాటు నిర్వహణ వ్యయాన్ని తగ్గించుకునే దిశగా టీజీఎస్‌ఆర్టీసీ చర్యలు చేప ట్టింది. ఇందులో భాగంగా రాబోయే రెండేళ్లలో భారీ సంఖ్యలో ఎలక్ట్రిక్ బస్సులను రోడ్లపై ప్రవేశపెట్టే దిశగా కసరత్తు చేస్తోంది. భవిష్యత్‌లో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సుల డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నుంచి అన్ని జిల్లాలకు ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను నడపాలని టీజీఎస్‌ఆర్టీసీ యోచిస్తోంది. ఇటీవలే జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు 35 బస్సులను ప్రారంభించారు. ఇదే తరహాలో ప్రతీ జిల్లాకు నగరం నుంచి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను తిప్పాలని టి ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని నిర్ణయించిన నేపథ్యంలో ఎలక్ట్రిక్ చార్జింగ్ స్టేషన్లకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో ఒక్కో ఎలక్ట్రిక్ బస్సు డిపోలో 80 నుంచి 100 బస్సులకు ఒకేసారి చార్జింగ్ పెట్టేలా చార్జింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నారు. గ్రేటర్‌లో ఇప్పటికే కంటోన్మెంట్, మియాపూర్, హెచ్‌సియు, ముషీరాబాద్, హయత్‌నగర్ డిపోల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. వీటితో బస్సులను చార్జింగ్ చేసి నడుపుతుండటంతో టీ ఆర్టీసీకి డీజిల్ భారం అధిక శాతం తగ్గినట్లయింది. దీంతో రీజినల్ రింగ్ రోడ్డు పరిధిలో ఒక్కో డిపోను రూ.100 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా 10 ఎలక్ట్రిక్ బస్ డిపోలను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కోకాపేట, ఐటీ కారిడార్ వంటి ఎలక్ట్రిక్ బస్ డిపోల ఏర్పాటుకు స్థలాలు కేటాయించాలంటూ ఇటీవల ప్రభుత్వాన్ని కోరింది. కాగా, ప్రస్తుతం గ్రేటర్ జోన్ పరిధిలో ఆర్టీసీ మొత్తం 2800 బస్సులు నడుపుతుండగా, వాటిలో 40 పుష్పక్ బస్సులతో కలిపి 115 ఎలక్ట్రిక్ బస్సులు ఉన్నాయి. 2024 డిసెంబర్ నాటికి 500, 2025లో 1900 ఎలక్ట్రిక్ బస్సులు అవుటర్ లోపల అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తోంది. డీజిల్ బస్సులను క్రమంగా తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు. నూతన ఎలక్ట్రిక్ బస్సు డిపోల ఏర్పాటు కోసం పలు ప్రైవేట్ కంపెనీల ప్రతినిధులతో టీ ఆర్టీసీ ఉన్నతాధికారులు సంప్రదింపులు జరిపారు.

## ఒయు పోలీసులు తమను అకారణంగా కొట్టారు: సందీప్‌రెడ్డి



తనను పోలీసులు కొట్టారని చూపిస్తున్న సందీప్ రెడ్డి

**హైదరాబాద్ (తార్నాక), అక్టోబరు 17, ప్రభాతవార్త:** తమను ఒ.యూ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి పోలీసులు అకారణంగా కొట్టారని తార్నాకకు చెందిన ఇంద్రసేనారెడ్డి కుమారులు సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామిరెడ్డి ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ ఆవరణలో మాట్లాడుతూ ఎవరో తమపై ఫిర్యాదు చేస్తేతమను ఇన్స్పెక్టర్ పిలిపించాడని దీంతో తాము అకారణంగా ఎందుకు పిలిపించారని చెప్పడంతో తమపై పోలీసులు విచక్షణారహితంగా మొఖంపై, చాతిపై దాడి చేయడంతో పాటు బూతు మాటలు తిట్టారని బాదితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. తమపై దాడి చేసిన పోలీసులపై తాము ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాగా ఈ విషయంపై ఒయు ఏసీపీ జగన్‌ను వివరణ కోరగా తార్నాకలో స్పోర్ట్స్ స్క్వేర్ గేమింగ్ జోన్ నిర్వహించే ఇంద్రసేనా రెడ్డి అతని కుమారులైన సందీప్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శివరామి రెడ్డిలను స్టేషన్‌కు పిలిపించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో తమను స్టేషన్‌కు ఎలాంటి ఫిర్యాదు లేకుండా పరువు గల తమను ఎందుకు పిలిపిస్తారని పోలీసులతో వారు వాగ్వాదానికి దిగారని అయితే తమ పోలీసులు, వారికి మధ్య వాగ్వాదం తోపులాట జరిగిందని తెలిపారు. స్టేషన్‌పై ఎలాంటి దాడి జరుగలేదని ఏసీపి వివరణ ఇచ్చారు.

## తెలుగు వర్సిటీ యుజి, పిజి కోర్సుల ప్రవేశ కౌన్సెలింగ్

**హైదరాబాద్ (నాంపల్లి), అక్టోబరు 17, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25 విద్యాసంవత్సరానికి యుజి, పీజి కోర్సులకు ఈ నెల 3, 4తేదీల్లో నిర్వహించిన ప్రవేశపరీక్షా ఫలితాలను ప్రకటించడం జరిగిందని, వాటి ఫలితాలను పిఎస్‌టియు. ఆర్గ్; డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తెలుగు యూనివర్సిటీ.ఎసి.ఇన్ లలో చూడవచ్చునని, ప్రవేశపరీక్షలో కనీస ఉత్తీర్ణత పొందిన అభ్యర్థులు మాత్రమే కౌన్సిలింగ్‌కు అర్హులని విశ్వవిద్యాలయం సెంట్రల్ అడ్మిషన్ కమిటీ, హైదరాబాద్ డైరెక్టర్ డా. బి.రాధ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో కౌన్సిలింగుకు హాజరు కావాలని, రిజర్వేషన్ పొందే విద్యార్థులు కులధ్రువీకరణ, ప్రస్తుత సంవత్సర ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో కౌన్సిలింగుకు హాజరు కావాలన్నారు. అదనపు సమాచారం కోసం కౌన్సిలింగ్‌కు ముందు డైరెక్టర్, సెంట్రల్ అడ్మిషన్ కమిటీ వారిని సంప్రదించవచ్చొన్నారు.

**కౌన్సెలింగ్ వివరాలు**

1). ఎంఎ తెలుగు (వరంగల్), 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, వరంగల్ ప్రాంగణం; 2). ఎంఎ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, 23 బుధవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 3). ఎంఎ హిస్టరీ, కల్చర్ అండ్ టూరిజం, 24 గురువారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 4). ఎంఎ తెలుగు (హైదరాబాద్), 24 గురువారం మధ్యాహ్నం 2గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్; 5). ఎంఎ జ్యోతిషం, 25 శుక్రవారం ఉదయం 11గంటల నుండి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బాచుపల్లి, హైదరాబాద్.

బిఎఫ్ఎ., ఎంపిఎ డ్యాన్స్, ఎంపిఎ ఫ్లోక్‌ఆర్ట్స్, పీజి డిప్లొమా ఇన్ యోగా, డిప్లొమా ఇన్ లైట్‌మ్యూజిక్, సర్టిఫికెట్ ఇన్ ఫోటోగ్రఫీ అండ్ వీడియోగ్రఫీ, సర్టిఫికెట్ ఇన్ యానిమేషన్ అండ్ విఎఫ్ఎక్స్ కోర్సులలో అర్హత (ప్రొవిజనల్) పొందిన అభ్యర్థులు 23 నుండి 26వ తేదీలోపు సంబంధిత శాఖల్లో నిబంధనల మేరకు నిర్ణీత ఫీజులను చెల్లించి ప్రవేశం పొందవచ్చు. కౌన్సిలింగ్/కోర్సుల్లో ప్రవేశాలకు హాజరమ్యే అభ్యర్థులు దిగువ పేర్కొన్న సర్టిఫికెట్లతో 1. ఎస్ఎస్‌సి, 2. ఇంటర్మీడియట్, 3. డిగ్రీ సర్టిఫికెట్, 4. క్యాస్ట్ సర్టిఫికెట్, 5. ఇన్‌కం సర్టిఫికెట్, 6. ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్, 7. మైగ్రేషన్ సర్టిఫికెట్, 8. గ్యాప్ సర్టిఫికెట్ అండ్ అన్ని సర్టిఫికేట్ల 3 జీరాక్స్ కాపీలు.... 3 ఫోటోలతోసహా హాజరు కావలసి ఉంటుందని డైరెక్టర్ వివరించారు.

## ఆర్‌జియుకెటి ఇన్‌ఛార్జి విసిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్

### హైదరాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** బాసరలోని రాజీవ్‌గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ(ఆర్‌జీయూకేటీ) ఇన్‌ఛార్జ్ వైస్ ఛాన్సలర్‌గా జేఎన్‌టీయూకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ బాధ్యతలు తీసుకున్నారు. ఆర్‌జీయూకేటీ ఇన్‌ఛార్జ్ వీసీగా గోవర్ధన్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయగా.. గురువారం హైదరాబాద్‌లో ఉన్న యూనివర్సిటీ క్యాంప్‌న కార్యాలయంలో ప్రొఫెసర్ గోవర్ధన్ ఇన్‌ఛార్జ్ వీసీగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇన్‌ఛార్జ్ వీసీగా వ్యవహారించిన ప్రొఫెసర్ వెంకటరమణ నుంచి ఆయన బాధ్యతలు స్వీకరించారు. గురువారం బాధ్యలు స్వీకరించిన ప్రొఫెసర్ గోవర్ధన్ నేడు(శుక్రవారం) బాసరలోని యూనివర్సిటీలో పర్యటించనున్నారు. నల్గొండ జిల్లాకి చెందిన ప్రొఫెసర్ ఏ గోవర్ధన్ జేఎన్‌టీయూలో ప్రొఫెసర్‌గా కొనసాగుతున్నారు. గతంలో జేఎన్‌టీయూ రిజిస్ట్రార్‌గా రెక్టార్‌గానూ పనిచేశారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్, దేవి రవీందర్, మన్నెరాజు తదితరులు

## ఇందిరమ్మ కమిటీలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి

### రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు గడీల కుమార్‌గౌడ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త :** సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక విషయంపై రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీ ఏర్పాటుకు జారీ చేసిన జీవో 33లో ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిల భాగస్వామ్యం లేకపోవడం స్థానిక ప్రజాప్రతినిధులను అవమానించడమేనని తెలంగాణ రాష్ట్ర ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు గడీల కుమార్‌గౌడ్ అన్నారు. ఈమేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీలకోసం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల్లో సర్పంచ్ లేదా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామంలోని కొందరి భాగస్వామ్యంతో కమిటీ ఏర్పాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. అందులో ముఖ్యంగా ప్రజలనుంచి ప్రత్యక్షంగా ఎన్నుకోబడ్డ ఎంపిటిసి, జెడ్పీటిసి, ఎంపిపిలకు ప్రాధాన్యత కల్పించకపోవడం బాధాకరమన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులుగా ప్రజాసంక్షేమంకోసం పనిచేస్తున్న స్థానిక ప్రజాప్రతినిధుల పట్ల చిన్నచూపు సరికాదన్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసి, ఎంపిపి వంటి ప్రజాప్రతినిధులు లేని కమిటీని వాలంటరీ కమిటీ లేదా కార్యకర్తల కమిటీగానే ఎంపిటిసిల సంఘం భావిస్తుందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం దీనిపై పునరాలోచించి ఇందిరమ్మ కమిటీలో ప్రజాప్రతినిధు లందరినీ చేర్చేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడకపోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధిలేక పారిశుద్ధ్యం కుంటు పడుతుందని ప్రభుత్వం వెంటనే కులగణన నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఉపాధ్యక్షులు మన్నెరాజు, రాష్ట్ర నాయకులు తమన్నగారి సంగన్న, హరిగే అశోక్, మోహన్‌రెడ్డి, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు రోజులుగా కాలేజీలు నడవడం లేదు

### పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించండి

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆర్.కృష్ణయ్య వినతి

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులతో నాలుగు రోజులుగా రాష్ట్రంలోని సుమారు 1,800 కాలేజీలు బంద్‌ను పాటిస్తు న్నాయని దీంతో దాదాపు 20లక్షలమంది ఇంటర్, డిగ్రీ, పిజివిద్యార్థులకు



డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కను కలిసిన అనంతరం మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

కాలేజీలకు వెళ్లకుండా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న 4వేలకోట్ల ఫీజుల బకాయిలను విడుదల చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య, ఉపమఖ్యమంత్రి మల్లుభట్టివిక్రమార్కను కోరారు. ఈమేరకు గురువారం ప్రజాభవన్‌లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గతనాలుగు రోజులుగా 1800 కాలేజీలు బంద్ జరుపుతున్నాయని ఫీజులు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తయినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. దీంతో ఉన్నత కోర్సుల్లోకి వెళ్లే విద్యార్థులకు సీట్లు వచ్చినా చదవలేని పరిస్తితి నెలకొందన్నారు. అలాగే కళాశాల యాజమాన్యాల పరిస్థితి సైతం అస్తవ్యస్తంగా మారి ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక, భవనాలకు అద్దెలు, కరెంట్‌బిల్లులు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో భవనాల యజమానులు సైతం ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని కనీసం రోజు వారి నిర్వాహణ చేసే పరిస్థితి లేదన్నారు. కావున ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లిస్తే తప్పా కళాశాలలు నిర్వహించలేని పరిస్థితుల్లో బంద్‌కు పిలుపునిచ్చిటన్లు తెలిపారు. కావున డిప్యూటీ సిఎం చొరవతీసుని కాలేజీలకు ఫీజుల బకాయిలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలేజీల యాజమాన్యాల అధ్యక్షులు సూర్యనారాణరెడ్డి, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, సుభాష్‌రెడ్డి, నరసింహ యాదవ్, రమేష్‌గౌడ్, గొరిగె మల్లేష్‌యాదవ్, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అద్దెలు చెల్లించడం లేదని తరగతులు బంద్ చేస్తే చర్యలు

### ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల బకాయిల బాధ్యత మాదే

### మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫీజు రీయింబర్స్‌మెంట్, గురుకుల పాఠశాలల అద్దెలు చెల్లించడం లేదని తాళలు వేసి తరగతులు బంద్ చేస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా కేడెం లింగమూర్తి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలు చేపడుతుందని..బకాయిలు చెల్లించే బాధ్యత ప్రభుత్వంపై ఉందని కాలేజీలు మూసి వేసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టె కార్యక్రమాలు చేస్తే



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్

కఠిన చర్యలు తప్పవన్నారు. అద్దె బకాయిల కోసం రూ.వంద కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ గత ప్రభుత్వం వందల కోట్లు పెండింగ్‌లో పెట్టింది ప్రతిదీ చెల్లిస్తామన్నారు. 5 వేల కోట్లతో 29 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్‌లకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాలలో ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల కాంప్లెక్స్ నిర్మించడానికి స్థల సేకరణ చేస్తే నరెండో దశలో నిధులు మంజూరు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటున్న సమర్థవంతంగా పాలన సాగిస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్ష రుణమాఫీ నాలుగు దశల్లో చేయని వారు రూ.2 లక్షల రుణమాఫీపై మాట్లాడం సిగ్గుచేటన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి రైతుకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని రూ.2 క్షల పైన ఉన్న వారికి కూడా ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. సిద్దిపేట జిల్లా గ్రంథాలయం ఇతరులకు ఆదర్శంగా నిలిచేలా చూడాలన్నారు. పోటీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు పొందేలా చూడాలన్నారు.

## ఉపా చట్టాన్ని రద్దు చేయాలి

### సిపిఐ నిరసన దీక్షలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 17, ప్రభాతవార్త:** ఉపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, రాజకీయ ఖైదీలను తక్షణమే విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు ముఖ్య అతిధిగా హాజరై చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన ఉపా చట్టానికి మోదీ ప్రభుత్వం మరింత విషపు కోరలు పెంచిందని విమర్శించారు. వికాలాంగుడైన సాయిబాబాపై దుర్మార్గమైన కేసులు పెట్టి పదేళ్లు జైల్లో పెట్టారని



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న చాడ వెంకటరెడ్డి

ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా చట్టాన్ని నిర్భంధంగా అమలుచేస్తూ ఉంటే ప్రజాస్వామ్యం ఎక్కడ కొనసాగుతుందని ప్రశ్నించారు. గౌరీ లంకేష్ వంటి వాళ్లను ఫాసిస్టు శక్తులు చంపేస్తున్నాయని, వరవరరావు పరిస్థితి ఘోరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని, దేశంలో నియంతృత్వం ఉన్నంత వరకు కమ్యూనిస్టులను అణచివేయలేరని స్పష్టం చేశారు. ప్రజాస్వామిక వాదులంతా ఒకే వేదిక మీదకు వచ్చి మోదీ మెడలు వంచి, ఉపా చట్టం రద్దు కోసం పోరాడాలని పిలుపు నిచ్చారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ప్రొఫె సర్ సాయిబాబా మర ణానికి కారణం ఎవరని ప్రశ్నించారు. ఉపా దుర్మార్గమైన చట్టమని, ఉపా చట్టంలో అరెస్ట్ అయిన వారిలో మూడు శాతం మాత్రమే నేరాలు నిరూపించారని, 97 శాతం నిరూపణ కాలేదని గుర్తు చేశారు. ప్రొఫెసర్ సాయిబాబా మరణం రాజ్యం చేసిన కక్షనే అన్నారు. దేశంలో ఉపా చట్టం ఉంటే ప్రజాస్వామ్యం ఉండదని, ఉపా చట్టం రద్దు అయ్యేంత వరకు పోరా డాలని పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈ.టి.నరసింహ మాట్లాడుతూ అధికార పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే ఉపా చట్టం కింద కేసులు పెడుతున్నారని అన్నారు. ఉపా చట్టంతో ప్రజాస్వామిక వాదులందరూ భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉపా చట్టానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో సీపీఐ నేతలు వి.ఎస్.బోస్, బొమ్మగాని ప్రభాకర్, ఏ.రవీంద్రా చారి, పి.ప్రేమ్‌పావని, ఎస్.ఛాయాదేవి, కే.యా దగిరి, బి.స్టాలిన్, ఎం.ఆదిరెడ్డి, తెలంగాణ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్‌కుమార్, రాజకీయ ఖైదీల విడుదల కమిటీ నాయకులు భల్లా రవి, మానవ హక్కుల సంఘం నాయకులు అన్వర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

### ప్రభుత్వమే సరుకులను సరఫరా చేయాలి

### ప్రభుత్వానికి తమ్మినేని వీరభద్రం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న వివిధ గురుకుల పాఠశాలలన్నింటికీ సొంత భవనాలను నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అలాగే గురుకులాలకి ప్రభుత్వమే సరుకులను సరఫరా చేసేలా చూడాలన్నారు. రాష్ట్రంలో అద్దెభవనాల్లో కొనసాగుతున్న గురుకులాలకి అద్దె చెల్లించకపోవడంతో యజమానులు హాస్టల్స్‌కి తాళాలువేసి మూసివేశారని తమ్మినేని గుర్తు చేశారు. ఇది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపుతుందన్నారు.

వెంటనే మూసివేసిన గురుకుల భవనాలు తెరిపించి విద్యార్థుల చదువులకి ఆటంకం కలగకుండా నడిపించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ కూడా గురుకులాలకి స్వంత భవనాల నిర్మాణాలను చేపట్టలేదన్నారు. అద్దె భవనాలకి సక్రమంగా అద్దెలు చెల్లించడం లేదని తమ్మినేని ఆవేదన వ్యక్తం చేశారు.

18-10pg10.qxd:18-10pg10.qxd 01/01/01 8:49 AM Page 1



# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్







**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్రలో అత్యంత్య స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్బుంతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోపోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆటగాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనరల్‌గా భావిస్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హేడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సి వచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్ట్ మెక్‌గల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచ్చే. షేన్ వార్న్ హయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లులో ఒకడిగా ఉన్న ఇతడిరి వలర్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

# డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన ఝుంగ్ చేతిలో పరాజయం చెందింది.

# షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

# ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

## మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిధ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారారష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రేర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.





# తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు

## 46 పరుగులకే ఆలౌట్

## 134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుఒ టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కె 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరుగులు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.



# లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..

**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందు బాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్ స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.



# హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..




**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.

# మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతే డాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.




# అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబం ధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తు తం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పులేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పులేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.




# వాణిజ్యం

## టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళనాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించ దానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్ఎహెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps